సంపుటము–XX
సమావేశము–XI - 14వ శాసన సభ
సంబరు. 5

వెల : రూ. 15–00
12 మార్చి, 2018
సోమవారం (ఐదవ రోజు)
(శక సంవత్సరము–1939
ఫాల్గుణ – 25.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ సం.
1.	సభ సమావేశం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–42
3.	స్వల్పవ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	43–46
4.	నిబంధన 74 ప్రకారం క్రింద ప్రకటన (రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇ–పోస్ యంత్రాల వల్ల సమస్యలు)	....	47–60
5.	సంతాప తీర్మానం	....	60–61
6.	సభాపతిచే ప్రకటనలు 1. UNICEF (State of Children in the Era of Sustainable Development Goals in Andhra Pradesh 2. UNICEF Study tour to Haryana and Himachal Pradesh 3. Sports and Cultural competitions	....	61–62
7.	శూన్యగంట (జీరో అవర్)	....	62–73
8.	బడ్జెట్‌పైన చర్చ (మొదటి రోజు)	....	73–114
9.	సభ వాయిదా (మధ్యాహ్నం గం. 2. 01 ని.లకు)	....	114–114

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

వెలగపూడి, అమరావతి

2018వ సంవత్సరం మార్చి 12వ తేది, సోమవారం

(14వ శాసనసభ పదకొండవ సమావేశం)

***

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

***

MR. SPEAKER: Now the Question Hour.

Question No.3664 (31) is postponed at the request of the Member.

Question No. 3567 (40) Minister for Transport.

చిన్న దేవాలయాల అభివృద్ధి

ప్రశ్న నంబర్: 3567 (40)

శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ – ఎమ్మెల్యే

గౌరవనీయులైన దేవదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో చిన్న దేవాలయాల గుర్తింపుకు సంబంధించిన దరఖాస్తులు ఏళ్ల తరబడి దేవాదాయ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, దేవాదాయ శాఖ వద్ద జిల్లాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలు ; మరియు

ఇ) చిన్న దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన దేవదాయ శాఖ మంత్రి (గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున) గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు) గారి సమాధానం:

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ మరియు హిందూ మత సంస్థలు మరియు దేవాదాయాల చట్టం 30/87 లోని 70 వ విభాగం క్రింద, సర్వశ్రేయోనిధి నుండి చిన్న దేవాలయాల నవీకరణ / పునర్ నిర్మాణానికి ఆర్థిక సహాయం పొడిగించడమవుతున్నది. గత మూడు సంవత్సరాలలో రూ. 1,75,01,83,300/- లు అంచనా వ్యయంతో 1477 దేవాలయాలను నవీకరించడం / పునర్ నిర్మాణం చేయడం జరిగింది.

***

మిస్టర్ స్పీకర్: శ్రీరామ్ రాజగోపాల్ గారూ...

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (జగ్గయ్యపేట): అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ ఇంకా చిన్న దేవాలయాల గుర్తింపు కోసం అర్జీలు ఏవీ పెండింగ్‌లో లేవని చెప్పారు. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా చాలా దేవాలయాలు ఇంకా దేవాదాయ, ధర్మాదాయ శాఖ గుర్తింపు కోసం పెట్టిన అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. కాబట్టి తప్పకుండా... చిన్న దేవాలయాల విషయాన్ని ఎందుకు అడుగుతున్నానంటే, కనీసం నిత్య పూజ గానీ, దీపారాధన చేసుకోవడానికి కూడా నిధులు లేకపోవడం వల్ల, ఇదివరకు ఎప్పుడో పూర్వికులు కట్టుకున్న దేవాలయాలకు కూడా ఇప్పటికీ అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ వాటిని గుర్తిస్తే తప్పకుండా వాటికి ప్రయోజనం చేకూరుతుంది. ఆయా దేవాలయాల్లో నిత్య పూజ జరగడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి తప్పకుండా ఆ విషయమై స్పందించవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా దేవాలయాల యొక్క ఆదాయం పెంచుకోవాలంటే గతంలో ఇప్పటికి కూడా ఇంకా కౌలు కట్టకుండా ఎగ్గొట్టినవి చాలా వరకు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. కానీ స్పీడ్ ట్రాక్ ద్వారా పాత కౌలును ఎవరైతే కట్టకుండా ఎగ్గొట్టారో, వాళ్లనుంచి వసూలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా మనం కొత్త దేవాలయాలు నిర్మించే బదులు పాత దేవాలయాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిధులిస్తే చాలా బాగుంటుంది. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏవైతే గుర్తింపు కోసం అర్జీలు పెట్టుకున్నారో ఆ దేవాలయాలను కూడా ప్రభుత్వ దేవదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా ఆ దేవాలయాల గుర్తింపు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ....

శ్రీ కె.అచ్చెనాయుడు (టెక్కలి): అధ్యక్షా, దేవాదాయ శాఖకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందదు. దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాల నుంచి వచ్చిన ఆదాయంతోనే ఈ శాఖ నడవవల్సినటువంటి అవసరం ఉంది. ఆ విషయం సభ్యులందరికి కూడా తెలుసు. అయితే, ఈ దేవాలయాలను మనం ఐదు క్యాటగిరీల క్రింద విభజించడం జరిగింది. రూ.25 లక్షలకు పైబడి ఆదాయం ఉన్న దేవాలయాలను 6 (a) కేటగిరి క్రింద పెట్టాం. ఆదాయం రూ.2 లక్షల నుండి రూ.25 లక్షల మధ్యలో ఉన్న దేవాలయాలను 6 (b) కేటగిరి క్రింద పెట్టాం. ఏదైతే రూ.2 లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలనన్నింటినీ కూడా 6 (c) క్రింద పెట్టాం. ఈ యొక్క దేవాలయాల నుంచి వచ్చిన ఆదాయం దేవాదాయ శాఖకు కొంత ఇన్‌కం కొన్ని రూపాల్లో వస్తుంది. అదేమిటంటే, ఎండోమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఫండ్ క్రింద 8%, కామన్ గుడ్ ఫండ్ క్రింద 9%, ఆడిట్ ఫండ్ క్రింద 1.5% ఇస్తారు. అర్చక వెల్ఫేర్ డెవలప్‌మెంట్ ఫండ్ క్రింద 3% దేవాలయాలకు వచ్చినటువంటి ఆదాయంలో ఈ శాఖకు ఇస్తారు. ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు గానీ, లేకపోతే ఆలయాల పునరుద్ధరణ గురించి గానీ, దీనితో పాటుగా ధార్మిక సంస్థ కూడా ఒకటి ఉంది. దానికి కూడా కొంత డబ్బులిచ్చి నడిపించవల్సినటువంటి అవసరం ఉంటుంది. అయితే, ఇప్పుడే సభ్యులు చెప్పినట్టుగా ఏవైతే నోటిఫై చేయవల్సినటువంటి దేవాలయాలు, నోటిఫై చేస్తే వాటికి కొన్ని బెనిఫిట్స్ వస్తాయి. ఉదాహరణకు దేవాలయాలకు ధ్వజ స్థంబం ఏర్పాటు చేసుకోవాలంటే దేవాదాయ శాఖ నుంచి కొంత సహాయం అందుతుంది. ఏవైతే నోటిఫై అవుతాయో ఆ దేవాలయాలకు ఏవైతే విగ్రహాలు ఉంటాయో అవి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కూడా కొంత సబ్సిడీ కింద వస్తాయి. ఆ విగ్రహాలకు గొడుగులు కావాలన్నా, లేకపోతే దేవాలయాలకు మైక్‌సెట్స్ కావాలన్నా సరే, ఏవైతే, ప్రభుత్వం నోటిఫై చేసిన దేవాలయాలకు ఈ ఫెసిలిటీస్ అన్నీ వస్తాయి. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా ఈ శాఖ సుమారుగా 24,722 దేవాలయాలను ఇప్పటికే నోటిఫై చేశాం. సభ్యులు చెప్పినట్టుగా ఇంకా ఎక్కడైనా సరే ఒక దేవాలయాన్ని నోటిఫై చేయవల్సిన అవసరం ఉందని స్పెసిఫిక్‌గా చెబితే దాన్ని కూడా తప్పనిసరిగా పరిశీలన చేస్తాం. ఇప్పటికే చాలా వరకు కామన్ గుడ్ ఫండ్ తప్ప మరొక ఆదాయం మనకు లేదు. అయితే, ఈ రెండు, మూడు సంవత్సరాలలో ఎమ్మెల్యేలు అడిగినా, లేకపోతే ఇంకొకరు అడిగినా, దేవాలయాలను మనం ఎక్కువగా కామన్ గుడ్ ఫండ్‌తో రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నాం. ఈ పీరియడ్‌లో మనకు రెండు పుష్కరాలు వచ్చాయి. ఒకటి గోదావరి పుష్కరాలు కాగా రెండొవది కృష్ణా పుష్కరాలు. ఈ కామన్ గుడ్ ఫండ్‌లో వచ్చిన డబ్బుల్లో గోదావరి పుష్కరాలకు రూ.200.00 కోట్లు, అదే విధంగా కృష్ణా పుష్కరాలకు రూ. 200.00 కోట్లు ఖర్చు పెట్టడం వల్ల ఎమ్మెల్యేలు గానీ, మిగతా సభ్యులు అడిగినటువంటి కొన్ని

ఇవ్వలేకపోయాం. ఇప్పుడిప్పుడే మనం కొద్ది కొదిగా pull-up చేసుకోగల్గుతున్నాం తప్ప, ఇంతకు ముందు డబ్బులేక పోవడం వల్ల ఈ సమస్య వచ్చింది. తప్పనిసరిగా ఎవరైనా సభ్యులు ఇంకా ఏమైనా స్పెసిఫిక్‌గా ఉంటే ప్రభుత్వానికి తెలియజేస్తే అందుకు అనుగుణంగా వాటిని కూడా మేం పూర్తిచేస్తామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Question No. 3632 (32) Minister for Finance.

ప్రశ్న నంబర్: 3632 (32) **ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టిన పనులు**

శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి –ఎమ్మెల్యే

గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) శాసనసభ సభ్యుల ఎస్.డి.ఎఫ్. నిధి ద్వారా చేస్తున్న పనుల నెలవారీ ప్రగతి నివేదికను సంబంధిత అధికారులు సభ్యులకు సమర్పించడం లేదా;

ఆ) అయితే, దానిపై తీసుకున్న చర్య ఏమిటి;

ఇ) ఎస్.డి.ఎఫ్. నిధికి సంబంధించిన పనులలో ఫిర్యాదులను పరిష్కరించడానికి లేదా నియమాలను అతిక్రమణను నియంత్రించడానికి ఏదేని యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడమయిందా;

ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం:

అ) మరియు

ఆ) నియోజక వర్గం వారీగా భౌతిక, ఆర్థిక పురోగతి నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచుటకు, సి.ఎల్.డి.ఎం.ఎస్. వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయడమయింది. (http://117.254.87.35/CLDMSAP/)

ఇ) అవునండి.

ఈ) సంబంధిత ఇంజనీరింగు శాఖ, వారి శాఖీయ ప్రమాణాల ప్రకారం పనులను తనిఖీ చేస్తుంది. 5 శాతం / 10 శాతం పనులను జిల్లా కలెక్టరు ఏర్పాటుచేసిన ప్రత్యేక బృందాలు తనిఖీ చేయడమవుతుంది. ఫిర్యాదుల పరిష్కారం కోసం కాల్ సెంటర్ (1100) లో నమోదు చేయవచ్చు.

***

మిస్టర్ స్పీకర్: మోదుగుల వేణుగోపాల రెడ్డి గారూ.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు పశ్చిమం): అధ్యక్షా, మంత్రి గారు Special Development Fund Scheme క్రింద దాదాపు నా నియోజకవర్గానికి రూ.4.00 కోట్లు ఇచ్చారు. ఇంత వరకు దాని గురించి నాకు రిపోర్ట్ అందలేదు. ఆ వర్క్స్ ఏ స్టేజిలో ఉన్నాయని గానీ తెలియడం లేదు. ఒక వర్క్ టెండర్ దశలోనే దాదాపుగా ఉందంటే.... ఆ విధంగా ఇంకా టెండర్ స్టేజిలోనే వర్క్స్ ఉన్నాయంటే, తద్వారా ఈ Special Development Fund కు అన్యాయం జరుగుతుందనేటటువంటి భావన ఒక శాసనసభ్యుడిగా నాలో ఉంది. అయితే, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో C.L.D.M.S. (Constituency Level Development Monitoring System) లో పొందుపర్చామని చెప్పారు. అయితే, అవి పొందుపర్చినటువంటి వాటి వివరాలను తెలుసుకోవడానికి అవసరమైన LOGIN గానీ, PASSWORD గానీ, ప్రతి ఎమ్మెల్యేకు సంబంధిత శాఖ ఏమైనా పంపించిందా, లేదా? ప్లానింగ్ అండ్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఏమైనా పంపించిందా? ఎందుకంటే, ఈరోజున అప్‌లోడ్ చేసినటువంటి స్టాటిస్టిక్స్‌ను మేం చూసుకోవడం తప్పితే అది ఎట్లా జరుగుతుంది, ఏ రకంగా వర్క్స్ చేయాలి, స్పీడ్ గా, టైమ్ బౌండ్ అనేది కంపల్సరీగా అధికారులతో రివ్యూ చేయాల్సినటువంటి బాధ్యత మామీద ఉంది. దానికి తోడు ఈరోజున on par with M.P. Lads. M.P. ల్యాడ్స్ ఫండ్స్‌ను మేం definite గా, ఈరోజున కలెక్టర్ గారి ఆధీనంలో గానీ, మరెక్కడైనా గానీ మేం రివ్యూ చేసుకోవడానికి మాకు అవకాశం ఉంది. కానీ, ఈ S.D.F. గురించి రివ్యూ చేసుకోవడానికి మాకు ఎక్కడ కూడా అవకాశం లేదు. ఇటువంటిది మంత్రి గారేమైనా రాబోయే రోజుల్లో ఎస్.డి.ఎఫ్. రివ్యూ చేసుకోవడానికి గాను అన్ని డిపార్ట్‌మెంట్స్‌తో monthly గానీ, quarterly గానీ రివ్యూ చేసుకోవడానికి అవసరమైన ఒక మీటింగ్‌ను ఏర్పాటుచేసే అవకాశం ఏమైనా ఉందా? తరువాత అధికారులు ఏమైనా చేస్తే బాగుచేసినట్టుగా, మేం ఏమైనా చేస్తే ఎవరికో వాళ్లకు కావల్సిన వాళ్లకు ఇచ్చినటువంటి భావన ఈరోజుల్లో అధికారుల్లో స్పష్టంగా కనబడుతోంది. అందులో రూ. 2 లక్షల లోపు వర్క్స్‌ను డైరెక్టుగా మేం ఏమైనా ఎంట్రస్ట్ చేయడానికి అవకాశం కల్పిస్తారా? Above the Rs.2.00 lakhs ను ఏమైనా, we can call it under

transparency. కాకపోతే S.D.F. లో కూడా చాలా మంది 18%, 20% below quote చేస్తున్నారు. అదేదో గవర్నమెంట్‌కు డబ్బులు మిగులుతాయని అనుకుంటున్నాం గానీ, quality of work extract చేయగల్గుతున్నామా లేదా అనేది మానిటరింగ్ చేయవల్సిన అవసరముంది. ఎందుకంటే, quoting itself 18% less అయినప్పుడు మాకు quality works గానీ, రిపోర్ట్స్ గానీ random 10% check చేసినటువంటి అవకాశం కూడా మాకు ఇంతవరకు ఎక్కడా కనబడుటలేదు. అదే నేను ఇప్పుడు అడుగుతున్నాను. గౌరవ మంత్రి గారిని ఈరోజున స్పష్టంగా అడుగదలచుకున్నాను. ఎందుకంటే, last time కూడా ఇదే మంత్రి గారికి ఒక starred question, ఒక un starred question ప్రస్తావనకు వచ్చింది. Un starred questions ను same Department కు సమాధానం నిమిత్తం పంపించినప్పుడు Last month 18th of February 2018, he categorically mentioned. ఈరోజున దిల్లీలో దాదాపు ఒక్కో ఎమ్మెల్యేకు C.D.F. క్రింద రూ.4.00 కోట్లు ఇస్తున్నారు. అట్లాగే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో రూ. 3.00 కోట్లు C.D.F. క్రింద నిధులను ఇస్తున్నారు. On par with that M.L.A. ఈరోజున ఎందుకంటే రాష్ట్ర విభజన జరిగిన తరువాత నియోజకవర్గాన్ని డెవలప్ చేసుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పైన ఉంటుంది కాబట్టి ఆ మొత్తాన్ని ఏమైనా ప్రభుత్వం పెంచే అవకాశం ఉందనే విషయాన్ని కూడా... Last time un starred question కు ఆన్సర్ ఇచ్చే సందర్భంగా గౌరవ మంత్రి గారు చెప్పారు. Question No. 3632 ఈరోజు వేసిన క్వశ్చన్. Un starred Question No. 3465. ఈ క్వశ్చన్‌లో మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పారు. S.D.F. మొత్తం పెంచడానికి అవకాశం ఉందని చెప్పడం జరిగింది.

9.10 AM

ఎస్.డి.ఎఫ్.ను పెంచడానికి అవకాశముందా అని ఈ ప్రశ్నలో నేను చాలా స్పష్టంగా అడిగాను. ముఖ్యంగా, Constituency Level Development Monitoring System లో మీరు ఏదైనా యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ మా శాసనసభ్యులందరికీ ఇచ్చి మానిటరింగ్ చేసుకోవడానికి అవకాశముందా? ఏదైనా మాకు ఒక అధికారం పెట్టి తప్పనిసరిగా దానిని రెవ్యూ చేసుకోవడానికి అధికారం కల్పిస్తారా?

రెండవది, నామినేషన్ పద్ధతిపై రూ. 2 లక్షలలోపు పనులు ఇవ్వడానికి అనుమతి ఇస్తారా? ఏదైనా 10 శాతం లోపు వచ్చిన పనులను రిజక్ట్ చేసేటటువంటి షరుతులేవైనా విధిస్తారా? ఎస్.డి.ఎఫ్.ను పెంచడానికి అవకాశముందా అని నేను తమరిద్వారా మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. దీనిమీద సమాధానం చెప్పవలసిన బాధ్యత మంత్రిగారిపై ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా వివరంగా చెప్పారు. ఆ నియోజకవర్గానికి ముఖ్యమంత్రిగారు ఎస్.డి.ఎఫ్. క్రింద దాదాపు రూ. 4 కోట్లు రిలీజ్‌చేయడం జరిగింది. దాని ఎక్స్‌పెండిచర్ గురించి గౌరవసభ్యులు వివరాలు కూడా అడుగుతున్నారు. పాస్‌వర్డ్‌కు సంబంధించిన వివరాలన్నీ కూడా తప్పకుండా గౌరవసభ్యులకు ఇవ్వాలని చెబుతాము.

రెండవది, సాధారణంగా, వారు ఇచ్చినటువంటి ప్రతిపాదనలనే కలెక్టరుగారు మంజూరుచేస్తారు. ఈ ప్రతిపాదనలను కలెక్టరుగారు మంజూరుచేసిన తర్వాత సంబంధిత శాఖలు ఎగ్జిక్యూట్ చేయడం జరుగుతుంది. ఓవరాల్‌గా, సి.పి.ఓ. దీనికి అనుసంధానకర్తగా వ్యవహరిస్తారు. వెంటనే సి.పి.ఓ. గుంటూరుకు ఆదేశాలిచ్చి ఆ వివరాలన్నింటినీ గౌరవసభ్యులకు అందజేయాలని మేము చెబుతాము. ఆ సి.పి.ఓ. కూడా గౌరవసభ్యులతో మాట్లాడిన తర్వాత, ఇంకా ఏవైనా సందేహాలుంటే, వారితో నేను మాట్లాడి వీలైనంతవరకూ వాటిని సార్టవుట్ చేస్తాను. మానిటరింగ్ కమిటీకి సంబంధించి జిల్లాకలెక్టరు తగిన చర్యలు తీసుకుంటారు. ఒకవేళ ఏవైనా ల్యాప్సెస్ ఉంటే వాటిని సెట్‌రైట్ చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము. రూ. 2 లక్షల లోపు పనులకు సంబంధిత శాసనసభ్యునికి అనుమతి ఇవ్వడం అనేది ముఖ్యమంత్రి గారి డిస్‌క్రషనరీ గ్రాంటు. ఈ గ్రాంటు కోసం కొన్ని గైడ్‌లైన్లు ఫాలో అవ్వవలసిన అవసరముంది. ఒకవేళ ఆ గైడ్‌లైన్లను ఏవైనా మార్పుచేయాలనుకుంటే, దానిని ఒకసారి రీఎగ్జామిన్ చేస్తాము. శాసనసభ్యులకు గ్రాంటు అంటూ ప్రస్తుతం లేదు. నియోజకవర్గ అభివృద్ధి నిధులను ప్రస్తుతం తీసివేయడం జరిగింది. ప్రస్తుతం ఎస్.డి.ఎఫ్. అనేది ఉంది. ఎస్.డి.ఎఫ్. కోసం గత సంవత్సరం రూ.500 కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించాము. ఈ సంవత్సరం కూడా ఇంచుమించు అదేవిధంగా కేటాయించినట్లు నాకు గుర్తుంది. అయితే ఇదంతా discretionary grant కాబట్టి ముఖ్యమంత్రి గారు అనుకుంటే, అక్కడ ఉండే పరిస్థితులను బట్టి గ్రాంటు ఇస్తారు. అదేవిధంగా, కొంతమంది శాసనసభ్యులకు ఆ నిధులు కూడా రాలేదు. గౌరవ సభ్యులు సంవత్సరానికి రూ. 2 కోట్లు చొప్పున రెండు సంవత్సరాలు కలిపి రూ. 4 కోట్లు తెచ్చుకున్నారు. చాలా సంతోషం. దీని అమలులో ఏవైనా లోపాలుంటే, నేను కూడా సంబంధిత కలెక్టరుతో మాట్లాడి అవన్నీ సెట్‌రైట్ చేసి, సి.పి.ఓ.ను పంపించి ఆ వివరాలన్నీ గౌరవసభ్యులకు ఇవ్వాలని ఆదేశించడం జరుగుతుంది.

MR. SPEAKER: Question No. 3607 Minister for Finance on behalf of Minister for Health.

ప్రశ్న నెం. 3607 (36) **ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలు**

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ – శాసనసభ్యులు

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలకు మరమ్మతులు చేసే కాంట్రాక్టును ఏ ఏజెన్సీకి ఇవ్వడమయింది;

ఆ) సదరు ఏజెన్సీ మరమ్మతు చేసిన పరికరాలు, సదరు కాంట్రాక్టు ఇచ్చిన రోజు నుండి ఏజెన్సీకి నెలవారీగా చెల్లిస్తున్న నిధులకు సంబంధించిన వివరాలేమిటి;

ఇ) సదరు ఏజెన్సీ మరమ్మతులు చేయకుండానే బిల్లులు డ్రా చేసిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఈ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు (గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి తరపున)

అ) టి.బి.యస్. ఇండియా టెలిమాటిక్ మరియు బయోమెడికల్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్, బెంగుళూరు.

ఆ) అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రస్తుతం వున్న వైద్య పరికరాలకు సమగ్ర నిర్వహణ కాంట్రాక్టు సమకూర్చడం ద్వారా అన్ని వైద్య పరికరాలకు బోధనా ఆసుపత్రులకు 95 శాతం, జిల్లా ఆసుపత్రులకు 95శాతం, ఏరియా ఆసుపత్రి & సామాజిక ఆరోగ్య కేంద్రాలకు 90 శాతం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 80 శాతం నిర్వహణను సమకూర్చడం కోసం ఏజెన్సీని ఎన్నుకోవడమయింది. పరికరాలకు నిర్వహించిన మరమ్మతులకు సంబంధించిన వివరాలు, నెలవారీగా చెల్లించిన నిధుల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

*****

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, శాసనసభ్యులు ఇచ్చిన నోటీసు

ప్రశ్న నెం. 3607 (బి)కు సమాధానం

నెలవారీ	చెల్లించిన బిల్లు
2016, నవంబరు – మార్చి	రూ. 6,83,45,452
2016, ఏప్రిల్ – జూన్	రూ. 7,41,12,026
2016, జూలై – సెప్టెంబరు	రూ. 6,92,88,153
2016 అక్టోబరు	రూ. 2,30,96,051
2016, నవంబరు – డిశంబరు	రూ. 4,26,04,100
2017, జనవరి – ఫిబ్రవరి	రూ. 5,42,00,399
2017, మార్చి	రూ. 2,71,00,199
2017, ఏప్రిల్ – జూన్	రూ. 6,40,46,499

మిస్టర్ స్పీకర్: ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారూ...

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తన సమాధానంలో, టి.బి.యస్. ఇండియా టెలిమాటిక్ మరియు బయోమెడికల్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్, బెంగళూరు ఏజెన్సీ ద్వారా ప్రస్తుతం ఉన్న వైద్యపరికరాలను సమగ్ర నిర్వహణ కాంట్రాక్టు సమకూర్చడం జరిగిందని తెలియజేశారు. ఈ కాంట్రాక్టు టెండరు విలువ ఎంత ఉన్నదో తెలియజేయాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను. ఏ బేసిస్ ప్రకారం నెలవారీ కేటాయింపులు జరుగుతున్నాయి? కొన్ని నెలవారీ కేటాయింపులను సభాసమక్షంలో ఉంచడం జరిగింది. ఈ నిధులను రిలీజ్ చేసేటపుడు ఏదైనా స్టేట్ లెవల్ ఎసెస్‌మెంట్ కమిటీతో చర్చించడం జరుగుతుందా అని ప్రశ్నిస్తున్నాను. డ్యామేజి అయిన పరికరాలు ఎలా డ్యామేజి అయ్యాయి? ఆ డ్యామేజి అయిన పరికరాలను ఏవిధంగా ఐడెంటిఫై

చేయడం జరిగింది? 24 గంటల వ్యవధిలోనే మరమ్మతులు చేయడం జరుగుతుందని గతంలో చెప్పడం జరిగింది. దీనికి ఏదైనా ప్రాసెస్‌ను ఐడెంటిఫై చేయడం జరిగిందా? బిల్లుల చెల్లింపులు ప్రాపర్‌గా ఏవిధంగా జరుగుతున్నాయి? ఈ విషయంలో అసాధారణమై ఆలస్యం జరుగుతోందని కొన్నిచోట్ల వార్తాపత్రికలలో వస్తున్నాయి.

మరొక అంశం, ఆసుపత్రుల్లో ఎటువంటి టైపు ఎక్విప్‌మెంట్‌ను పెట్టడం జరిగింది? కాకినాడలో ప్యాప్ ఎక్విప్‌మెంట్‌పై ఎవరూ కూడా రెస్పాండ్ అవలేదు, దేనిలో కూడా ఇన్‌క్లూడ్ చేయలేదు, ఏజెన్సీ ద్వారా లేదా లోకల్ సిబ్బంది లేదా ఎవరనేది కూడా ఇన్‌క్లూడ్ చేయలేదని వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగింది. వీటి గురించి మంత్రిగారు తెలియజేయవలసిందిగా నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: బండారు సత్యనారాయణ మూర్తి గారూ...

శ్రీ బండారు సత్యనారాయణమూర్తి (పెందుర్తి): అధ్యక్షా, వైద్య పరికరాల విషయంలో వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులకు లేటెస్ట్ ఎక్విప్‌మెంట్‌ను ఇవ్వడం జరుగుతోంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఉన్న ఎక్స్‌రే ప్లాంటు, డెంటల్ ఛైర్ వంటి ఎక్విప్‌మెంట్ గత 30 సంవత్సరాల నుంచి ఏదైతే ఉన్నదో అదే ఎక్విప్‌మెంట్ నేటికీ కూడా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఉంది. వైద్య విధానపరిషత్ ఆసుపత్రులు కూడా అభివృద్ధి కావాలి. కానీ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ ఇవ్వడం కోసం బడ్జెట్‌లో నిధులను కేటాయించాలి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ప్రతి మండలంలో ఉన్నాయి. వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులు నియోజకవర్గ ప్రధాన కేంద్రాల్లో మాత్రమే ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఉన్న వైద్యపరికరాలు చాలా పాతవి అయిపోయి సరిగా పనిచేయడం లేదు. వాటి స్థానంలో కొత్త వైద్య పరికరాలను కొనుగోలు చేయడం కోసం బడ్జెట్‌లో నిధులను ఇచ్చే ప్రతిపాదన ఉన్నదా? ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు కూడా నూతన వైద్యపరికరాలను సమకూర్చే ఆలోచన చేయాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ...

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి చెప్పిన విషయం సెపరేట్‌గా పరిశీలిస్తాము. ఇది కేవలం మరమ్మతులకు సంబంధించిన ప్రశ్న. ఈ సంవత్సరం దానికోసం బడ్జెట్ కేటాయింపు కూడా భారీగానే ఇచ్చాము. వారికి గత సంవత్సరం కంటే ఎక్కువగా ఇవ్వడం జరిగింది. వాటిని కూడా ఇన్‌క్లూడ్ చేయాలని నేను చెబుతాను.

గౌరవసభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అడిగిన విషయం, టెండరు విలువ దాదాపు రూ. 450 కోట్లు. ఎక్కడైతే ఎక్విప్‌మెంట్‌కు మరమ్మతులు చేయాలో అటువంటి అన్ని ఆసుపత్రులకు

నిధులను వెంటనే మంజూరుచేయడం జరిగింది. అదేవిధంగా, టెండర్లు ఫైనలైజ్ చేయడం, అక్కడ కొన్ని పనులను చేపట్టడం, వాటికోసం దాదాపు రూ. 43 కోట్లు ఆ సంస్థకు చెల్లించడం కూడా జరిగింది. ఏ ఆసుపత్రిలో ఉన్న ఎక్విప్‌మెంట్‌కైనా మరమ్మతులు చేయవలసి వచ్చినపుడు వెంటనే చేసే ఏర్పాట్లు కూడా చేస్తాము. దీనికోసం రాష్ట్రస్థాయిలో ఐదుమంది అధికారులతో ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది. ఆ కమిటీ సభ్యులు కూడా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నారు. బిల్లులు వెరిఫై చేసిన తర్వాత మాత్రమే సాధారణంగా చెల్లింపులు చేయడం జరుగుతోంది. కాకినాడ వంటి చోట్ల ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ఆ ఫిర్యాదులను నాకు పంపించినట్లయితే మేము తప్పకుండా వాటిని వెరిఫై చేస్తాము.

మిస్టర్ స్పీకర్: వనమాడి వెంకటేశ్వర రావు గారూ...

శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు (కాకినాడ నగరం): అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చి ఎంతో ముందుకు తీసుకువెళుతోంది. ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగింది. కాకినాడలో జనరల్ ఆసుపత్రికి గతంలో రోజుకు 1600 నుంచి 2000 మంది పేషెంట్లు వైద్యంకోసం వచ్చేవారు. ఈరోజు సుమారు 4 వేలమంది రోగులు ప్రతిరోజు వైద్యంకోసం కాకినాడ జనరల్ ఆసుపత్రికి వస్తున్నారు. వారిలో వివిధ జబ్బులతోబాధపడుతున్న 150 మంది రోగులు వైద్యం కోసం ఆ ఆసుపత్రిలో జాయిన్ అవుతున్నారు.

9.20 .AM

అధ్యక్షా, అప్పటికీ, ఇప్పటికీ చూసుకున్నట్లైతే ఈరోజు కొత్త బిల్డింగులు కట్టవలసిన అవసరముంది. ఇప్పటికే ప్రభుత్వం చాలా సహాయం చేస్తున్నది. అధ్యక్షా, గతంలో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముందుచూపుతో అర్బన్ హెల్త్ సెంటర్లు కూడా నియమించడం జరిగింది. గతంలో డాక్టర్లు కూడా సరిగా లేకపోతే, ఇప్పుడు ఇద్దరు డాక్టర్లను నియమించి ఉదయం ఒక డాక్టర్, మధ్యాహ్నం నుంచి మరొక డాక్టర్ ఉండేలాగా పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించేలా చేస్తున్నారు. అన్నీ బాగున్నాయి. ఈరోజు 160 రకాల మందులు ఇస్తున్నారు. ఏదైతే మందులు పంపిస్తున్నారో అవి సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు పంపిస్తున్నారు, అవి పంపించిన తరువాత ఆ మందులు మరలా జనరల్ హాస్పిటల్‌లో ఉపయోగించడానికి గానీ, అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఉపయోగించడానికి గానీ, అవి సమయం లోపల ఉపయోగించడం లేదు. ఎందుకంటే సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి ఆ మందులు ఉపయోగించాలంటే, ఆ మందలు వచ్చిన తరువాత వాటిని మరలా విజయవాడలోని ల్యాబ్‌కు పంపించి టెస్టింగ్ చేసిన తరువాత మరలా వాళ్ల అనుమతి తీసుకునే

మందులు ఇవ్వాల్సి వస్తుంది. దాని వలన నెల రోజులు జాప్యం జరుగుతుంది. ఆ నెల రోజుల జాప్యం వలన మందులు లేవని చెప్పే పరిస్థితి వస్తుంది. కాబట్టి మందులు ఉండి కూడా లేవని చెప్పే పరిస్థితి వస్తుంది కాబట్టి ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఎప్పటికప్పుడు ముందుగానే టెస్ట్ చేసి పంపించి మందులు ఇచ్చేలా చూడాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, ముందుగా ఆర్థికశాఖతో బాటు ఆరోగ్య శాఖను కూడా గౌరవ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు గారు తీసుకోవడమనేది శుభసూచకం. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ఆరోగ్యంతోబాటు ఆర్థికంగా అందరూ బాగుంటే చాలా బాగుంటుంది కాబట్టి ఇంతకు ముందు స్టాఫ్ నర్సులు గానీ, లేదా హాస్పిటల్‌కు కావలసిన ఎక్విప్‌మెంటు గాని ఇవన్నీ అడిగినప్పుడు ఆర్థికశాఖా మంత్రివర్యులు కొంచెం బ్రేక్ వేసేవారు. ఇప్పుడు రెండు శాఖలూ వారిదగ్గరే ఉన్నాయి కాబట్టి తప్పనిసరిగా ఈ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి పూర్తి ప్రయత్నం చేయాలి.

అధ్యక్షా, మరొక విషయం, ప్రస్తుతమున్న పరిస్థితుల ప్రకారంగా ప్రజలకు టెన్షన్స్ ఎక్కువైపోతున్నాయి. ఈ మధ్య నాకు జుట్టు కూడా ఊడిపోతోంది. విశాఖపట్టణం నుంచి ఇక్కడకు వచ్చిన తరువాత నాకు జుట్టు కూడా తగ్గిపోతోంది. కాబట్టి టెన్షన్స్ లేకుండా ఆరోగ్యంగా ఉండటానికి ఒక బుక్‌లెట్ రిలీజ్ చేయాలి. ఎన్నో సంస్కరణలు మనం తీసుకుని వస్తున్నాం. తిండి దగ్గరి నుంచి ఏదైతే మనం నిత్యంగా పాటించడానికి ప్రతీ ఒక్కరికీ కూడా గ్రామ గ్రామాన ఒక మంచి డైట్ ప్లాన్ తయారు చేస్తే, ఒక వినూత్న ప్రయత్నం చేసినట్లు ఉంటుంది. అదే కాకుండా గౌరవ మంత్రివర్యులను ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం వారానికి ఒక్కరోజు వారు అక్కడ బసచేసి అక్కడి పూర్తి స్థితిగతులు తెలుసుకుంటే బాగుంటుంది. విశాఖపట్టణం కెజిహెచ్‌లో ఎన్నో సమస్యలున్నాయి. తమరికి ఇది వరకు కూడా విన్నవించుకున్నాను. మొదటి నుంచీ విన్నవించుకుంటున్నాము. అక్కడ సిబ్బంది కొరత ఉంది. అదృష్టం కొద్దీ ఆరోగ్యశాఖ కూడా ఆర్థిక మంత్రివర్యుల దగ్గర ఉంది కాబట్టి ఇప్పటికైనా సరే కనీసం స్టాఫ్ నర్సులను కెజిహెచ్‌కు ఇవ్వాలని కోరుకుంటున్నాను. అధ్యక్షా, విశాఖపట్టణంలో విమ్స్ అనేది ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా గతంలోనే ప్లాన్ చేయడం జరిగింది. ఇది వరకటికీ ఇప్పటికీ చూస్తే కొంత అభివృద్ధి ఉన్నప్పటికీ కూడా ఎక్విప్‌మెంటు షార్ట్‌ఫాల్ చాలా ఉంది. సుమారు రూ.3 కోట్ల విలువ గల ఎక్విప్‌మెంటు APMSIDC నుంచి రావలసి ఉంది. అక్కడ కొర్రీవేయడం వలన ఆగిపోయింది. ఆర్థిక శాఖామంత్రి గారు వైద్యశాఖకు కూడా మంత్రి అయ్యారు కాబట్టి ఆ ఎక్విప్‌మెంటు అంతా వచ్చేలా చేయవలసిన అవసరముంది. విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అయినప్పటికీ దీనిని నార్మల్ హాస్పిటల్‌గానే పరిగణిస్తున్నారు. రెగ్యులర్ స్టాఫ్ నర్సులు కూడా లేరు. అందువలన ఈ విమ్స్‌ను ఒక అటానమస్‌గా తీర్చిదిద్దితే తప్పనిసరిగా బాగుపడుతుంది.

మిస్టర్ స్పీకర్ఃమీ ప్రశ్నేమిటో అడగండి. You are going out of the question.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుఃఅయిపోయింది సార్. అధ్యక్షా, ఆరోగ్యశాఖ మా మంత్రివర్యుల దగ్గరి నుంచి అక్కడకు వెళ్లిపోయింది. అంతకు ముందు చెప్పుకోవడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు చెప్పుకోవడానికి కష్టం. ఇప్పుడు మీద్వారానే నేను చెప్పాలి. ఆ ఆసుపత్రిలో రోజుకి ఓ.పి. 850, ఐ.పి.125 ఉంది. ఆపరేషన్లు కూడా 10 నుంచి 15 వరకు జరుగుతున్నాయి. అధ్యక్షా, నేను వినయపూర్వకంగా గౌరవ మంత్రివర్యులను కోరేదేమంటే ఈ విమ్స్ హాస్పిటల్‌ను ఒక అత్యున్నతమైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీర్చిదిద్దవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి మరియు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

మిస్టర్ స్పీకర్ఃమాట్లాడుదురు గానీ, దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారూ....

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ఃసార్, ఒక్క నిమిషం.

MR.SPEAKER: I will give a chance. దయచేసి కూర్చోండి.

శ్రీ యనమల రామకృష్ణుడుఃఅధ్యక్షా, this is a very specific question with regard to repairs of the equipment. గౌరవ సభ్యులు చాలా జనరల్ క్వశ్చన్స్ అడిగారు. మీరు కూడా డాక్టర్. మీకు తెలుసు. అవన్నీ సమాధానం ఇవ్వాలంటే సపరేట్‌గా క్వశ్చన్స్ వస్తే సపరేట్‌గా సమాధానమిస్తాను. కానీ గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా వారి మంత్రి పదవిని నేను తీసుకోలేదు. వాళ్లు వదిలేశారు కాబట్టి మంత్రి పదవి వచ్చింది. ఈ పోర్ట్‌ఫోలియో నా దగ్గర లేదు. గౌరవ సభ్యులకు క్లారిఫై చేయవలసిన అవసరముంది. ఈ పోర్ట్‌ఫోలియో ముఖ్యమంత్రి గారి దగ్గర ఉంది. ముఖ్యమంత్రి గారు తరఫున నేను సమాధానం చెబుతున్నాను. నా డ్యూటీ ఈ సభలో సమాధానం చెప్పే వరకే తప్ప పోర్టుఫోలియోకు సంబంధించి నేను కాదు. బడ్జెట్ కూడా గతంలో కంటే ఈసారి ఎక్కువ ఇవ్వడం జరిగింది. తప్పకుండా డిపార్ట్‌మెంటుతో నేను కూడా మాట్లాడతాను. ఆర్థికశాఖకు సంబంధించినది కాబట్టి మీరు చెప్పినట్లుగా విమ్స్ గానీ, కాకినాడలో ఉన్న సమస్యలు గానీ అవన్నీ అటెండ్ కావడానికి ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ స్పీకర్ఃసత్యనారాయణ గారూ....

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ః అధ్యక్షా,

MR.SPEAKER: Ganesh, please listen. I asked Satyanarayana to put a question.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ (అనకాపల్లి) ః ధన్యవాదాలు అధ్యక్ష. మా అనకాపల్లి నియోజక వర్గంలో డా.నందమూరి తారకరామారావు హాస్పిటల్‌ను ఏరియా హాస్పిటల్ నుంచి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 2014, ఆగష్టు 8వ తేదీన ఆకస్మిక తనిఖీ చేసిన పిదప, హాస్పిటల్‌లో ఒ.పి.ఎక్కువ ఉంది, బెడ్స్ కొరత ఉందని ఆరోజే 100 పడకల నుంచి 250 పడకలకు పెంచమని ఆదేశాలు జారీ చేసి 2017, ఆగష్టు 10వ తేదీన ఇనాగ్యురేషన్ కూడా చేశారు. కానీ స్టాఫ్ సమస్య ఎక్కువగా ఉంది. తమరికి కూడా తెలుసు. తమరు వైద్యవృత్తిలో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం. గౌరవ సభ్యులు ప్రశ్న పరిధిని కూడా చూడాలి. ఆ ప్రశ్న పరిధిలోనే మీరు మాట్లాడవచ్చు గానీ ఆ పరిధి దాటి డిపార్ట్‌మెంటు మొత్తం సమీక్ష చేయడం కరెక్టు కాదు. Please confine to the question. ఆ ప్రశ్నకు సంబంధించే సప్లిమెంటరీస్ అడగండి.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ః అధ్యక్షా...

MR.SPEAKER: Ganesh don't be in hurry. Let him ask the question.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణఃఅధ్యక్షా, నవ్యాంధ్రప్రదేశ్‌లో మా అనకాపల్లిలోని నందమూరి తారకరామారావు డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు రాష్ట్రంలో మొదటి స్థానం వచ్చింది. ఓ.పి. ఒకరోజుకు 1200 నుంచి 1600 వస్తున్నాయి.

MR.SPEAKER: You are again going back to the same. ప్రశ్నకు సంబంధించిన సప్లిమెంటరీస్ అడగండి.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణఃఅధ్యక్షా, మా నియోజకవర్గంలోని ఆ ఆసుపత్రిలో అంబులెన్స్ లేదు. అక్కడ రేడియాలజిస్టు పోస్టు కూడా లేదు. డాక్టర్లు కూడా లేరు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా ముఖ్యంగా ఆ ఆసుపత్రికి అంబులెన్స్ కావాలి.

శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి (కర్నూలు)ః అధ్యక్షా, కర్నూలు జనరల్ ఆసుపత్రి గురించి మీఅందరికీ తెలుసు. ప్రతీరోజు 3000 ఓ.పి., 2000 ఇన్‌పేషెంట్లు వస్తున్నారు. మొన్న మేము ఆసుపత్రికి వెళ్లినప్పుడు చాలా పరికరాలు రిపేర్ చేయకుండా అట్లానే ఉన్నాయి. ఆ అంశంలోనే మేము 3 గంటలు ఆసుపత్రిలో తిరగడం జరిగింది. బి.పి. ఆపరేటర్లు చిన్న చిన్న వస్తువులు రిపేర్ చేస్తున్నారు తప్ప ఏవైతే ఎక్కువ ఖర్చవుతుందో అట్లాంటివి చేయడం లేదు. మొన్న మేము ఆ ఆసుపత్రికి వెళ్లినప్పుడు అక్కడున్న వెంటిలేటర్లలో 50 శాతం రిపేర్‌లో ఉంటే 6 నెలలు, 8 నెలలైనా వెంటిలేటర్లు రిపేర్ చేయనందు వలన మేము ఆసుపత్రికి వెళ్లినప్పుడు ఒక రోగికి వెంటిలేటర్ లేక పంపింగ్ చేస్తున్నారు. రాష్ట్రమంతా టెండరులో ఒకటే కంపెనీని తీసుకుని, వాళ్లు సరిగా రిపేర్ చేయనందున ప్రతీ ఆసుపత్రిలో ఈ సమస్య ఉంది. కర్నూలు జనరల్ ఆసుపత్రిలో మేము మూడు గంటలు తిరిగినప్పుడు కూడా చాలా పరికరాలు మూలనపడేశారు. కంపెనీ వాళ్లందర్నీ పిలిపించి అడిగితే వాళ్లు అక్కడ పెట్టవలసిన ఎక్విప్‌మెంటు పెట్టలేదు.

09.30AM.

రెండవది, సరిపడా స్టాఫ్‌ని పెట్టకుండా కూడా చాలా ఇబ్బందులు పెడుతున్నారు. కంపెనీ వాళ్లు ప్రతీ నెలా బిల్లులు అయితే తీసుకుంటున్నారు గానీ రిపేర్లు చేయలేదు కాబట్టి దీనిమీద ప్రభుత్వం స్పందించాలి. ప్రజల ఆరోగ్యమే కాదు, ప్రాణాలకు సంబంధించిన విషయం. వెంటిలేటర్లు కూడా రిపేరు చేయకుండా పోతే ప్రాణాలకు సంబంధించిన విషయం కాబట్టి దీనిమీద ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని కంపెనీ...

ఇంకొక విషయం అధ్యక్షా, ముఖ్యమైనది. వాళ్లకు టెండరు కాలం కూడా అయిపోయింది. టెండరు టైం అయిపోయినా కూడా రెన్యువల్ చేయకుండా, మళ్లీ టెండరు పెట్టకుండా అట్లానే కంటిన్యూ అవుతున్నారు. టెండరు టైం అయిపోయింది, ఇప్పటివరకూ రెన్యువల్ చేయలేదు. ఇప్పటికి రెండు నెలలు అయింది, వాళ్లే కంటిన్యూ అవుతున్నారు కాబట్టి దీనిమీద ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకుంటే చాలామంది రోగుల ప్రాణాలకు ప్రమాదం వచ్చేటట్లు ఉంది. కాబట్టి, దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలి. మనం ఆల్‌రెడీ కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇస్తున్నాము, ఆల్‌రెడీ కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇచ్చీ కూడా హాస్పిటల్‌లో మనకు చెడ్డ పేరు వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకోవాలి, వెంటనే టెండర్‌ను పిలవాలి, ఆల్‌రెడీ టైం అయిపోయింది కాబట్టి దీనిమీద టెండర్ పిలిచి చర్యలు తీసుకోకుంటే చాలామందికి, ఆరోగ్య సమస్యే కాదు, ప్రాణాలకు సంబంధించిన విషయం. దీనిమీద సీరియస్‌గా ప్రభుత్వం ఆలోచించాలని తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో సభా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు సభలోకి వచ్చారు)

మిష్టర్ స్పీకర్ఃగణేష్ కుమార్.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం)ఃధన్యవాదాలు అధ్యక్షా. జనవరి, 2016లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఒక మంచి ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్యానికి బెస్ట్ ప్రయారిటీస్ ఇచ్చారు. ఇప్పుడు సభ్యులు చెప్పినట్లుగానే కెజిహెచ్‌లో ప్రతీరోజూ దగ్గరదగ్గర 4,000 మంది ఇన్ పేషెంట్లు వస్తుంటారు. దీంట్లో మనకు ముఖ్యంగా ఎక్విప్‌మెంట్లు. బయో మెడికల్ ఎక్విప్‌మెంట్స్ ఏవైతే ఉన్నాయో, ప్రతీ సంవత్సరం సుమారు రూ.42 కోట్లు కాంట్రాక్టరుకు ఇవ్వడం జరుగుతోంది. ఏదైనా బయో మెడికల్ ఎక్విప్‌మెంటు రిపేరు వస్తే, ప్రతీ ఆసుపత్రిలో కూడా ఒక బయో మెడికల్ ఇంజనీరు ఉండాలని చెప్పి, వారు 48 గంటల్లోగా వాటిని రిపేరు చేయాలని చెప్పి ఈ కండిషన్స్, నార్మ్స్ అండ్ రెగ్యులేషన్స్‌తో వాళ్లు కాంట్రాక్టు తీసుకున్న తర్వాత నేటివరకూ సుమారు రూ.151 కోట్ల ఖరీదు గల ఎక్విప్‌మెంట్లు మూలన పడ్డాయి. కనీసం దాంట్లో 10 శాతం కూడా పని చేయలేదు. వారేమో కనీసం ఒక బిపి మిషన్లు గాని, లేదంటే infusion pipes గాని ఇలాంటివి రిపేర్లు చేసి మిగతా CT Scan గాని, Sioms గాని ఇలాంటి వాటి జోలికి వెళ్లని కారణంగా అవి మూలన పడ్డాయి.

ఉదాహరణకు కెజిహెచ్‌లో Orthopaedic Centreలో 4 ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి, Sioms అన్నిటిలో ఉన్నాయి, కానీ ఒకే Siom పనిచేస్తోంది. ఆ ఒకే సియామ్ పనిచేయటం వల్ల ఏమవుతుందంటే, నాలుగు ఆపరేషన్ థియేటర్లలో నలుగురు పేషెంట్లకు ఆపరేషన్లు అవుతున్నాయి, ఇక్కడ ఆపరేషన్ అయిపోయిన తర్వాత ఈ Siomని తీసుకువెళ్లి వేరే ఆపరేషన్ థియేటర్‌లో పెడుతున్నారు. ఇవన్నీ కూడా ప్రత్యక్షంగా చూస్తున్నారు. The World best Doctors మనదగ్గరన ఉండటం మన అదృష్టం. ఈరోజు కెజిహెచ్‌లో ఉన్న డాక్టర్లు ఎలాంటి నైపుణ్యం కలిగిన వారు ఉన్నారంటే, కార్పోరేటు ఆసుపత్రులకు దీటుగా ట్రీట్‌మెంట్ ఇచ్చే సత్తా వారికి ఉంది. కానీ వారి యొక్క నాలెడ్జ్‌ని మనం టెక్నాలజీతో ఉపయోగించుకోలేని పరిస్థితిలో చేస్తున్నాము. కాబట్టి, ఈ టిబిఎస్ సంస్థ ఏదైతే ఉందో వారికి strict instructions ఇచ్చి, ఎక్విప్‌మెంట్స్ అన్నీ కూడా రెగ్యులర్ చేసి, ఇమ్మీడియట్‌గా దానికి బదులు కొత్త ఎక్విప్‌మెంట్ తేవడమో లేక దానిని రిపేరు చేయడమో అనేది దీనిమీద ఆలోచించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ఃమినిష్టరుగారు.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి)ఃఅధ్యక్షా, కొండబాబుగారు చెప్పినది జనరల్ క్వశ్చన్. దానిని అటెండ్ అయ్యేటట్లుగా చూస్తాము. కర్నూలుకు సంబంధించినంతవరకూ వెంటిలేషన్స్ పనిచేయటం లేదని అన్నారు. ఒక వెంటిలేటర్ తప్ప మిగతావన్నీ కూడా పని చేస్తున్నాయి. దానికి సంబంధించి స్టాండ్‌బై కూడా పెట్టారు. ఫర్‌దర్‌గా ప్రోబ్లం ఉంటే, డిపార్ట్‌మెంట్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి అన్నీ రిపేరు చేయమని చెబుతాం. టెండరు 5 సంవత్సరాలకు చేయడం జరిగింది. 2016లో టెండర్లు ఇచ్చారు. ఇంకా టైం ఉంది కాబట్టి ఆ కంపెనీయే రిపేర్లు అన్నీ కూడా చేస్తుంది. ప్రతీ హాస్పిటల్‌లో బయో మెడికల్ ఇంజనీరు ఉండాలని సభ్యులు గణేష్‌కుమార్ చెప్పారు. దీని పైన కూడా ప్రభుత్వం జాగ్రతలు తీసుకుంటుంది. ఎక్విప్‌మెంట్స్ కూడా ఎక్కువ రోజులు రిపేరు చేయకుండా పడిఉన్న మాట వాస్తవమే. వీటన్నిటినీ కూడా బాగా మానిటర్ చేయాల్సిన అవసరం ఉంది. రెగ్యులర్‌గా రిపేర్లు చేసినట్లయితే రోగులకు కూడా ఉపయోగం ఉంటుంది. సభ్యులు ఇచ్చిన సూచనలు అన్నీ కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని తప్పకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాము.

MR SPEAKER: Question No.3604, Minister for Finance.

ప్రశ్న నెం.3604 (38) రాష్ట్రంలో జీరో వ్యాపారాన్ని అరికట్టుట

సర్వశ్రీ
ధూళిపాళ్ల నరేంద్ర కుమార్,
బోండా ఉమామహేశ్వరరావు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) రాష్ట్రంలో జి.ఎస్.టి.ని ప్రవేశపెట్టిన తరువాత కొంతమంది వ్యాపారస్తులు జీరో బిజినెస్‌తో పన్ను ఎగవేస్తున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా?

బి) జీరో బిజినెస్‌కు పాల్పడుతున్న వారిపై అధికారులు ఏవైనా దాడులు నిర్వహించారా?

సి) అయితే, జీరో బిజినెస్‌ను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం

ఎ) లేదండీ.

బి) 2017, ఆంధ్రప్రదేశ్ వస్తు, సేవల పన్ను చట్టంలోని నిబంధనల ప్రకారం పన్నుల ఎగవేతను పరిశీలించడానికి అవసరమైన చోట వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలను నిర్వహిస్తున్నది.

సి) తనిఖీలను నిర్వహించడంతోపాటు, వస్తువులు ఇన్‌వాయిస్‌లు, వేబిల్లులతోనే రవాణా అవుతున్నాయా లేదా అని పరిశీలించడానికి, వస్తువులను రవాణా చేస్తున్న మోటారు వాహనాలను వాణిజ్య పన్నుల శాఖ తనిఖీ చేస్తున్నది మరియు జీరో బిజినెస్‌ను నివారించడానికి, సరకులను, సర్వీస్‌లను అందిస్తున్న పన్ను చెల్లించేవారు ఇన్‌వాయిస్‌లను జారీ చేస్తున్నారా లేదా అని పరిశీలించడానికి డెకాయ్ కార్యకలాపాలను కూడా నిర్వహిస్తున్నది.

మిస్టర్ స్పీకర్: వెంకటేష్‌గారు.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): ధన్యవాదాలు అధ్యక్షా. జి.ఎస్.టి వచ్చిన తర్వాత చిన్న వ్యాపారస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ జీరో వ్యాపారం అరికట్టే విధానంలో భాగంగా రూ.200లు దాటిన ప్రతీ వస్తువుకీ కూడా బిల్లు వేయవలసిన ఆవశ్యకత చిన్న వ్యాపారస్తుల మీద కూడా ఉంది. కానీ చిన్న చిన్న పంచాయతీల్లో, చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని నడుపుకునే వాళ్లు చాలా సందర్భాల్లో, ఎక్కువమంది ఉన్న సందర్భాల్లో, ఈ రూ.200లకు బిల్లు ఇవ్వలేని పరిస్థితి వచ్చినప్పుడు వెంటనే, అక్కడే, ఈ శాఖకు సంబంధించిన అధికారులు రావటం, ఒక్క రూపాయికు గాని, రెండు రూపాయలకు గాని, రూ.50 లు కూడా ఎక్కువ ఉన్నప్పటికీ బిల్లు ఇవ్వలేదని రూ.20,000లు వరకు పెనాల్టీ విధించడం జరుగుతోంది. కాబట్టి చిన్న చిన్న పంచాయతీల్లో ఉన్న చిరు వ్యాపారస్థుల్ని ఈవిధమైన అధికారుల దాడుల నుంచి రక్షించే విధంగా రూ.200 లు నుంచి రూ.1,000ల వరకు కనీస

బిల్లును పెంచేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనేకమంది కోరుకుంటున్నారు. కాబట్టి మంత్రిగారు దానిమీద పరిశీలించి తగు న్యాయం చేయమని మీద్వారా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: బోండా ఉమామహేశ్వర రావుగారు

శ్రీ బోండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, గతంలో మనకి ఈ వ్యాపారుల మీద ట్యాక్సేషన్ విధానం వేరేగా ఉండేది. ఇవాళ జి.ఎస్.టి వచ్చింది. ఈ జి.ఎస్.టీలో జీరో వ్యాపారం అనేది గతంలో విస్తృతంగా జరుగుతూ ఉండేది. దానిని అరికట్టడం కోసం "One Country - One Tax" అని జి.ఎస్.టిని తీసుకొచ్చారు. కానీ జిఎస్టి వల్ల చాలామంది... ఇప్పుడు సభ్యులు చెప్పినట్లు విలేజీల్లోనే కాదు, సిటీస్‌లో కూడా చిన్న చిన్న వ్యాపారుల మీద కొంచెం ఎక్కువ దాడులు జరుగుతున్నాయి. ఈ జీరో వ్యాపారాన్ని అరికడతున్నాం అనే ఉద్దేశంతోనే లక్ష రూపాయల టర్నోవర్, లేక రెండు లక్షల రూపాయల టర్నోవర్ చేస్తున్న చిన్న వ్యాపారుల మీద కూడా పెద్ద పెనాల్టీలు విధిస్తున్నారు. అసలు ఈ జి.ఎస్.టిలో కింద డిపార్ట్‌మెంట్ అధికారులకే సరైన పూర్తి సమాచారం లేదు. ఒక్కొక్కసారి ఒక్కొక్క రూల్‌గా పెడుతున్నారు. దీనివల్ల వ్యాపారవర్గాల వాళ్లు బాగా ఇబ్బందులు పడుతున్నారు. తమరి ద్వారా మంత్రివర్యులను కోరేదేమంటే, ఇవాళ ఒక కొత్త పాలసీని, కొత్త ట్యాక్సేషన్ విధానం మనం తీసుకొచ్చాము కాబట్టి ఆ ట్యాక్సేషన్ విధానంలోకి అందరు వ్యాపారులు వస్తున్నారు, ఇప్పటికే చాలావరకు వచ్చేసారు. కాబట్టి ఈ జీరో వ్యాపారాన్ని అరికట్టే ఉద్దేశంతో ఆ వ్యాపారుల మీద కొంచెం పెనాల్టీలు ఎక్కువ అవేవి లేకుండా, ఆ సిస్టంలోకి అడాప్ట్ అయ్యేవరకూ కొంచెం... ప్రభుత్వం నుంచి అధికారులకి ఒక స్పష్టమైన ఆదేశాలు ఇవ్వమని కోరుతున్నాను. ఎందుకంటే చిల్లర కొట్లు వాళ్లు, చిన్న చిన్న వాళ్లు రూ.50,000లు, రూ.20,000లు పెనాల్టీ వేశారని, మేము ఎప్పటినుంచో వ్యాపారాలు చేస్తున్నామని వాళ్లు గొడవ చేస్తున్నారు, రోజూ మా దగ్గరకు వస్తున్నారు. తమరి ద్వారా మంత్రివర్యులను ఆ విషయం మీద అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి, ఈ పెనాల్టీల విషయంలో కంట్రోల్ చేసి, జీరో వ్యాపారాలను అరికట్టించండి, మాకేం అభ్యంతం లేదు. కానీ దానిని సాకుగా పెట్టి ఈ వ్యాపారులను వేదించకుండా చూడమని తమరి ద్వారా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: రాజగోపాల్‌గారు.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట): అధ్యక్షా, జి.ఎస్.టి ప్రవేశపెట్టాక చిన్న చిన్న వ్యాపారులు చాలామంది ఇబ్బంది పడుతున్నారు. ఇందాక సభ్యులు చెప్పినట్లు చిన్న రూ.100లు బిల్లు రాకపోయినా

సరే రూ.20,000లు పెనాల్టీ వేస్తున్నారు. అటువంటి వాటిమీద విపరీతమైన దాడి చేయకుండా, చిన్నగా మోటివేట్ చేయాలి తప్ప, ఒకేసారి ఇబ్బందిపెట్టడం వలన వ్యాపారస్తులు పూర్తిగా ప్రభుత్వం మీద వ్యతిరేకతో ఉన్నారు. చిన్న మెడికల్ బిల్లు కూడా, రూ.100లు అయినా బిల్లు రాయలేదని పెనాల్టీ వేస్తున్నారు. చిన్న వ్యాపారస్తుల మీద ఈ సేల్స్ ట్యాక్స్ అధికారులు దాడులు చేయకుండా ఉంటే బాగుంటుందని చెప్పి నాయొక్క ఉద్దేశం అధ్యక్షా.

9.40 AM

మిస్టర్ స్పీకర్ : రాధాకృష్ణ గారూ.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ (తణుకు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఈ జీఎస్టీ యాక్ట్‌లో ఉన్న డెకాయ్ కార్యకలాపాల వల్ల చిన్న చిన్న వ్యాపారులు ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఈరోజు రాష్ట్రంలోనున్న అన్ని సర్కిల్స్‌కు కూడా డెకాయ్ కార్యకలాపాలు చేయమని కమీషనర్ గారు ఉత్తర్వులు ఇచ్చి టార్గెట్స్ ఫిక్స్ చేయడం వల్ల, చిన్న చిన్న షాపుల్లో ఉండే ఓనర్స్ భోజనానికి, వేరే పనిపై బయటకు వెళ్లినపుడు ఎవరైనా ఒక బాయ్ ఉన్నప్పుడు, ఆ బాయ్ రిసీట్ ఇవ్వలేకపోతే పెనాల్టీ వేస్తున్నారు. ఒక్కొక్క సర్కిల్‌కు టార్గెట్ ఇవ్వడం వల్ల ఇవాళ ఇబ్బందులు కలుగుతున్నాయి. యాక్ట్ ప్రకారం Revenue Deficit ఏదైతే వస్తుందో ఆ GST Revenue Deficit కేంద్రం మనకు చెల్లించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చేవిధంగా, వ్యాపారస్తులు ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మంత్రి గారు కూడా ఈ దిశలో ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, జీఎస్టీ వచ్చిన తరువాత ఇరవై లక్షలు టర్నోవర్ ఉన్నవారికి సాధారణంగా సమస్య ఉండదు. ఇబ్బంది కూడా ఉండదు. కాకపోతే రిజిస్ట్రేషన్ పరిధిలోకి రావాల్సిన అవసరం ఉంటుంది. జీఎస్టీ వచ్చిన తరువాత అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఎవరు కూడా ఆఫీసుకు వచ్చి పనిచేసేటటువంటి, ఆఫీసుకు వచ్చి మాట్లాడే అవసరం కూడా లేదు. పూర్తిగా రిజిస్ట్రేషన్ దగ్గరి నుండి ప్రాసెస్ అంతా కూడా ఆన్‌లైన్‌లో పెట్టాం. ఈ డెకాయ్ కార్యకలాపాల గురించి నా దృష్టికి వచ్చినపుడు, దాని తాలూకు ట్రేడర్స్ కలిసినపుడు డెకాయ్ కార్యకలాపాలు చేయవద్దని చెప్పాం. ముందుగా ట్రేడర్స్‌తో మాట్లాడండి, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ట్యాక్స్ ఎగ్గొట్టినట్లైతే వారిని వనిష్

చేయండి తప్ప, మామూలుగా వద్దు అని చెప్పాం. కమీషనర్, ట్రేడర్స్‌తో మాట్లాడారు. కాబట్టి డెకాయ్ కార్యకలాపాలు పెద్దగా అమలులో లేవు అధ్యక్షా.

రెండోది, టాక్స్ అనేది చాలా ముఖ్యం. జీఎస్‌టీ వచ్చిన తరువాత ప్రాథమిక స్థాయిలో కొంత సమస్య ఉంటుంది కానీ but general instructions అంతా కూడా మేము ఇవ్వడం జరిగింది. ట్రేడర్స్ పెద్ద వాళ్లైనా, చిన్న వాళ్లైనా కూడా వారిని వేధించవద్దని, వీలైనంతవరకు వారిలో అవేర్‌నెస్ తీసుకొచ్చి, వారు వాలంటీర్‌గానే ట్యాక్సులు కట్టేవిధంగా చూడమని చెప్పడం జరిగింది. పెనాల్టీలు అనేవి చాలా ఓల్డ్ కేసులలో ఉన్నాయి. చాలా పాత కేసులలో ఎక్కువ పెనాల్టీలు పడ్డాయి. వాటిని మేము రివ్యూ చేస్తున్నాం. వ్యాట్‌లో ఉన్నప్పుడు పెనాల్టీలు పడ్డాయి. జీఎస్‌టీ initial stage లో ఉంది కాబట్టి పెనాల్టీలు ఇంకా పూర్తిగా రాలేదు, ప్రాథమిక స్థాయిలో జీఎస్‌టీ అమలులో ఎవరిని కూడా హెరాస్ చేయవద్దని చెప్పాం. ఇంకా ఎడ్యుకేట్ కావాల్సిన అవసరం ఉంది. టాక్స్ కలెక్షన్లు బాగానే ఉన్నాయి. హెరాస్ చేసి ట్యాక్స్ కలెక్ట్ చేసుకోవడం అంతగా ఉండదు. ప్రతీదీ మనకు ఆన్‌లైన్‌లో వెళుతుంది కాబట్టి ఆల్‌లైన్‌లో మనకు తెలుస్తుంది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా, ఇరవై లక్షల రూపాయల వ్యాపారాలు చేసి, అంతకంటే తక్కువ చేసిన వాళ్లు ఎవరైనా ఉంటే అటువంటి వాళ్లు కూడా.. ఎక్కడైనా ర్యాండంగా చెక్ చేసి చూడడం జరుగుతుంది తప్ప ఉద్దేశపూర్వకంగా ఎవరినీ వేధించమని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ः ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారూ.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ः అధ్యక్షా, మంత్రివర్యులు సభలో చాలా క్లియర్‌గా చెప్పారు. అధికారుల హెరాస్‌మెంట్ లేదనే భావన వచ్చేవిధంగా చెప్పారు. కానీ గ్రౌండ్ లెవెల్‌లో చూసుకుంటే జీఎస్‌టీ ప్రవేశపెట్టిన తరవాత చాలా మార్పులు వచ్చాయి. వ్యాపారవేత్తల్లో, చిరు వ్యాపారుల్లో చాలా మార్పులు వచ్చాయి. సిస్టమ్యాటిక్‌గా రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ లోకల్‌గా ఉన్న సీటీఓలు, డీసీలు కాకుండా, ఇంకో జిల్లా నుంచి మరొక జిల్లాకు వచ్చి స్పాట్ సెట్ చేసి చిన్న చిన్న అంశాలను పట్టుకొని ఇరవై వేలు, ముప్పై వేలు కట్టమని చిరు వ్యాపారులను ఒత్తిడి చేస్తున్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే, దానికి ఇరవై వేలు, ముప్పై వేలు కట్టమంటే.. వాళ్ల వ్యాపారం రోజుకు పదివేలు, ఐదువేల రూపాయలు లేని వ్యాపారం.. ఇరవై లక్షల లోపు లేకపోయిన కూడా కొన్ని సందర్భాల్లో చాలా

క్లియర్‌గా ఒత్తిడి చేస్తున్నారు. దాని వల్ల ప్రభుత్వంపై అనవసరమైన ఒత్తిడి పెరుగుతోంది. ప్రభుత్వాన్ని తప్పుగా భావించే పరిస్థితులు ఉద్భవిస్తున్నాయని ఈ సభ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు : అటువంటి specific cases నా దృష్టికి తీసుకొచ్చినట్లైతే we take appropriate action to prevent such type of harassment.

MR.SPEAKER: Question No: 3650 Minister for Finance.

ప్రశ్న నెం. 3650(39) వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపు

సర్వశ్రీ
డా. దేశాయ్ తిప్పారెడ్డి,
ఎం. సునీల్ కుమార్,
డా. గోపి రెడ్డి శ్రీనివాస రెడ్డి – ఎమ్మెల్యేలు

గౌరవనీయులై ఆరోగ్య మరియు వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) 2017–2018 సంవత్సరంలో వైద్య మరియు ఆరోగ్య శాఖకు కేటాయించిన నిధుల మొత్తం ఎంత; విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత;

బి) 2016–17, 2015–16, 2014–15, ఆర్థిక సంవత్సరాలలో వైద్య మరియు ఆరోగ్య శాఖకు కేటాయించిన నిధుల మొత్తం ఎంత; విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత;

సి) పైన పేర్కొన్న సదరు సంవత్సరాలలో ఆ నిధుల నుండి ఖర్చు చేసిన మొత్తం ఎంత?

ఆరోగ్య మరియు వైద్య విద్యా శాఖ మంత్రి (ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి తరపున) (శ్రీ యనమల రామకృష్ణుడు) సమాధానం

ఎ) 2017-18 సంవత్సరంలో వైద్య మరియు ఆరోగ్య శాఖకు కేటాయించిన నిధులు మొత్తం ఈ క్రింది విధంగా ఉన్నాయి :

మూలధనం	రెవెన్యూ	(రూ.కోట్లలో) మొత్తం
446.37	6574.26	7020.63

శాఖాధిపతులందరికీ సమగ్ర బడ్జెటు పంపణీ వ్యవస్థ ద్వారా బడ్జెటును పంపిణీ చేసినందున, ఖర్చు చేయడం కోసం ఎటువంటి నిర్ధిష్టమైన విడుదల అవసరం లేనందున కేటాయింపును విడుదల చేసినట్లుగా పరిగణించడమవుతుంది. కేటాయింపు ప్రకారం ప్రతీ త్రైమాసికానికి ఖర్చు చేసేందుకు శాఖాధిపతులకు స్వతంత్రత ఉంటుంది.

బి) 2016-17, 2015-16, 2014-15 ఆర్థిక సంవత్సరాలలో వైద్య మరియు ఆరోగ్య శాఖకు కేటాయించిన నిధులు మొత్తం ఈ క్రింది విధంగా ఉన్నాయి :

సంవత్సరం	ప్రణాళిక	ప్రణాళికేతర	(రూ.కోట్లలో) మొత్తం
2014-15	1040.69	3347.25	4387.94
2015-16	1986.81	3741.42	5728.23
2016-17	2933.73	3170.03	6103.76

శాఖాధిపతులందరికీ సమగ్ర బడ్జెటు పంపణీ వ్యవస్థ ద్వారా బడ్జెటును పంపిణీ చేసినందున, ఖర్చు చేసేందుకు ఎటువంటి నిర్ధిష్టమైన విడుదల అవసరం లేనందున కేటాయింపును విడుదల చేసినట్లుగా పరిగణించడమవుతుంది. కేటాయింపు ప్రకారం ప్రతీ త్రైమాసికానికి ఖర్చు చేసేందుకు శాఖాధిపతులకు స్వతంత్రత ఉంటుంది.

సి) పైన పేర్కొన్న సదరు సంవత్సరాలలో ఆ నిధులలో నుండి ఖర్చు చెసిన నిధుల మొత్తం :

సంవత్సరం	బడ్జెటు	(రూ.కోట్లలో) వ్యయం
2014-15	4387.94	4839.06
2015-16	5728.23	5067.00
2016-17	6103.76	6661.16

2017–18	7020.63	5635.22 *

(05.03.2018 తేది నాటికి వ్యయం ఈ విధంగా ఉంది)

(ఈ సమయంలో బీజేపీ పార్టీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి అవకాశం కల్పించాలని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Yes, Vishnu Kumar Raju garu.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధక్షా, గౌరవ మంత్రివర్యులు 2017–18 సంవత్సరానికి టోటల్‌గా రూ.7,500 కోట్ల నిధులు కేటాయించడమైందని చెప్పారు. కానీ రూ.6,300 కోట్లు ఖర్చు అయ్యిందని చెబుతున్నారు. దీని ప్రకారం ఇంకా చాలా నిధులు మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఏదైతే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఇంకా పోస్టులు తీసుకోడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో... ఈ నిధులు ఉన్నాయి కాబట్టి దానిపై కూడా ప్రత్యేమైన దృష్టి మంత్రివర్యులు సారిస్తే బాగుంటుంది తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు : 2017–18 సంవత్సరానికి ఖర్చు తేదిః05–03–2018 నాటిది అధ్యక్షా. అంటే ఇంకా సమయం ఉంది. మార్చి 31లోపల రిపోర్ట్ అవ్వొచ్చు. అందుచేత వీలైనంతవరకు చాలా డిపార్టుమెంట్లు అనుకున్న ప్రకారంగానే, బడ్జెట్ ఇచ్చిన ప్రకారంగానే ఖర్చు పెడుతున్నాయి.

రెండోది, పోస్టుల గురించి అడిగారు. కొన్ని పోస్టులు డాక్టర్స్ పోస్టులు గానీ, పారామెడికల్ స్టాఫ్ గానీ కొంత పర్మిట్ చేశాం. వాళ్లు రిక్రూట్ చేసుకొని, వాటిని భర్తీ చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

9.50AM

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.3701 (33) మినిస్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.

ప్రశ్న నెం. 3701(33) **రూ.5/– భోజన పథకం అమలు**

సర్వశ్రీ/శ్రీమతి

గౌరు చరితా రెడ్డి,

పాముల పుష్ప శ్రీవాణి,

విశ్వసరాయి కళావతి –ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రూ.5/– లకు భోజనం అందించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

బి) అయితే, రాష్ట్రంలో ఇప్పటి వరకు రూ.5/– లకు భోజనాన్ని సమకూరుస్తున్న పట్టణాలేవి;

సి) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి; సదరు క్యాంటీన్లను ఎప్పటిలోగా ఏర్పాటు చేయడమవుతుంది?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి.నారాయణ

ఎ) పట్టణ స్థానిక సంస్థలలో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయడమవుతున్నది.

బి) ప్రస్తుతం కర్నూలు జిల్లాలోని నంద్యాల మునిసిపాలిటీలో 3(మూడు) అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. అంతేగాక 4 అన్న క్యాంటీన్లు సిఆర్డిఏ ప్రాంతంలోని తుళ్ళూరు, వెలగపూడి, ఐజిసి సచివాలయం మరియు ఎర్రబాలెంలలో పనిచేస్తున్నాయి.

సి) అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడానికి స్థలాలను గుర్తించే ప్రక్రియ జరుగుతున్నది. ఈ క్యాంటీన్లను నిర్వహణలోకి తేవడానికి మరో మూడు నెలల సమయం పడుతుంది.

శ్రీ పి.నారాయణ : అధ్యక్షా, 50వేలకు పైగా జనాభా ఉన్న మున్సిపాలిటీల్లో ఈ అన్నా క్యాంటిన్లను ప్రతిపాదించి చర్యలు తీసుకుంటున్నాం.. రెండవ ప్రశ్నకు సమాధానం క్యాపిటల్ సిటీల్లో అమరావతిల్లో నాలుగు క్యాంటిన్లు, నంద్యాలలో మూడు క్యాంటిన్లూ ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగింది.

మూడవ ప్రశ్నకు సమాధానం జూన్ లోపల ఈ రెండు వందల క్యాంటిన్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.3562(35)మినిస్టర్ ఫర్ హౌసింగ్

ప్రశ్న నెం. 3562(35) **చంద్రగిరి నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం**

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి –ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన సమాచార మరియు పౌరసంబధాలు మరయు గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) చిత్తూరు జిల్లా, చంద్రగిరి శాసనసభ నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద 2014 వరకు గత ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత;

బి) 31-03-2014 వరకు మరియు 01-04-2014 తర్వాత నుండి ఈ తేది వరకు పూర్తి చేసిన గృహాల సంఖ్య మరియు చేసిన చెల్లింపు ఎంత;

సి) మిగిలిన గృహాలను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన సమాచార మరియు పౌరసంబధాలు మరయు గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి

శ్రీ కాలవ శ్రీనివాసులు

ఎ) చిత్తూరు జిల్లా, చంద్రగిరి శాసనసభ నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహనిర్మాణం కార్యక్రమం క్రింద 2014 వరకు 20,948 గృహాలను మంజూరు చేయడమైనది.

బి) 31-03-2014 వరకు 18,971 గృహాలను పూర్తి చేయడమయింది. మరియు రూ. 67.92 కోట్లును చెల్లించడమయింది. 01-04-2014 తర్వాత నుండి ఇప్పటి వరకు 234 గృహాలను పూర్తిచేయడమయింది మరియు రూ.0.48 కోట్లను చెల్లించడమయింది.

సి) ప్రతి గృహానికి ప్రభుత్వం మంజూరు చేసిన అదనపు మొత్తాన్ని తగురీతిగా వినియోగిస్తూ గృహాలను పూర్తిచేయాలని మిగిలిన లబ్ధిదారులను ప్రోత్సహించడమవుతున్నది.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా, చంద్రగిరి శాసనసభ నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహనిర్మాణ కార్యక్రమం క్రింద 2014 వరకు 20,948 గృహాలను మంజూరు చేయడమైనది.

బి)31-03-2014 వరకు 18,971 గృహాలను పూర్తి చేయడమయింది. మరియు రూ. 67.92 లక్షలు చెల్లించడమయింది. 01-04-2014 తర్వాత నుండి ఇప్పటి వరకు 234 గృహాలను పూర్తి చేయడమయింది మరియు రూ.0.48 కోట్లను చెల్లించడమయింది.

సి) ప్రతీ గృహానికి గౌరవ ముఖ్యమంత్రిగారు అధనంగా రూ.25వేల రూపాయలు మంజూరు చేసిన నేపథ్యంలో ఆ మొత్తాన్ని తగురీతిగా వినియోగిస్తూ గృహాలను పూర్తి చేయడానికి మిగిలిన లబ్ధిదారులను ప్రోత్సహించడమవుతున్నది.

మిస్టర్ స్పీకర్ ः విష్ణుకుమార్ రాజు గారూ.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుः అధ్యక్షా, ఇది వరకు కట్టిన ఇందిరమ్మ హౌసింగ్ ప్రోగ్రామ్‌లో చాలా దారుణాతి దారుణమైన నిర్మాణంతో, కట్టిన పది సంవత్సరాలలోపే పెచ్చులు ఉడిపోయి, బీటలుపడి, వర్షం వస్తే వర్షపు నీరు కూడా స్లాబ్‌ల్లోంచి కారిపోయి ఈ రాష్ట్రంలో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు నా నార్త్ నియోజకవర్గమైన విశాఖపట్నంలో ఏఎస్ఆర్ నగర్ ఉంది. గౌరవమంత్రి శ్రీ నారాయణ గారు కూడా వచ్చి చూశారు. అక్కడ ఇప్పటికి పది సంవత్సరాల కాలమయ్యింది. కానీ సన్ షేడ్‌లు పడిపోయి, పెచ్చులు ఉడిపోయి, శ్లాబ్‌ల్లో కూడా ఈ ఐరన్ రాడ్స్ అన్ని కూడా క్లియర్‌గా కనపడుతూ, ఎప్పుడు ఏ స్లాబ్‌లో రిపేరు వచ్చి పెచ్చు కింద పడిపోయే పరిస్థితి ఉంది. నేను గౌరవ మంత్రి వర్యులను మేము కోరడం జరిగింది. ప్రతీ హౌస్‌కి కూడా ఎంతో కొంత అమౌంట్ ఇచ్చి తప్పుడు విధానంతోటి, క్వాలిటీ లేని నిర్మాణం చేసిన మూలాన ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. వాళ్లు బీదవాళ్లు కాబట్టి ఏదో రూ.10వేలో, 15వేలో,20వేలో ప్రభుత్వమే హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా గానీ, వేరే ప్రభుత్వ సంస్థల ద్వారా గానీ, తప్పనిసరిగా దానిని రెక్టిఫై చేయవలసిన అవసరముంది. ఇప్పుడు వాళ్లు ఏమంటున్నారంటే ఇది వరకు ఇచ్చిన ఇంధిరమ్మ గృహాలను మేము surrender చేసేస్తాం. మాకు ఇప్పుడు కొత్తగా గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రివర్యులు శ్రీ పి. నారాయణగారు చూస్తున్న కేంద్ర ప్రభుతం “Housing for All” అనే స్కీం పెట్టింది. ఈ స్కీంలో అత్యధ్భుతమైన మంచి క్వాలిటీతో, షేర్‌వాల్ టెక్నాలజీతో ఇళ్లు కడుతున్నారు కాబట్టి వాళ్ల కోరిక ఈ ఉన్న ఇళ్లు అవసరమైతే demolish చేసి అక్కడే మాకు కొత్తగా కట్టి ఇవ్వండని చెప్పి ఒక ప్రతిపాదన కూడా ఉంది. అది ఎంతవరకు సాధ్యాసాధ్యాలు నాకు తెలియదు. ఈ ఉన్న గృహాలను ఏదో విధంగా, మీరు ఏదో ఒక పాలసీ నిర్ణయం తీసుకొని దీనిని రిపేరు చేసి వాళ్లకు నివాసాయోగ్యమైన గృహాలుగా

వారికి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పి తమరి ద్వారా మంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ఃడా.బి.జయనాగేశ్వర రెడ్డి గారు.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు) ఃధన్యవాదాలు అధ్యక్షా, విభజన అనంతరం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశీర్వాదంతో, మంత్రివర్యుల చొరవతో లక్షల ఇళ్లు నిర్మాణం ఎన్టీఆర్ హౌసింగ్ పేరు పైన జరగడం చాలా ఆనందదాయకం. అంతేగాకుండా మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం నాగుల్‌దిన్ని గ్రామంలో గత ప్రభుత్వంలో కట్టిన ముంపు ప్రాంతానికి సంబంధించిన ఇళ్లు వందల కొలది ఎవరూ కూడా occupy చేయకుండా అలాగే ఉన్నాయి. గౌరవ శాసనసభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన విధంగా గతంలో ఆ ప్రభుత్వాలు చేసిన relocations కి సంబంధించి ఏవైతే గృహాలు ఉన్నాయో, వాటిని క్యాన్సిల్ చేసి ఇమ్మీడియట్‌గా ఇక్కడున్న లబ్ధిదారులు మళ్లీ తీసుకునే విధంగా చేస్తే బాగుంటుంది.

రెండవ విషయం, ఈ హౌసింగ్‌కు సంబంధించినంతవరకు కొంతమంది పొజీషన్ సర్టిఫికేట్‌లు, ప్రాపర్టీ ట్యాక్సులు అడుగుతున్నారని చెప్పి నిధానంగా శాంక్షన్... కట్టుకున్న వాళ్లకు కట్టుకునే విధంగా కొన్ని ఇబ్బందులు, గైడ్‌లైన్లు కఠినతరం అవుతున్నాయి. తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేది దీని మీద సత్వర చర్యలు తీసుకోవాలి. ఈ విషయాన్ని కలెక్టరు గారి దృష్టికి మరియు గౌరవ మంత్రివర్యుల గారి దృష్టితీసుకువెళ్లడం జరిగింది. దీని మీద ఇమ్మీడియట్‌గా లేనటువంటి గైడ్‌లైన్స్ ఉన్నాయని ఇబ్బంది పెట్టేవిధంగా చేస్తున్నారు. తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఇమ్మీడియట్‌గా దానికి ఏ గైడ్‌లైన్స్ లేనివిధంగా, వాళ్లు ఇళ్లు కట్టుకునే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃవెంకటేష్‌గారూ.

శ్రీ పెందుర్తి వెంకటేష్ ఃఅధ్యక్షా, ఏదైతే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు గ్రామాల్లో ఇస్తున్నామో అవి అడిగిన వారందరికీ కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఇవ్వడం జరుగుతుంది. అయితే ఇండ్లు కట్టుకున్న వారికి ఏదైతే ఎన్ఆర్‌జిఎస్ చెల్లింపులు ఉన్నాయో ఆ చెల్లింపులు కొంత ఆలస్యం అవుతోంది. తొందరగా ఆ చెల్లింపులు ఇప్పించవలసిందిగా గౌరవమంత్రి గారిని కోరుకుంటున్నాను.

అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు మనం ఇచ్చే లక్షా 50వేల రూపాయలను తీసుకొని ఇళ్లు కట్టుకోవడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తడం లేదు గానీ బాగా నిరుపేదలు మాకు ప్రభుత్వం ఏదైనా లక్షా 50రూపాయలతో వారే కాంట్రాక్టర్‌కి ఇచ్చి కట్టిస్తారా అని అడగడం జరుగుతోంది. ఈరోజు అనేక లక్షల మంది ఇళ్లు కావాలని నమోదు చేసుకోవడం జరుగుతోంది. అయితే ఇళ్లు ఇచ్చినా కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్న వాళ్లు ఎక్కువగా ఉంటున్నారు. కాబట్టి ప్రభుత్వం అటువంటి వారిని ఏదైనా కాంట్రాక్టర్ సంస్థకి ఇచ్చి ఒక లక్షా 50వేల రూపాయల్లోనే కొత్త కొత్త విధానాల్లో నూతన టెక్నాలజీతో నిర్మాణాలు చేస్తున్నారు కాబట్టి అటువంటి కార్యక్రమం ఏదైనా చేపట్టి నిరుపేదలకు సాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः శ్రీ బగ్గు రమణమూర్తి గారూ.

శ్రీ బగ్గు రమణమూర్తి (నరసన్నపేట)ः అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఈ గృహ నిర్మాణంకి సంబంధించి చాలా అక్రమాలు జరిగాయి. రాష్ట్రంలో నాలుగు లక్షల పైచిలుకు గృహాలు కట్టుకోకుండానే బిల్లులు చేసుకున్నారు. నా నియోజకవర్గంలోఒక గ్రామం ఉంది. ఆ ప్రాంతం మొత్తం పూరి గుడిసెలతో ఉంది. వాళ్లు కుమ్మరి, మట్టి పనిచేసుకునే వాళ్లు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన దాంట్లోచి ముప్పై ఇళ్లులు ఇస్తే 28మందికి గత ప్రభుత్వంలో 27వేల రూపాయలు, 40వేల రూపాయలు బిల్లులు డ్రా అయిపోయాయి. వాళ్లు పాపం పూరి గుడిసెలోనే ఉన్నారు. వాళ్లకు ఇల్లు లేదు. అలాగే నేనుండే ఆఫీసుకి ఎదురుగా, కార్డ్ నెం అదే ఉంది కానీ ఆ వ్యక్తి పేరు మారిపోయింది బిల్లులు కలెక్టు చేసుకున్నారు. ఇటువంటి ఘోరాతి ఘెరాలు జరిగి ఎవరైతే నిజమైన పేదలు కఠిక దరిద్రంలో ఉన్న వాళ్లకి ఇవాళ ముఖ్యమంత్రి ఇచ్చిన ఇండ్ల నుంచి ఇవ్వాలనే వీలు పడటం లేదు.నేను విన్నవించుకునేది ఏమంటే సాధికార సర్వే జరిగింది. పూరి గుడిసెలతో ఉన్న వాళ్లు ఐడెంటిఫై చేశారు. కాబట్టి వాళ్లపేర్లతో దొంగ బిల్లులు ఆరువేలో, ఏడువేలో, ఇరవై వేలో నాకు తెలిసి కంప్లీట్ అమౌంట్ డ్రా చేయలేకపోయారు. చాలా వరకు సిమెంట్ బిల్లులు డ్రా చేసుకోవడం, డ్వాక్రా సంఘాల ద్వారా ఎక్కువ జరిగింది. ఇవాళ వాళ్లను చూస్తుంటే చాలా బాధనిపిస్తోంది. పాపం వాళ్లు పూరి గుడిసెల్లోనే ఉంటారు. వాళ్లకు మంజూరు చేయడానికి సిస్టం అంగీకరించడం లేదు.

ఈ మధ్య "దళిత తేజం" అనే కార్యక్రమం ద్వారా, అలాగే "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా హరిజన వాడలకు, గిరిజన వాడలకు వెళితే మొండి గోడలతో దర్శనమిస్తున్నారు. పాపం వాళ్లు ఉండటానికి ఇల్లు లేదు. రూఫ్ లెవల్ వరకు కొన్ని, లింటల్ లెవల్ వరకు కొన్ని, కొంతవరకు బిల్లు

అయ్యింది. వాళ్లు పూర్తి చేసుకునే పరిస్థితి లేదు. ఏదైతే మనకు ఇయర్‌మార్క్‌డు ఫండ్‌తో ఇటువంటి ఇళ్లు పూర్తి చేయడానికి ప్రభుత్వం దృష్టి పెట్టి ఎంతో కొంత అమౌంట్ ఒక నలబై, యాబై వేలు గానీ, లక్ష రూపాయలు గానీ, ఆ ఇల్లు పరిస్థితిని బట్టి, మిగతా ఎంత అమౌంట్‌తో అయితే ఇల్లు కంప్లీట్ అవుతుందంటే దళితులకు గానీ, గిరిజనులకు గానీ మనం ఇల్లు కట్టి ఇచ్చే ఘనత మనకు వస్తుంది. కాబట్టి వాళ్లు మొండి గోడలతో ఉన్నారు, వాళ్లకు ఇళ్లు లేవు. మనం వెచ్చించే నిధులు దానిపైన దృష్టి పెట్టి ఆ ఇండ్లు కంప్లీట్ చేయడానికి ఒక ఆలోచన చేస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ः మినిస్టర్ గారూ.

శ్రీ కాలవ శ్రీనివాసులు ः అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు గతంలో నిర్మించిన ఇళ్లు సక్రమంగా లేవని, నాణ్యతా లోపాల వల్ల అక్కడ లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పడం జరిగింది. అది అయితే వాస్తవం. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు విశాఖపట్నం సందర్శించినప్పుడు అక్కడ ప్రజాప్రతినిధులు ఈ సమస్యని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఆయన హామీ కూడా ఇవ్వడం జరిగింది.

ఉ.10.00

అప్‌గ్రెడేషన్ పథకం కింద నివాసయోగ్యం లేకుండా, ఉండడానికి ఇబ్బందికరంగా ఉన్న ఒక్కో ఇంటికి పది వేల రూపాయలు అదనంగా ఇచ్చి లబ్ధిదారులకు సహాయం చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ఆరకంగా నిర్ధిష్ట విధానంలో ప్రతిపాదనలు పంపిస్తే తప్పకుండా వారికి అదనపు సహాయం అందించే ఏర్పాట్లు చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. డా.జయనాగేశ్వరరెడ్డి గారు కూడా ఆరకమైన ప్రశ్ననే అడిగారు. గౌరవసభ్యులు పెందుర్తి వెంకటేశ్‌గారు ఉపాధి హామీ పథకం చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు, అది కొంతవరకు వాస్తమే. సమారుగా రూ.98కోట్లు బకాయిలు ఉన్న మాట వాస్తవం. వాటిని త్వరలోనే చెల్లించే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ బగ్గు రమణమూర్తిగారు చెప్పినట్లు గతంలో 2014కు ముందు ఇళ్ల నిర్మాణం ఒక ప్రహసనంగా, కుంభకోణంగా మారిన మాట వాస్తవం. గత సమావేశాల సందర్భంలో దీని మీద పెద్దఎత్తున చర్చ కూడా జరిగింది. ఇప్పటికే చాలామందిపై అనగా 57 మంది అధికారులపై ఏసీబీ కేసులు పెట్టాం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కూడా దీనిపై సమగ్రమైన నివేదిక ఇవ్వమని కోరగా వారు కూడా చాలా చోట్ల చాలా రకాలైన అక్రమాలు జరినందువలన అన్ని చోట్లా పరిశీలన సాధ్యం కాదని

కొన్ని చోట్ల అనగా 78చోట్ల విచారణ చేశారు. అలాగే శాఖాపరమైన విచారణలు 419 చేయడం జరిగింది. మొత్తం మీద 554 విచారణలలో ఏయే గ్రామాలలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదులొచ్చాయో ఆ గ్రామాలలో విచారణ చేసినపుడు రూ.58కోట్లు ప్రజాధనం దుర్వినియోగమైనట్లు తేలింది. దానిపై 272 మంది అధికారులను వివిధ రూపాల్లో పనిష్ చేయడం జరిగింది. 65మందిని సర్వీసునుంచి తొలగించడం జరిగింది. అదేవిధంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్లకు అదనపు సహాయం అందించమని కోరడం జరిగింది. దీనిమీద ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో 2014కు పూర్వం మంజూరైన ఇండ్లు వివిధ కారణాలవలన, వివిధ దశలలో అర్ధాంతరంగా ఆగిపోయిన సుమారు 2.67లక్షల ఇళ్ల నిర్మాణంలో కనీసం రెండు లక్షల ఇళ్లనైనా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎందుకంటే వందల కోట్ల రూపాయల ప్రజాధనం వాటిమీద వృధాగా వెచ్చించిన నేపథ్యంలో వాటికి రూ.500కోట్లు కేటాయించి ఒక్కో ఇంటికి రూ.25వేల చొప్పున అదనంగా ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా సుమారు 39వేల ఇళ్లను ఇప్పటికే ఈ కార్యక్రమం కింద పూర్తి చేయడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్రంలో గృహనిర్మాణ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్న సందర్భంలో లబ్ధిదారులు సొంతంగా ఇళ్లు నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రత్యేకంగా కాంట్రాక్టర్ల ద్వారా నిర్మిస్తే దానిద్వారా వచ్చే దుష్ఫలితాలు గతంలో మనం అనేకం చూశాం.

ఇందిరమ్మ కమిటీల పేరుతో గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి ఈ రాష్ట్రంలో పేదవారికి చెందాల్సిన డబ్బులు సుమారు రూ.4600కోట్లు స్వాహా చేసి రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చారు. ఆ విధంగా పేదవారి పొట్టగొట్టిన సందర్భాన్ని మనం గమనంలోకి తీసుకొని అలాంటి అవకతవకలకు చోటు లేకుండా ప్రతి రూపాయి లబ్ధిదారుల ఖాతాలోకి నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఇండియా ద్వారా చేరే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇప్పటికే ఈ కార్యక్రమంలో గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టకొని కాంట్రాక్టర్లకు ఇళ్ల నిర్మాణం అప్పజెప్పే ఆలోచన ప్రభుత్వానికి లేదని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ హయాంలో వేలాది ఇళ్లు చాలా అక్రమంగా, అన్యాయంగా కట్టుకున్నారు. ఒక వ్యక్తి ఐదారు ఇళ్లు కట్టుకున్నారు. కొంతమంది ఇళ్లు కట్టకున్నా బిల్లులు తీసుకున్న సందర్భాలున్నాయి. కాకపోతే ఒకరి పేరు మీద ఇల్లు లేదని ఇపుడు ఇల్లు మంజూరుచేస్తే ఇప్పటికే ఆ పేరు మీద కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇల్లు మంజూరైంది కాబట్టి ఇపుడు ఇవ్వలేమని చెబుతున్నారు. "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో వెళ్లినా, జన్మభూమి నిర్వహించినా చాలామంది పేదలు ఇల్లు కావాలని అడుగుతున్నారు. గతంలో పేదవారి పేరుమీద ఎవరైతే నిధులు డ్రా చేశారో వారిమీద విచారణ చేసి ఆ నిధులను రాబట్టేలా చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

ప్రత్యామ్నాయంగా వీరికి ఏమైనా ఆధారం చూపించి ఇల్లు నిర్మించుకొనే అవకాశమిస్తారా అని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారు అనేకరకాలైన సౌకర్యాలను కలుగచేశారు. గతంలో 350చ.అ. ఉండగా దానిని 750చ.అ.తో డబుల్ బెడ్ రూం కట్టుకొనేందుకు అవకాశం కల్పించారు. అన్నింటికంటె చాలా ముఖ్యమైన కార్యక్రమం అన్నదమ్ముల మధ్యలో పత్తలు కూడా ఉంటే వారికి కూడా అవకాశం కల్పిస్తున్నాం. బ్యాంక్‌లోన్ కాకుండా లక్షా యాభైవేల రూపాయలు ఉచితంగా ఇస్తున్నాం. ఇపుడు కొత్తగా అనుమతులు లేక ఇల్లు కట్టుకొని ఉంటే దానిని కూడా రెగ్యులరైజ్ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2014 ఎన్నికల తరవాత ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కొన్ని ఇళ్లు కట్టుకున్నారు. వాటిని రెగ్యులరైజ్ చేశారా? అన్నింటికంటే అతి ముఖ్యమైనవి, అన్ని కాలనీలలో మౌలికసదుపాయాలైన రోడ్లు, విద్యుత్, నీరు కల్పించాల్సిన అవసరముంది. దరఖాస్తు చేసుకున్నా కూడా అవి కల్పించడంలేదు. ఇళ్లు కట్టిస్తున్నాం కానీ మౌలికసదుపాయాలు లేకపోతే సమస్యలు వస్తాయి కాబట్టి వాటి మీద మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

డా.కె.అప్పలనాయుడు (గజపతినగరం)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మన ప్రియతమ ముఖ్యమంత్రిగారి దయవలన గ్రామాలలోని పేద ప్రజలు మంచి ఇల్లు ఏర్పాటుచేసుకుంటున్నారు. మా విజయనగరం జిల్లాలో ఎన్ని ఇళ్లు కావాలన్నా ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు ఇస్తున్నా సరే మేం గ్రామాలలో ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే గత ప్రభుత్వంలో బొత్స సత్యనారాయణగారు గృహ నిర్మాణ మంత్రిగా చేసినపుడు మా జిల్లాలలోని చాలా గ్రామాలలో అక్రమాలు జరిగాయి. ఈరోజు ప్రభుత్వం పేదవారికి ఇల్లు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నా వారి రేషన్ కార్డు తీసుకొని నమోదు చేస్తే ఆ కార్డుపై అప్పటికే ఇల్లు మంజూరై నిర్మాణం కూడా పూర్తయినదని, నిధులు కూడా మంజూరైన వని రావడంవల్ల చాలామంది పేద ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఉదాహరణకు గజపతినగరం నియోజకవర్గంలో దత్తిరాజేరు మండలంలో చాలా గ్రామాలు అనగా చౌదంతివలస అనే గ్రామంలో ఎన్నో అక్రమాలు చేశారు. ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండే పెద్దలందరూ కలిసి పేదవారి దగ్గర రేషన్ కార్డులు తీసుకొని ఇళ్ల నిర్మాణం జరిగినట్లుగా చేయడంవలన ఈరోజు మన ప్రభుత్వం వారందరికీ ఇల్లు నిర్మించాలనుకొన్నా నిర్మించలేని పరిస్థితిలో ప్రస్తుత ప్రభుత్వం ఉంది. కేవలం గజపతినగరం నియోజకవర్గమే కాదు విజయనగరం జిల్లాలో చాలా గ్రామాలలో అదే పరిస్థితి ఉంది. ఈరోజు ఇంత మంచి కార్యక్రమాన్ని, మనం పేద ప్రజలను ఆదుకోవాల్సిన అవసరముంది. మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఏయే గ్రామాలలో అక్రమాలు జరిగాయో, ఆ అక్రమాలకు కారకుల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. లబ్ధిదారులకు తెలియకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ నాయకులు డబ్బులు పొందారో, ఆ పేద ప్రజలకు ప్రభుత్వం మరలా ఇళ్లు మంజూరు చేయడానికి కొంత సడలింపు ఇవ్వాలని కోరుతున్నాను. నిజంగా పేదలు ఇళ్లు నిర్మించుకోలేదు కానీ అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ అనుచరులు ఆ డబ్బులు తీసుకోవడంవలన మన ప్రియతమ ముఖ్యమంత్రి

గారు ఇళ్లు మంజూరుచేసినా సరే లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వలేకపోతున్నాం కాబట్టి ఆ విషయంలో చర్యలు తీసుకోవడమే గాకుండా పేదవారికి మరొకసారి ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

10.10 AM

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణారెడ్డి గారు..

శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి): ధన్యవాదాలు అధ్యక్షా, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అనేక అక్రమాలు జరిగాయి. మా నియోజకవర్గంలో తీసుకుంటే పెదపూడి మండలంలోని ఒక గ్రామంలో అనేకమంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయి, అసంపూర్తిగా మిగిలిపోయాయి. వాళ్లు దానిని ఎటూ చేసుకోలేని పరిస్థితుల్లో వారు నివాసం ఉండటానికి యోగ్యంగా లేదు. ఆ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోలేని పరిస్థితి. కాంగ్రెస్ నాయకులు ఎవరైతే ఉన్నారో వారు కొంత మంది పేర్లతో బిల్లులు డ్రా చేసుకోవడం, అదేవిధంగా సిమెంట్ తీసుకోవడం గాని జరిగింది. వారికి ఆర్థిక సహకారం అందని కారణంగా వారు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోలేదు. ఈరోజు మనం వారికి ఏవిధంగానూ సహాయపడలేని పరిస్థితి ఏర్పడింది. నిజంగా లబ్ధి పొందినది కాంగ్రెస్ నాయకులు. లబ్ధిదారులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ లబ్ధి చేకూరని పరిస్థితుల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోలేని పరిస్థితుల్లో అవస్తలు పడుతున్న పరిస్థితిని మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువెళుతున్నాను. అధ్యక్షా ఇటువంటి సమస్యను పరిష్కారం చేయడం కోసం ఏదైనా ఒక ఆలోచన చెయ్యాల్సిన అవసరం కూడా ఉంది. వారికి ఈళ్ల నిర్మాణం పూర్తి చేయడం కోసం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువెళుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రభాకర్ చౌదరి..

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్) : థ్యాంక్ యూ సార్.. అధ్యక్షా, మేము గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఎక్కడైనా గుడిశలు కనిపించవేమో అనుకున్నాం. ఎందుకంటే గత ప్రభుత్వాలు పూర్తిగా ఇళ్లు నిర్మించారు ఈ ప్రభుత్వానికి భారం పడదేమో, ప్రజాప్రతినిధులుగా ఇళ్ల నిర్మాణంలో మా జోళ్యం పడదేమో అనే భావనతో పోయాం. కానీ ఎక్కడకు పోయినా ప్రతిచోటా ఇళ్లు లేవు గుడిశలు కనిపిస్తున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వం రూ.50వేల కోట్లతో 19 లక్షల ఇళ్లను ఏర్పాటు చేయడం అభినందనీయం, ప్రశంసనీయం. కాకపోతే దురదృష్ట వశాత్తు మేము అసలు లోన్ తీసుకోలేదు మా పేర్లన్నీ హౌసింగ్ కార్పోరేషన్‌లో వచ్చాయని, మేము ఏవిధంగా బాధ్యులం అని అడుగుతున్నాం.

ప్రభుత్వం ఐతే అహర్నిశలూ పాటుపడుతున్న ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఇటువంటి లబ్ధిదారులు కానటువంటి వారిని బినామీలుగా పెట్టి బాధ్యులుగా చేసుకున్నారో వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని తమద్వారా ముఖ్యమంత్రి గారికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే మంత్రి గారు 271మంది అధికారులను బాధ్యులను చేశామని చెప్పారు. అధికారులను బాధ్యులను చేయడం కాదు ఆరోజు అధికారంలో ఉన్న నాయకులను బాధ్యులుగా చేయాల్సిన అవసరం ఉంది. వాళ్లను శిక్షించాల్సిన అవసరం ఉంది. దానికి కారణం అన్యం, పుణ్యం ఎరుగని అమాయకులు.. వాళ్లలో నిరక్షరాస్యులూ ఉంటారు. అటువంటి అణగారిన వారిని, ఇళ్లు లేనటువంటివారిని అమాయకులను ఆసరగా తీసుకుని వీరు ఆర్థికంగా మధించేందుకే వీరిని బినామీలుగా పెట్టారు. వారి వ్యక్తి గత ఆస్తులు కాదు కదా అధ్యక్షా, ప్రజలు పన్నుల ద్వారా కట్టిన సొమ్ముకు మనందరం ప్రజలకు జవాబుదారిగా ఉండాలి. అందులో భాగంగా ప్రభుత్వం దీనిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ అధికారులనే బాధ్యులను చేసే పరిస్థితుల్లో ఉన్నప్పుడు లేదా మన దగ్గర సమగ్రమైన సమాచారం లేనప్పుడు నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా అభ్యర్థిస్తున్నాను అధ్యక్షా, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విజిలెన్స్, హౌసింగ్ బోర్డు అధికారులు వెళ్లి ఫిర్యాదులను స్వీకరించి బహిరంగ ప్రకటన చేసి గతంలో మీకు అన్యాయం జరిగిందా? ఎవరు, ఏ వ్యక్తి తీసుకున్నారు అంటే, కనీసం మన దగ్గర సమాచారం అన్నా ఉంటే వారిపై చర్యలన్నా తీసుకోవచ్చు. చర్యలు తీసుకోని సందర్భంలో భవిష్యత్తులో అలాంటి తప్పులు చేస్తే ప్రభుత్వం ఉంది, చట్టం ఉంది, మమ్మల్ని శిక్షిస్తారన్న భయంతో అయినా భవిష్యత్తులో ఇలాంటి అవినీతి అక్రమాలను ఎదుర్కొనడానికి దోహద పడుతుంది. చాలామంది హౌసింగ్ కార్పోరేషన్‌లో 20–30 సంవత్సరాల క్రిందట మేము అప్పులు తీసుకున్నామనే భావన ఉంది.

ఈరోజు అయితే ఒరిజినల్ డాక్యుమెంట్ లేకుండా కేవలం పొజిషన్ సర్టిఫికేట్, పట్టా కానీ జెరాక్స్ ఇస్తే ప్రభుత్వం నుండి గృహ నిర్మాణాలకు అనుమతి పొందుతున్నారు. కానీ గతంలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ పెట్టుకుని అసలు హౌసింగ్‌బోర్డుకు వెళితే మా దగ్గర రికార్డులు లేవు, ఏమి చేయాలో మాకు తెలియడం లేదు, మా పత్రాలు వెనుకకు వస్తాయనే ఒత్తిడి ప్రజాప్రతినిధుల మీద ఉంది. ప్రభుత్వం ఒక వేళ డబ్బు ఉన్నటువంటి వెయ్యి, రెండు వేల కోట్లు, పదివేల కోట్లు తీసుకున్న వాళ్లు ఈ దేశం నుండి ఇతర దేశాలకు పారిపోరియిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి వ్యక్తులకు, పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు కేంద్రప్రభుత్వం ఊరట కలిగిస్తుంది. కానీ మనం కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇందులో భాగస్వామ్యంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంలో భాగస్వామ్యంగా ఉండి ఊరట కలిగించేందుకు వన్‌టైం సెటిల్‌మెంట్‌కు మీరు అనుమతులు

ఇస్తే, ఆ ఇరవై వేలో ముప్పై వేలో కడితే రుణవిముక్తులు అయ్యి బయటకు వచ్చి భవిష్యత్తులో మరో రకంగా వారు బాగుపడటానికి ఉపయోగపడుతుంది. ఈ రెండు నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ः శివాజి గారు..

శ్రీ గౌతు శ్యాంసుందర శివాజి (పలాస)ः అధ్యక్షా, మంత్రి గారికి మీ ద్వారా నేను అడిగే విషయం, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత తొలి విచారణ జరిపి నాలుగు వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగిందని అప్పటి నివేదిక వచ్చింది. అందులో ప్రధానంగా సహచర శాసనసభ్యులు ప్రభాకర చౌదరి గారు చెప్పిన విధంగా, లబ్ధిదారులకు తెలియకుండా వారి పేర్లతోనే ఇళ్లు కట్టడం జరిగింది. అంటే డ్రా చేసుకున్నారు. క్షమించాలి... కట్టడాలు చేయకుండానే డ్రా చేసుకున్నారు. అయితే ఇప్పుడు అర్హులైన వారి పేర్లను సిఫార్స్ చేస్తున్నప్పుడు గతంలో మీకు ఇల్లు ఉంది, ఇల్లు కూడా తీసుకున్నారన్నది ఒకటి, ఆన్ లైన్ విధానంలో ఇల్లు ఉన్నందున ఇల్లు ఇవ్వలేకపోతున్నాం. ఈ సందర్భంగా మంత్రి గారికి మీ ద్వారా సూచించేది ఏమనగా ఆ విధంగా ఎవరైతే నిజంగా మాకు ఇవ్వలేదు అంటున్నారో వారికి గల, ప్రస్తుతం వారు ఉంటున్న ఇల్లు కానీ, కట్టుకున్న ఇల్లు కానీ పరిశీలించండి. అందులో కొంత మంది గుడిశలలో నివశిస్తున్నారు. అంటే వారికి ఏ విధమైన ఇల్లు లేదు. అటువంటి వారి విషయంలో ఒక ప్రక్రియ, ఒక ఆలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా ధన్యవాదాలు.

శ్రీ అశోక్ బెందాళం (ఇచ్ఛాపురం)ः ఈరోజు ఏదైతే అర్బన్ హౌసింగ్ ఇవ్వడం జరిగిందో ఇందులో బీఎల్పీ, ఏహెచ్పీలో కాని కొంత సబ్సిడీ అమౌంట్తోపాటు కొంత లోన్ పోర్షన్ కూడా ఉంది. లోన్ పోర్షన్ కోసం ముఖ్యంగా బ్యాంకులకు వెళుతున్నప్పుడు ప్లాన్ అడుగుతున్నారు. ప్లాన్ లేని కారణంగా లోన్ పొందలేని కారణంగా ఈరోజు అర్బన్ హౌసింగ్ స్కీమ్ పురోగతి చెందలేకపోతుంది. దీని విషయంలో ఏదైనా ఈ నిబంధనలను కొంత సరళీకృతం చేయవలసిన అవసరం ఉంది. సరళీకృతం చేస్తారని మీ ద్వారా మంత్రి వర్యుల వారికి అభ్యర్థిస్తూనే చాలా వరకు మేజర్ పంచాయితీలలో ప్రభుత్వ పోరంబోకు కాని, ఇంకేమైనా లేనప్పుడు జీ ప్లస్ టూ కట్ట కలిగితే చాలా మంది పేద వారికి న్యాయం చేసినట్లు అవుతుంది, పరిశీలించాల్సిందిగా తమద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः శ్రీనివాసరావు గారు..

శ్రీ పల్లా శ్రీనివాసరావు (గాజువాక)ః అధ్యక్షా గత ప్రభుత్వంలో అన్యాయం జరిగింది అనడానికి ఎటువంటి సందేహం లేదు. మా గాజువాకలో తలారివానిపాలెంలో దాదాపు 3200 ఇళ్లు కట్టడం జరిగింది. ఇప్పటికి 200 మంది మాత్రమే అందులో దిగారు. మిగిలినవి రద్దు చేయాలని చాలా సార్లు చెప్పాం. వాళ్లందరకూ ఇళ్లు ఉన్నాయి. కానీ అప్పట్లో వాళ్లకు అక్కడ ఇళ్లు అవసరం లేకున్నా అన్యాయంగా ఇళ్లు తీసుకున్నారు. మా నియోజకవర్గంలో ముప్పై వేలమంది ఇళ్లు కోరుతూ ధరఖాస్తులు చేసుకుని ఉన్నారు. వారిలో 18వేల మంది నేరుగా నా కార్యాలయానికి వచ్చి ధరఖాస్తులు ఇచ్చారు. అంటే ఇళ్లకు అంత డిమాండ్ ఉంది. దీనిపై చర్యలు తీసుకుంటే నిజమైన లబ్ధిదారునకు మనం న్యాయం చేయడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు..

శ్రీ కాలువ శ్రీనివాసులు ః ధన్యవాదాలు అధ్యక్షా, సభ్యులందరూ కూడా ఒక కామన్ పాయింట్.. గతంలో చాలా చోట్ల అవినీతి, అక్రమాలు జరిగాయి. అలాగే లబ్ధిదారులకు తెలియకుండా వారి పేర్లతో బిల్లులు చేసుకోవడం కాని, లేదా వాళ్లకు ఇల్లు ఇప్పించినట్లు చెప్పి సగం మాత్రమే ఇచ్చి.. ఇలా అనేకచోట్ల చాలా రకాల అక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకున్న మాట వాస్తవమే. అయితే అవినీతి కార్యక్రమాలను ఎంత పగడ్బందీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తారో మనం చూశాం. అవినీతిని ఎవరెస్ట్ శిఖరం ఎత్తుకు పెంచిన ఒక నాయకుడు ఈ రాష్ట్రంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి అనేకమంది ఐఏఎస్ అధికారులను, గౌరవ ప్రధమైన పారిశ్రామికవేత్తలను జైళ్లకు పంపించి కోర్టుల చుట్టూ తిప్పుతున్న సందర్భాలను మనం చూస్తున్నాం. కానీ ఇక్కడ కూడా అట్లాంటి పార్టీ కుటుంబ సభ్యులే మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఈ అవినీతి కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు కాబట్టి మేము ఈరోజు చర్యలు తీసుకోవాలంటే లబ్ధిదారులు ఎవరైతే ఇళ్లను నిర్మించుకోకుండానే వారి పేరుతో బిల్లులు డ్రా అయ్యాయో వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. అలాగే అక్కడున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంటే డ్వాక్రా సంఘాల మహిళలు, వాళ్లకు ఏమీ తెలియదు, కేవలం వాళ్లతో సంతకాలు చేపించి.. ఆ సంతకాలు దేనికోసం చేపించుకుంటున్నారో తెలియకుండా వాళ్ల సంతకాలను దుర్వినియోగం చేసి లక్షల రూపాయలు ఎక్కడికక్కడ స్వాహా చేసిన విషయం మీదృష్టికి తీసుకువస్తున్నాను అధ్యక్షా. అందువలన చర్యలు తీసుకోవాలంటే రికార్డుల్లో ముగ్గురే ముగ్గురు కనిపిస్తున్నారు అధ్యక్షా. ఒకరు ఎవరైతే ఇల్లు తీసుకోని లబ్ధిదారుడు, రెండు ఇందిరమ్మ కమిటీలో సభ్యురాలుగా ఉన్న డ్వాక్రాసంఘ సాధారణ మహిళ, మూడవది హౌసింగ్ అధికారులు. ఈ ముగ్గురిపై చర్య తీసుకోడానికి అవకాశం ఉంది తప్ప నిజంగా డబ్బులు తినేసిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సంతకాలు కానీ, రికార్డుల పరంగా వారిని ఎస్టాబ్లిష్ చేసిన అవకాశాలు చాలా తక్కువుగా ఉన్న సందర్భాలలోనే, కొన్నిచోట్ల అయితే వారి సంతకాలతో ఆధారాలు దొరికిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది.

10.20 AM

కానీ ఎక్కువ గ్రామాల్లో రికార్డు పరంగా దొరికేది ముగ్గురే, వీళ్లను శిక్షించడం అంత భావ్యం కాదు. కానీ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం గానీ, లేదా అవినీతిలో ఎంతో కొంత భాగస్వామ్యం ఉందని తేలిన సందర్భంలో శాఖాపరంగా హౌసింగ్ అధికారుల మీద చర్యలను తీసుకోవడం జరిగింది. ఈరోజు 2014 తర్వాత చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తారు కాబట్టి మేము మా స్థలంలో ఇంటిని నిర్మించుకుంటే మాకు ప్రభుత్వం సహాయం చేస్తుందనే ఒక నమ్మకంతో ఎవరైతే ఇళ్లను నిర్మించుకున్నారో వాళ్లకు సహాయం చేయమని ప్రజాప్రతినిధులు పదేపదే చేసిన విజ్ఞప్తుల మేరకు గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి వాటిని కూడా, గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాల్లాంటి వాటికి ఎక్కడా ఆస్కారం లేకుండా, ఒక సమగ్రమైన సర్వేని నిర్వహించి, గ్రామ గ్రామానా ఎక్కడైతే లబ్ధిదారులు మేము 2014 తర్వాత ఇళ్లను నిర్మించుకున్నామని చెబుతారో, అవన్నీ కూడా రికార్డు చేసి, వాటన్నింటినీ పరిశీలన చేయడానికి మండల స్థాయిలో మల్టీ డిసిప్లీనరీ టీమ్స్ అని, ఎంపిడిఓ, తహసిల్దార్, హౌసింగ్ ఏఇ వీళ్ల ఆధ్వర్యంలో మండల స్థాయిలో కమిటీలను వేసి, మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇట్లాంటివి 1,89,474 ఇళ్లను నిర్మించుకున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ జాబితాలన్నింటినీ ఆయా జిల్లా కలెక్టర్లకు పంపించాము. వాళ్ల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో ఈ రకమైన తనిఖీలను నిర్వహిస్తున్నాము. ఒక్కసారి ఆ జాబితా మాకు చేరిన తర్వాత, ఆ నిర్మితమైన ఇళ్లను జియో ట్యాగింగ్ చేసి, సక్రమమైనవే అని నిర్ధారించుకున్న తర్వాత, వాటికి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు కొంత – ఎంత అనేది ఇంకా నిర్ణయం చేయలేదు. అప్పట్లో రూ.70 వేలు యూనిట్ ధర ఉన్నది. ఎంత ఇవ్వాలనేది నిర్ణయించిన తర్వాత, ఆ మొత్తాన్ని వాళ్లకు చెల్లించడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే సందర్భంలో, కాలనీల్లో మౌలిక సదుపాయాల విషయంలో ముఖ్యమంత్రి గారు ఒకటే ఆదేశించారు. ఈ ఉపాధి హామీ నిధులను అనుసంధానించి, చంద్రన్న బాట ద్వారా సిమెంటు రోడ్లను ఏర్పాటు చేయడం గానీ, ఆట్లాగే మేము ఒక్కొక్క ఇంటికి రూ.20 వేలను ఇస్తున్నాం. దానిని కూడా కనీసం రూ.50 వేలకు పెంచమని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు

పరిశీలన చేస్తున్నారు. తప్పకుండా దాని విషయంలో త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవడం జరగుతుంది. ఇదే కాకుండా ఎక్కడైతే గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు అందుబాటులో లేవో అక్కడ సైతం బహుళ అంతస్తుల భవనాలు అంటే జీ ప్లస్ టు నిర్మాణాలకు అనుమతిని ఇవ్వాలని చాలా మంది ప్రజాప్రతినిధులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వాటిని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ప్రయోగాత్మకంగా కుప్పం నియోజకవర్గంలో ఈ రకమైన గృహ నిర్మాణకార్యక్రమాలకు త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాము. దానిని పరిగణనలోనికి తీసుకొని, ఆ అనుభవంతో రాష్ట్రంలో అవసరమైన చోట్ల ఈ బహుళ అంతస్తుల గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఇదే కాకుండా పట్టణాల్లో నిర్మించే బిఎల్‌సి గృహ నిర్మాణాలకు సంబంధించి, గతంలో ఒక అడ్డంకి ఉండేది. అంటే స్థలం తక్కువగా ఉండి ఇళ్లను నిర్మించుకోవాలంటే ఆయా పురపాలక సంఘాలు బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్‌కి చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. కానీ, ప్రభుత్వం ఈ బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ నుంచి బిఎల్‌సి ఇళ్ల నిర్మాణాలకు మినహాయింపును ఇచ్చింది. అయితే వాటికి బ్యాంకులోన్ తీసుకోవాలంటే బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ అవసరం. బ్యాంకులో కొంత నిబంధనలు ఉంటాయి. కానీ మొత్తం యూనిట్ ధర రూ.3,50,000 అయితే రూ.2,50,000 లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా సబ్సిడీ రూపంలో అందజేస్తున్నాయి. రూ.25,000 లబ్ధిదారుడి వాట కాగా, మిగిలిన రూ.75,000 బ్యాంకు ఋణం క్రింద తీసుకోవాల్సి ఉంటుంది. నేను చాలా గ్రామాల్లో, చాలా నియోజక వర్గాల్లో తిరిగినప్పుడు, పట్టణాల్లో చాలా మంది బ్యాంకు ఋణాలతో సంబంధం లేకుండానే వాళ్లే సొంతంగా ఇళ్లను నిర్మించుకుంటున్నారు. ఎక్కడైనా బ్యాంకు ఋణం కావాలంటే ఆ నిబంధనల ప్రకారం, బిల్డింగ్ ప్లాన్ ఇవ్వకూడదని లేదు గానీ, ఇవ్వకపోయినా లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకునే వెసులుబాటును ఇచ్చాము కాబట్టి, ఎవరైనా బ్యాంకు ఋణం కావాలి అనుకున్న వాళ్లు, ఆ నియమాల ప్రకారం వాటిని అనుసరించాల్సి ఉంటుంది. కాబట్టి ఈ బిఎల్‌సి నిర్మాణాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. గత అనుభవాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.3707 (37) కిరోసిన్ విక్రేతలకు ప్రత్యామ్నాయ ఉపాధి

శ్రీ పెన్మత్స విష్ణు కుమార్ రాజు–ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పౌర సరఫరాలు, ఆహార మరియు వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు కిరోసిన్‌ను పంపిణీ చేసే కిరోసిన్ విక్రయదారుల కుటుంబాలు, సదరు విక్రయదారులను తొలగించినందున వారు జీవనోపాధి లేకపోవడం వల్ల చాలా ఇబ్బందిపడుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ) వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ఉండేటట్లు చేయడానికి వీలుగా ప్రభుత్వ శాఖలలో వారికి ప్రత్యామ్నాయ ఉపాధి లేదా జీవలోపాధిని సమకూర్చే ఆవశ్యకత ఉందని ప్రభుత్వం గుర్తించిందా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోనున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పౌర సరఫరాలు, ఆహార మరియు వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు) గారి సమాధానం

అ) విక్రయదారులను ప్రభుత్వం తొలగించలేదు. అయితే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పిడిఎస్ కిరోసిన్ నెలవారీ కేటాయింపును 17,040 కిలో లీటర్ల నుండి 9,408 కిలో లీటర్లకు తగ్గించింది. 2017, అక్టోబరు నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పిడిఎస్ కిరోసిన్ కేటాయింపును పూర్తిగా నిలిపివేసింది.

ఆ) 19-02-2011 తేదీగల వినియోగదారు వ్యవహారాలు ఆహార మరియు పౌరసరఫరా (సిఎస్-1) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.4 ద్వారా జారీచేసిన ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం చౌకధరల దుకాణ డీలర్‌షిప్స్ నియామకంలో విక్రయదారులు/నామినేట్ చేసిన రిటైలర్లకు ప్రాధాన్యత ఇవ్వడమవుతుంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : అధ్యక్షా, ఈ సమస్య గురించి సుమారు సంవత్సరంనర నుంచి గౌరవ మంత్రి గారి దృష్టికి చాలాసార్లు తీసుకురావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి డీటెయిల్డ్‌గా చెప్పాలనే ఉద్దేశం. మా విశాఖపట్నంలో విశాఖ నగర కిరోసిన్ హాకర్స్ సంక్షేమ సంఘం ఉంది. మొత్తం ఆంధ్ర రాష్ట్రం తరపున ఒక కిరోసిన్ హాకర్స్ సమస్యను మా దృష్టికి తీసుకురావడం జరిగింది. వాళ్లకు ఇంతకు ముందు కంబైన్డ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు 35 సంవత్సరాల నుంచి కిరోసిన్ హాకర్స్ జీవనోపాధిని పొందుతున్నారు. 2000 సంవత్సరం తర్వాత, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత జూలై 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో కిరోసిన్ పంపిణీని కొంత నిలిపివేయడం వలన ఈ కిరోసిన్ హాకర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇది వరకు పూర్వపరాలను చూస్తే 1969 నుంచి 1979 వరకు కిరోసిన్ సరఫరా అనేది హోల్‌సేల్ డీలర్ల ద్వారా తెచ్చుకొని ప్రైవేటుగా అమ్ముకొని వారు జీవనోపాధిని గడిపేవారు. కానీ 1979 నుంచి 1982 వరకు ఈ కిరోసిన్‌ని ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా అర్బన్ ఏరియాస్‌లో తోపుడు బండ్లతో కిరోసిన్ హాకర్సు కిరోసిన్‌ని పంపిణీ చేసే వాళ్లు. 1982వ సంత్సరంలో ఈ కిరోసిన్ పంపిణీని రేషన్ డిపోల ద్వారానే చేద్దామని ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఒక జీవోను కూడా జారీ చేయడం జరిగింది. జీఓఆర్‌టి నెం.419, తేది.19.03.1983. దాని ప్రకారం కిరోసిన్ హాకర్స్ రెగ్యులర్ నామినేటెడ్ రిటెయిలర్స్‌గా కన్‌వర్ట్ చేయడం జరిగింది. అప్పటి నుంచి వాళ్లకు కూడా ప్రభుత్వం లైసెన్స్‌ని ఇవ్వడం జరిగింది. వాళ్లే అమ్మాలి ఇక వేరే వాళ్లు అమ్మడానికి అవకాశం లేదు. తర్వాత ఈ రాష్ట్రంలో విశాఖపట్నం, విజయనగరం, కృష్ణా, గుంటూరు, ఇటువంటి అర్బన్ ఏరియాస్‌లో జీవిస్తున్న ఈ కిరోసిన్ హాకర్సు, ఎప్పుడైతే కిరోసిన్ ఆగిపోయిందో అప్పటి నుంచి ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లు ఎంతో కాలం నుంచి జీవనోపాదిని దీని మీదనే గడుపుతున్నప్పుడు సడెన్‌గా ప్రభుత్వాలు వారిని కిరోసిన్ హాకర్స్ వ్యవస్థ నుంచి తప్పించినప్పుడు వాళ్లు చేసిన తప్పేమి లేదు. సడెన్‌గా వారికి జీవనోపాది పోయింది. ఇప్పుడు వాళ్లు అడుగుతున్నదేమంటే, ఎక్కడో ఒక చోట మాకు ఏదో విధంగా ఉపాధిని కల్పించండి. లేకపోతే ఏదైనా కొంత పెన్షన్ అయినా ఇవ్వండని వాళ్లు చాలాసార్లు కోరడం జరిగింది. మన ఆంధ్ర రాష్ట్రంలోని 13 జిల్లాల్లో చూస్తే ఇప్పటి వరకు సుమారు 2600 మంది రిజిష్టర్డ్ కిరోసిన్ హాకర్స్ ఉన్నారు. దాంట్లో మా నియోజకవర్గంలోనే 34వ వార్డులో సుమారు 600 మంది కిరోసిన్ హాకర్స్ ఉన్నారు.

10.30 AM

దీని మీద ప్రభుత్వం తప్పనిసరిగా వాళ్లకు ఏదో ఒక విధంగా ఎక్కడో మన చంద్రన్న విలేజి మాల్స్‌లో గానీ, లేకపోతే జి.వి.ఎం.సి.లో గానీ, మునిసిపల్ కార్పొరేషన్‌లో గానీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో గానీ

ఏదోరకంగా వాళ్లకు జీవనోపాధి కల్పించవల్సిన అవసరముంది. ఒకవేళ అట్లా వీలుకాకపోతే, మన రాష్ట్రంలో కొన్ని లక్షల మందికి ప్రభుత్వం వివిధ రకాల పెన్షన్లను ఇవ్వడం జరుగుతోంది. ఆ రకంగా కిరోసిన్ హాకర్స్‌కు కూడా రూ.1000/- లు గానీ, రూ.1,500/- లు గానీ పెన్షన్ సౌకర్యం కల్పించి వాళ్లను కాపాడవల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఎందుకంటే, వాళ్ల వాయిస్ ఇప్పుడు ఎక్కువ అయిన మూలాన వాళ్లకు మరోచోట ఉద్యోగం వచ్చే పరిస్థితి లేదు. కాబట్టి వాళ్ల సమస్యను పరిష్కరించవల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. వినయపూర్వకంగా నేను ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. తప్పనిసరిగా కిరోసిన్ హకర్స్‌కు మీ ద్వారా ప్రభుత్వం ఒక భరోసా కల్పించవల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన విషయాలు ఏవైతే ఉన్నాయో, కిరోసిన్ హకర్స్ ఎవరైతే 2,263 మంది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. వాళ్లందరిని కూడా చౌకధరల దుకాణ డీలర్లుగా నియమించేటటువంటి అంశంలో ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా కూడా ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈరోజున H.P.C.L. వాళ్లు white kerosene dealers నియామకం కొరకు కూడా నోటిఫికేషన్ ఇవ్వడం కూడా జరిగింది. హాకర్స్‌కు ప్రయారిటీ ఇవ్వడం కూడా జరుగుతుంది. హాకర్స్‌కు ఇదొక మంచి అవకాశంగా ఉంది. అదే విధంగా మిగతా కంపెనీలను కూడా ప్రభుత్వపరంగా ఆదేశాలిచ్చి సత్వరమే మిగతా కంపెనీల ద్వారా కూడా నోటిఫికేషన్స్ ఇచ్చే ఏర్పాటును కూడా ప్రభుత్వం చేస్తోంది. వీటిల్లో priority Kerosene hawkers కు ఇవ్వడం కూడా జరుగుతుంది. అదే విధంగా చంద్రన్న విలేజి మాల్స్ నందు కూడా ప్రయారిటీ ఇవ్వమని గౌరవ సభ్యులు కోరుతున్నారు. వారెవరు ముందుకు వచ్చినా చంద్రన్న విలేజి మాల్స్ నందు తప్పకుండా ఇచ్చే ఏర్పాటు చేయడానికి ఎటువంటి అభ్యంతరం ప్రభుత్వానికి లేదు.

రెండవది పెన్షన్ ఎలిజిబుల్ ఉన్న వాళ్లకు పెన్షన్ ఇచ్చే ఏర్పాటును కూడా ప్రభుత్వం చేస్తుంది. అందులో కూడా ఎటువంటి ఇబ్బంది, అభ్యంతరం ప్రభుత్వానికి లేదు. కాబట్టి పెన్షన్ అర్హత ఉన్నవాళ్లకు పెన్షన్ ఇవ్వడం, ఏవైతే ఆయిల్ కంపెనీలున్నాయో, H.P.C.L. ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది. మిగతా ఆయిల్ కంపెనీలతో కూడా సత్వరమే నోటిఫికేషన్ ఇప్పించి కిరోసిన్ హాకర్స్‌కు ప్రయారిటీ ఇప్పిస్తాం. చంద్రన్న విలేజి మాల్స్ నందు కూడా వాళ్లకు ప్రయారిటీ ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ఈ

ప్రభుత్వం వీలైనంతవరకు ఈ 2,263 మందిని accommodate చేసేందుకు ప్రభుత్వం తరఫునుంచి కూడా ఆదేశాలివ్వడం జరుగుతుంది.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: చెప్పండి.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, పెన్షన్ అర్హత క్రింద, రాష్ట్ర ప్రభుత్వం 65 సంవత్సరాలు దాటిన వెంటనే అర్హులైన వాళ్లకు పెన్షన్ ఇస్తోంది. పెన్షన్ అర్హత ఉంటే పెన్షన్ ఇస్తామని గౌరవ మంత్రి వర్యులు చెప్పారు. కానీ, వాళ్ల వయస్సు 65 సంవత్సరాల కంటే తక్కువగా ఉంటే, వాళ్లకు పెన్షన్ వచ్చే అవకాశం లేదు. ప్రస్తుతం ఉన్న జి.వో. ప్రకారం వాళ్లకు అర్హత లేదు. మత్స్యకారులకు 50 సంవత్సరాలు దాటిన తరువాత పెన్షన్ వస్తుందనే అంశంలో ఒక జి.వో. తొందర్లోనే ప్రభుత్వం జారీ చేస్తుందనే విషయాన్ని మేం విన్నాం.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా వీళ్లకు కూడా irrespective of the age, వాళ్లకు అర్హత ఉంది కాబట్టి ఎక్కడో ఒకచోట ముందు వాళ్లకు ఉపాధి కల్పించండి. వాళ్లు సొంతంగా విలేజి మాల్స్ నడుపుకోవడానికి అవకాశం లేదు. తక్కువ మంది ఉన్నారు కాబట్టి 2,263 మంది అంటే ప్రభుత్వానికి పెద్ద ఇష్యూనే కాదు. కాబట్టి అర్హత లేనప్పటికి కూడా 65 సంవత్సరాల వయస్సు నిండనటువంటికి కూడా దయచేసి ప్రభుత్వం ఏదో ఒక విధంగా వాళ్లను ఆదుకోవాల్సిన అవసరముంది.

MR SPEAKER: Any thing you want to say?

శ్రీ పత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ఇప్పుడు వైట్ కిరోసిన్ లైసెన్స్ ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఆ అంశాన్ని పరిశీలించడం జరుగుతోంది. పెన్షన్ కంటే ఎక్కువ ఆదాయం వచ్చే మార్గాలను కూడా వాళ్ల విషయంలో ప్రభుత్వం అన్వేషించి వాళ్లను accommodate చేస్తుంది. గౌరవ సభ్యులు చెప్పినటువంటి అంశాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, సత్వరమే వెరిఫై చేస్తుంది.

MR.SPEAKER: Now, Short Notice Questions, Question No.215 (40-A) postponed, Question No. 227 (40 B) Dy. Chief Minister for Revenue .

స్వల్ప వ్యవధి ప్రశ్న నంబర్: 227 (40-B) **బి. ఫాం పట్టాల జారీ**

సర్వశ్రీ

బొండా ఉమామహేశ్వరరావు,
గొట్టిపాటి రవికుమార్,
పోతుల రామారావు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విజయవాడ నగరంలో చాలా సంవత్సరాల క్రితం జారీ చేసినట్టి డి.ఫార్మ్ పట్టాల (ఇంటి స్థలం పట్టాలు) విషయంలో పలు లావాదేవీలు జరిగాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ప్రస్తుత స్వాధీనదారుకు పట్టాను జారీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారి సమాధానం:

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి: స్పీకర్ సార్,

అ) ప్రశ్నకు సమాధానం అవునండి.

ఆ) ప్రశ్నకు సమాధానం విజయవాడ పట్టణంలో కొనుగోలు దారుల పేరిట అసైన్డ్ పట్టాల క్రమబద్ధీకరణ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

***

మిస్టర్ స్పీకర్: బొండా ఉమమహేశ్వరరావు గారూ.....

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈరాష్ట్రంలో 2014వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదవాళ్లకు ఇండ్లు

కట్టించడం గానీ, అలాగే ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్నటువంటి వాళ్లకు ఉదారంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ జి.వొ. ద్వారా పట్టాలు కూడా ఇవ్వమని చెప్పి ఆదేశాలిచ్చారు. 388 నంబర్ జి.వొ.ను ప్రభుత్వం జారీ చేసింది. దానికి ముందు జి.వొ. 296 ను ప్రభుత్వం జారీ చేసింది. గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు గానీ, దానికి ముందు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎంతో మంది నిరుపేదలకు ఇండ్లు కట్టించి ఇచ్చారు. అట్లాగే డి.ఫార్మ్ పట్టాలిచ్చారు. అట్లాగే జి ప్లస్ త్రి అపార్ట్‌మెంట్స్ కూడా కట్టించి ఇచ్చారు. కానీ, పేదవాళ్లు తమ సొంత అవసరాలకు గానీ, వాళ్ల పిల్లల పెళ్లిళ్లకనో లేదంటే వైద్యానికనో అనేక రకాలుగా కొంత మంది వేరే వాళ్లకు ఇచ్చేశారు. అంటే, మార్చుకున్నారు. వేరే వారి పేరున ఇచ్చిన పట్టాను అమ్ముకున్నారు. అలాగే, ఇచ్చిన ఆ డి.ఫార్మ్ పట్టాలుగా ఉన్నవాటిలో కూడా ఇండ్లు నిర్మించుకుని సొంత స్థలాల్లో వాళ్లు కూడా వేరే వాళ్లకు ఇచ్చారు. ఇప్పుడిక్కడ ఇంపార్టెంట్ ఇష్యూ ఏమిటంటే, రెగ్యులరైజేషన్ అనేది ప్రభుత్వం ఇవాళ చేయవల్సినటువంటి అవసరముంది. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో కూడా పెట్టాం. వారితో పాటు సంబంధిత శాఖ మంత్రి గారు కూడా స్పందించి అందు నిమిత్తం సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. కాకపోతే అక్కడ ఇంప్లిమెంటేషన్ ప్రాబులమ్ ఏమి వస్తుందంటే, జి.ఒ. 388 ఏమి చెబుతుందంటే, 100 చదరపు గజాల లోపు స్థలం ఉన్న వాళ్లకు ఉచితంగా పట్టాలివ్వమని ఆ జి.ఒ. చెబుతోంది. అదే జి.ఒ. 296 ఏమి చెబుతుందంటే, పేర్లు మార్చుకోవడానికి కూడా అవకాశం ఉంది. కొన్ని చోట్ల అంటే విశాఖపట్టణం లాంటి అర్బన్ ఏరియాస్‌లో 296 జి.ఒ. ద్వారా పాత డి. ఫార్మ్ పట్టాలున్న వాళ్లకు పేర్లు మార్చారు. కానీ, ఒకే జి.ఒ. రాష్ట్రం మొత్తం అమలులో ఉన్నప్పుడు కొన్ని చోట్ల ఆ జి.ఒ.ల ద్వారా రెగ్యులరైజేషన్ చేస్తున్నారు. కొన్ని చోట్లనేమో రెగ్యులరైజేషన్ అనేటప్పటికి అర్బన్ ఏరియాల్లో కార్పొరేషన్ మా పరిధిలోకి రాదని అంటున్నారు. అట్లాగే రెవెన్యూది రెవెన్యూ ల్యాండ్స్, అలాగే, మిగతా డిపార్ట్‌మెంట్ ల్యాండ్స్ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ గానీ, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ గానీ, వాళ్లు మావి కాబట్టి మేం చేయమని చెప్పే పరిస్థితి కనబడుతోంది. అసలు ఈ 296 జి.ఒ. గానీ, 388 జి.ఒ. గానీ రెండు జి.ఒ. లను కూడా పేదవర్గాల వారికి ప్రభుత్వం జారీ చేసింది. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వాళ్లకు కంప్లీట్‌గా హక్కు కల్పించడం కోసం ఇచ్చినటువంటి జి.ఒ. లు. గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చాలా మందికి, లక్షల మందికి ఆరోజుల్లో పట్టాలిచ్చారు. ఇండ్లు నిర్మించి ఇచ్చారు. దాంట్లో చాలా వరకు ఇప్పుడు ఆ ఇండ్లు, పేర్లు మారిపోయాయి. ఆ ఇండ్లను వేరే వాళ్లకు ఇచ్చుకున్నారు. ఈ కారణంతో ఇవాళ ఉన్నటువంటి వాళ్లు ఆరోజుల్లో రూ.28 వేలో, రూ.30 వేలో బ్యాంకుల నుండి అప్పు క్రింద రుణం తీసుకుని ఇండ్లను కొంత మంది నిర్మించుకున్నారు. ఇండ్లు

కట్టుకున్న తరువాత వాళ్ల అవసరాల నిమిత్తం ఆ ఇండ్లను వేరే వాళ్ల పేరున అమ్మారు. అమ్మినవాళ్లేమో ఇప్పుడు ఎక్కడో ఉంటున్నారు. సొంతంగా కొనుక్కున్నవాళ్లేమో ఆ ఇండ్లలో ఉంటున్నారు. కానీ, ఆ డాక్యుమెంటేషన్ మాత్రం వాళ్లకు రావట్లేదు. బ్యాంకు లోను వీళ్లెళ్లి తీర్చుకున్నా..... ఇళ్లు కొనుక్కున్న వాళ్లే బ్యాంకు రుణం తీర్చుకున్నా, అలాగే ప్రభుత్వానికి కట్టాల్సిన nominal amount వీళ్లే కట్టినా ఆ పట్టాలు మారడంలేదు, ఆ హౌసెస్‌కూడా వాళ్ల పేరున రాకపోవడం వల్ల ఫీల్డ్ లెవెల్‌లో చాలా ప్రాబ్లమ్ ఉంది. యాక్చువల్‌గా గ్రౌండ్ లెవెల్‌లో ఆ విషయంలో nuisance cases కూడా ఒకరిపై మరొకరు పెట్టుకుంటున్నారు. వీళ్లు ఆ డబ్బులకు మాకు ఇంటిని అమ్మేశారు కాబట్టి మీరు కాగితాలపై సంతకాలు పెట్టండంటే, సంతకం పెట్టడం లేదు. దీని మీద రెగ్యులరైజేషన్ ముఖ్యంగా డి.ఫార్మ్ పట్టాలకు అలాగే జి.ఒ. 388 అలాగే జి.ఒ. 296 ద్వారా ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ.ల ప్రకారం ఇచ్చిన పట్టాలకు ఇంప్లిమెంట్ చేస్తూ, గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లన్నింటికి ఇప్పుడెవరైతే present possession లో ఉంటున్నారో, వాళ్లకు హక్కు కల్పించవల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం అది చాలా పెద్ద ప్రాబ్లమ్‌గా ఉంది. కొన్ని వేల, లక్షల ఇండ్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆ కోవలో ఉన్నాయి. Particularగా నా నియోజకవర్గమైన విజయవాడ నగరం నందైతే చాలా మంది ఈ ఇష్యూస్‌లో పోలీస్ స్టేషన్స్ గడప తొక్కుతున్నారు. మరి విశాఖపట్టణంలో, విజయనగరంలో జి.వొ. 296 ద్వారా రెగ్యులరైజేషన్ చేసినటువంటిది విజయవాడ నగరం నందు ఎందుకు చేయడంలేదో నాకు అర్థం కావడం లేదు. అలాగే గుంటూరు వంటి చోట్ల కూడా రెగ్యులరైజేషన్ చేయడం లేదని కొంత మంది సోదర మిత్రులు అంటున్నారు. కాబట్టి, దీని మీద పూర్తి స్థాయిలో ప్రభుత్వం Group of Ministersతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి గారు, మంత్రివర్యులు, శ్రీ యనమల రామకృష్ణుడు గారు, శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు మరియు డా. పి. నారాయణ గారు ఆ కమిటీలో ఉన్నారు. ఒకసారి ఆ కమిటీ కూడా సదరు అంశంపై కూలంకషంగా చర్చించాల్సిన అవసరముంది. ఎందుకంటే, ఇప్పటికే నాలుగు సంవత్సరాల కాలం గడిచిపోయింది. ఇవాళ ప్రభుత్వానికి financial burden లేనటువంటి ఇష్యూ కాబట్టి వెంటనే Group of Ministers దీనిపైన ఒక నిర్ణయం తీసుకుని State wide గా ఒకే పాలసీని కనుక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో ఇంప్లిమెంట్ చేస్తే చాలా మంది పేదవాళ్లకు, వాళ్లకు సొంత ఇల్లు అనేది కల కాబట్టి ఆ కల నెరవేరుతుంది. వాళ్లు ఉంటున్నటువంటి present possession లో ఉన్నటువంటి ఇళ్లకు గానూ వాళ్లకు హక్కు కల్పిస్తే వాళ్లు మనశ్శాంతిగా వాళ్ల ఇళ్లలో పడుకుంటారు. తమరి ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులను దీని మీద సత్వరమే చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

10.40 AM

మిస్టర్ స్పీకర్: ఉప ముఖ్యమంత్రి గారు...

శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి (పత్తికొండ): అధ్యక్షా, విజయవాడ నగరంలో వివిధ ప్రభుత్వ భూములు, కేంద్రప్రభుత్వ భూములు మరియు ప్రయివేటు భూములు గుర్తింపబడ్డాయి. 40,358 ఆక్రమణల క్రమబద్ధీకరణ విషయమై కృష్ణాజిల్లా కలెక్టరు పంపిన ప్రతిపాదనలు రాష్ట్రమంత్రిమండలి పరిశీలన చేసి ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడం కోసం వారు చెప్పినట్లు గ్రూప్ ఆఫ్ మినిస్టర్లను (జి.ఓ.ఎమ్.) కూడా నియమించడం జరిగింది. ఈ జి.ఓ.ఎమ్. ఈ వారంలోనే సమావేశమై విజయవాడ నగరంలో నిజంగా ఆక్రమిత ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ మరియు అసైన్డ్ భూములను చట్టవిరుద్ధంగా కొనుగోలు చేసినవారి విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమరిద్వారా నేను సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారూ...

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు విశాఖపట్నంలో సుమారు 35 వేల మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అక్కడ రెండు విడతలలో పట్టాల పంపిణీ చేయడం వల్ల ప్రజలంతా చాలా సంతోషపడ్డారు. 100 గజాల లోపు స్థలం ఉన్న వారందరికీ పట్టాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది. 100 గజాలు పైన ఉంటే, జి.ఓ. నెం. 388 ప్రకారం కొంత నగదును కట్టాలని చెప్పడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, ఎవరైతే ప్రభుత్వ భూములను ఆక్యుపై చేసుకున్నారో వారందరికీ రెగ్యులరైజేషన్ జరిగింది. కానీ, కొంతమంది అధికారికంగా, డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రం సడన్‌గా ప్రభుత్వ భూమి అని చెప్పడం వల్ల ఇబ్బంది అవుతోంది. 35వ వార్డులో సంతోష్‌నగర్ కాలనీ అనే ఒక కాలనీ ఉంది. ఆ కాలనీలో కేవలం 2 ఎకరాల 21 సెంట్లు భూమి మాత్రమే ఈ ఇష్యూలో ఉంది. కానీ, ఆ కాలనీలో సుమారు 200 కుటుంబాలు ఉన్నాయి. 1995 సంవత్సరం మరియు అంతకు ముందునుంచి వారికి రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయి. వాళ్లు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుని ఇళ్లను కూడా ఆ కాలనీలో నిర్మించుకున్నారు. వారిలో నేవల్ డాక్‌యార్డు మరియు పోర్టుట్రస్ట్‌లో పనిచేసే చిరుద్యోగులు చాలామంది ఉన్నారు. సమస్య ఎలా వచ్చిందంటే, సర్వే నెం. 1/7/ఎ, దొండపర్తి రెవెన్యూ కార్యాలయంలో మొత్తం 4.58 ఎకరాల భూమి ప్రయివేటు భూమి అని చెప్పి 1964 సంవత్సరం నుంచి ఉంది. 1964 సంవత్సరంలో ఆ భూములలో నుంచి కొంత భూమిని జాతీయ రహదారి గురించి భూసేకరణ చేసి వారికి నష్టపరిహారం చెల్లించడం జరిగింది. చివరకు ఆ భూమిలో మిగిలింది కేవలం 2 ఎకరాల 21 సెంట్లు భూమి మాత్రమే ఉంది. మొత్తం 150 నుంచి 200 కుటుంబాలు అక్కడ నివసిస్తున్నారు. అందరికీ కూడా 100 గజాల నుంచి

200 గజాల భూమి అక్కడ ఉంది. దీనిలో ఉన్న సమస్య ఏమిటంటే, రెండు, మూడుసార్లు కూడా రిజిస్ట్రేషన్లు అయ్యాయి. మునిసిపల్ కార్పోరేషన్ అధికారులు ప్లాన్ అప్రూవల్ కూడా ఇవ్వడం జరిగింది. ఇంటిపన్నులు, కరెంటు బిల్లులు కూడా చేస్తున్నారు. 1970 సంవత్సరం నుంచి 2002 సంవత్సరం వరకూ ఎటువంటి ఇబ్బందులు లేవు. 38 సంవత్సరాల తర్వాత 2002వ సంవత్సరంలో ఆ భూములను 22 ఎ/1 లిస్టులో పెట్టడం జరిగింది. 38 సంవత్సరాల తర్వాత మొత్తం రిజిస్ట్రేషన్లు ఆగిపోయి వీరు నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు కొన్ని స్పెసిఫిక్ ఇష్యూలు తీసుకుంటున్నారు కానీ, ఇటువంటి ఇష్యూలు తీసుకోవడం లేదు.

అధక్షా, విశాఖపట్నం 35వ వార్డులోని సంతోష్‌నగర్ కాలనీ సమస్యను పరిష్కరించాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. పట్టాభిరెడ్డి గార్డెన్స్ సమస్య కూడా ఇదే రకమైన విధంగా ఉంది. ఈ రెండు సమస్యలను గ్రూప్ ఆఫ్ మినిస్టర్ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని నేను తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఉప ముఖ్యమంత్రి గారూ...

శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి: అధ్యక్షా, విశాఖపట్నంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఇళ్లను నిర్మించుకున్న వారిలో దాదాపు 100 గజాలలోపు ఉన్న వారందరికీ క్రమబద్ధీకరించడం కోసం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గాజువాక ప్రాంతంలోని 35,186 మందికి రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందని నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను. ఇంకా కొంతమంది అప్పీలు చేసిన వారికి కూడా Prohibition of Transfers (POT) చట్టంతో సంబంధం లేకుండా రెగ్యులరైజేషన్ చేసేటట్లు ఏర్పాటుచేయడం జరిగింది.

సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన విషయం, విశాఖపట్నంలోని సంతోష్‌నగర్ కాలనీ, పట్టాభిరెడ్డి గార్డెన్స్ సమస్యలపై వారు రిప్రజెంటేషన్లు ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామని నేను తమరిద్వారా వారికి తెలియజేస్తున్నాను.

CALLING ATTENTION

MR. SPEAKER: Now, Calling Attention Under Rule 74, Minister for Civil Supplies will make a Statement by Sri. Prattipati Pulla Rao.

STATEMENT BY MINISTER FOR CIVIL SUPPLIES

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా,

"రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో ఇ-పోస్ యంత్రాల వల్ల సమస్యలు" అనే అంశంపై శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్, ఎం.ఎల్.ఏ. గారు 74వ నియమం క్రింద ఇచ్చిన 38వ నోటీసుకు ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు చేయు వివరణ.

ప్రజా పంపిణీ వ్యవస్థ క్రింద నిత్యావసర సరుకుల పంపిణీ :

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని బిపిఎల్ కార్డుదారులందరికి బియ్యం, గోధుమ, చక్కెర, కందిపప్పు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నది. అంతేగాక, ప్రభుత్వం తన సొంత అదనపు భర్చును భరిస్తూ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన పరిమాణాలకంటే అధికంగా పంపిణీ చేస్తున్నది. ప్రభుత్వం త్వరలో మినపపప్పు, పెసరపప్పు మరియు ఎండుమిర్చి కార్డుదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.

ప్రస్తుతం సరుకు, పరిమాణాలు, చివరి వినియోగదారుని ధరలను తెలియజేసే పట్టికను దిగువున ఇవ్వడమైనది :

క్రమ సంఖ్య	సరుకు	వర్గం	కార్డుకు పంపిణీ పరిమాణం	చివరి వినియోగదారు కిలో రేటు
1.	బియ్యం	ప్రాధాన్యత కుటుంబం/ తెల్ల కార్డుదారు	ఒక్కొక్కరికి 5 కిలోలు	రూ. 1.00
		అంత్యోదయ అన్న యోజన	35 కిలోలు	రూ.1.00
		అన్నపూర్ణ	10 కిలోలు	ఉచితం
2.	పంచదార	ఎఎవై కార్డుదారులు ఎఎన్‌పి మరియు డబ్ల్యుఎపి/పిహెచ్‌హెచ్	1 కిలో అర కిలో	కిలోకి రూ. 13.50 రూ. 10.00
3.	గోధుమ పిండి	బిపిఎల్ కార్డుదారులు	1 కిలో	రూ.16.50
4.	కందిపప్పు	బిపిఎల్ కుటుంబాలు అన్నింటికి	1 కిలో	రూ. 40
5.	రాగి	అనంతపురము, చిత్తూరు జిల్లాలలో బిపిఎల్ కార్డుదార్లు	3 కిలోల వరకు (బియ్యం బదులుగా)	రూ.1.00

* ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమం క్రింద టమాటా, ఉల్లిపాయలు, ఇతర ఉత్పత్తులను సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పద్దు క్రింద నిధులను కూడా కేటాయించింది.

ఇ-పోస్ మిషన్లు ద్వారా సరుకులు పంపిణీ :

2015, ఏప్రిల్ లో యుఐడిఏఐ ఆన్‌లైన్ ప్రమాణీకరణను ఉపయోగిస్తూ ఇ-పోస్ యంత్రాల ద్వారా చౌక ధరల దుకాణాలలో సరుకుల పంపిణీని ప్రారంభించడమయింది. ఇ-పోస్ యంత్రాల ద్వారా సరుకుల పంపిణీలో ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

* సేల్-కం-వేయింగ్ మిషన్‌లు ఈ పాయింట్ ద్వారా సరైన బరువుపై మరియు కుటుంబ సభ్యులు బయోమెట్రిక్ ధృవీకరణ (వేలి ముద్రలు) ద్వారా చేయడం చౌక ధరల దుకాణాల ద్వారా కార్డు హోల్డర్లకు సరుకులు పంపిణీ చేయడం.

* ఇ-పోస్ మిషన్‌పై కార్డు హోల్డర్ కుటుంబ సభ్యులు ఏవరైనా వేలిముద్ర ఇచ్చిన తరువాత బియ్యం తీసుకోవచ్చు.

* ప్రతి లావాదేవి పూర్తి అయిన తరువాత, ఛార్జి చేసిన రేట్లు మొదలగు వాటిపై ఎప్పటికప్పుడు నిజమైన వ్యక్తిగత కార్డుదారులు, స్టాక్ లభ్యత నాణ్యమైన పంపిణీ చౌక ధరల దుకాణంలో నిల్వల ఆన్‌లైన్ పర్యవేక్షణ ఉంటుంది.

* ఆన్‌లైన్ పద్ధతి ద్వారా బయోమెట్రిక్ ప్రమాణంపై పంపిణీ చేయడంవల్ల నిల్వ మళ్లింపు అవకాశాన్ని అరికట్టడమవుతుంది. ఫలితంగా, సరుకు తద్వారా సబ్సిడీ ఆదా అవుతుంది.

నిత్యావసర సరుకులు పంపిణీ కోసం కార్డుదారుడు లేదా తన కుటుంబ సభ్యుడు ధృవీకరించడానికి నిర్ధిష్ట పరిచిన విధానం ఈ క్రింది విధంగా ఉంది.

* ఉత్తమ వేలిముద్ర గుర్తింపును (బిఎఫ్‌డి) మరియు ధృవీకరణ ప్రక్రియ కోసం ఇ-పోస్ డివైజ్‌లో రేషన్ కార్డులోనే కుటుంబ సభ్యులందరి 10 వేళ్ళు అన్ని వేలి ముద్రలు తీసుకొని భద్రపరచడం. ఇది ప్రమాణీకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తుంది.

* బయోమెట్రిక్ ధృవీకరణ నిరంతర విఫలమైన సందర్భంలో నిత్యావసర సరుకులు పంపిణీ కోసం కార్డు హోల్డరు ఐరిస్ ప్రమాణీకరణ తీసుకోవడం అవుతుంది.

* బయోమెట్రిక్ మరియు ఐరిస్ ప్రమాణీకరణ రెండు విఫలమైన సందర్భంలో సంబంధిత విఆర్ఓ ధృవీకరణతో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అవుతుంది.

* 1.22 కోట్ల వ్యవహారాలకుగాను వృద్ధులు, దివ్యాంగులు, కుష్టు రోగులు మొదలగు కార్డుదారుల విషయంలో ప్రతినెలా 40,000 నుండి 50,000 బయోమెట్రిక్ ధృవీకరణ వైఫల్యాలు సంభవిస్తున్నాయి. ఇది 0.004 శాతం మాత్రమే.

* ఈ కేసులలో విఆర్ఓ ధృవీకరణ ద్వారా కార్డు హోల్డర్లకు సరుకులు పంపిణీ చేయడం అవుతుంది. ఏ సందర్భంలోనూ కార్డుదారు నిత్యావసర సరుకులు పంపిణీ తిరస్కరించుట లేదు.

* కార్డు హోల్డరు నుండి నామినీ ఆథరైజేషన్ తీసుకోవడం ద్వారా పైన పేర్కొన్న కార్డుదారులకు సరుకులు ప్రత్యేక పంపిణీకి భారత ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది.

* వృద్ధులు మరియు దివ్యాంగుల విషయంలో ఎవరేని ఒంటరి, కదలలేని వారికి విఆర్ఓ ద్వారా డోర్ డెలివరి పంపిణీ చేయడం అవుతుంది.

ఎఫ్.పి. దుకాణాల పోర్టబిలిటి

* 2015, మేలో రాష్ట్రంలో ఎఫ్.పి. దుకాణాల పోర్టబిలిటి వ్యవస్థను కూడా ప్రవేశ పెట్టడమయింది.

* ఈ ఎఫ్.పి. దుకాణ పోర్టబిలిటి వ్యవస్థతో నిర్ధిష్ట ఇ-పోస్ ఎనేబుల్డ్ ఎఫ్.పి. షాపు డైనమిక్ కీ రిజిష్టరులో తన రేషన్ కార్డు నెంబరు ఉండడంతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని ఏదేని ఇ-పోస్ ఎనేబుల్డ్ ఎఫ్.పి. షాపు నుండి రేషన్ కార్డుదారు నిత్యావసర సరుకులను తీసుకోవచ్చును.

* నిత్యావసర సరుకుల పంపిణీలో ఎఫ్.పి. దుకాణం డీలర్లు బాధ్యత మరియు జవాబుదారీ తనం ఈ వ్యవస్థలో పెరుగుతుంది. నిత్యావసర సరుకులు కార్డుదారులు స్వేచ్ఛగా తీసుకోవచ్చు.

* నిర్ధిష్ట ఎఫ్.పి. షాపు కార్డుదారు ఏదేని ఇ-పోస్ ఎనేబుల్డ్ ఎఫ్.పి. షాపు నుండి నిత్యావసర సరుకులను తీసుకోవచ్చును. అందువల్ల, రేషన్ కార్డుల బదిలీ తప్పనిసరికాదు.

* ప్రతి నెల 17 నుండి 20 శాతం కార్డుదారులు ఈ పోర్టబుల్ సదుపాయం వాడుకొంటున్నారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ప్రజాపంపిణీ వ్యవస్థలో ఈపోస్ (ePoS) యంత్రాల వల్ల సమస్యలు అనే దానిపై గౌరవసభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ గారు నియమం నెం. 74క్రింద నోటీసు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలోని బి.పి.ఎల్. కార్డుదారులందరికీ బియ్యం, గోధుమ, చక్కెర, కందిపప్పు వంటి నిత్యావసర సరకులను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. అంతేగాక, ప్రభుత్వం తన స్వంత అదనపు ఖర్చును భరిస్తూ, కేంద్రప్రభుత్వం కేటాయించిన పరిమాణాల కంటే అధికంగా పంపిణీ చేస్తోంది. త్వరలో మినప్పప్పు, పెసరపప్పు, ఎండుమిర్చిని కూడా బి.పి.ఎల్. కార్డుదారులకు ఇవ్వాలనే ఆలోచనను కూడా ప్రభుత్వం చేసి దానివల్ల ఎంత ఆర్థికభారం పడుతుందో పరిశీలించి వాటిని కూడా ఇవ్వాలనే ఆలోచన చేస్తోంది. ప్రస్తుతం బియ్యం, పంచదార, గోధుమపిండి, కందిపప్పు, రాగులు ఇవ్వడం జరుగుతోంది. ఆ విధంగా, రాష్ట్రప్రభుత్వం నెలకు రూ. 14 కోట్లు అదనపు ఖర్చుతో జనవరి నెల నుంచి అరకేజి పంచదారను పంపిణీ చేయడం జరుగుతోంది. కేంద్రప్రభుత్వం గతంలో కిలో పంచదార కోసం రూ. 18 లు భరించేది. ప్రస్తుతం పంచదార విషయంలో కూడా కేంద్రప్రభుత్వం పూర్తిగా కోత విధించింది. దానివల్ల రాష్ట్రప్రభుత్వమే పూర్తిగా భరించి జనవరి నెల నుంచి అరకిలో పంచదారను ఇవ్వడం జరుగుతోంది. మార్చి నెల నుంచి కందిపప్పును కూడా కిలో రూ. 40 లకు ప్రతి కార్డుదారునికి ఇవ్వడం జరుగుతుంది. ఆవిధంగా, ఈరోజు రూ. 17.5 కోట్లు రాష్ట్రప్రభుత్వమే భరించి కందిపప్పును కూడా కార్డుదారులకు ఇవ్వడం జరుగుతోంది.

అధ్యక్షా, అనంతపురం మరియు చిత్తూరు జిల్లాల్లో బియ్యానికి బదులుగా 3 కిలోల చొప్పున కిలో రూ. 1 కే రాగులు పంపిణీ చేయడం జరుగుతోంది. దానివల్ల రూ. 24 కోట్లు అదనపు భారం కూడా రాష్ట్రప్రభుత్వంపై పడుతుంది. ఆవిధంగా, 1,42,32,000 కార్డులు ఉన్నాయి. ప్రతినెల 1,22,00,000 మంది ఈపోస్ విధానం ద్వారా నేడు ఎటువంటి సమస్యలు లేకుండా బియ్యం, పంచదార, కందిపప్పును తీసుకోవడం జరుగుతోంది. పోర్టబులిటీ విధానం ద్వారా అంటే రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ఏ రేషన్‌షాపు ద్వారా అయినా నిత్యావసర సరకులు తీసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల సుమారు 22 లక్షల మంది కార్డుదారులు రేషన్‌షాపుల నుండి నిత్యావసర సరకులను తీసుకోవడం జరుగుతోంది.

అధ్యక్షా, వేలిముద్రల సమస్యతో ఇబ్బందిపడేవారు సుమారు 40 వేల నుంచి 50 వేలమంది ఉన్నారు. ఇది కేవలం 0.004 శాతంగా మాత్రమే ఉంది. వి.ఆర్.ఓ. యొక్క అథెంటికేషన్‌పై వేలిముద్రలు పడని వారందరికీ కూడా బియ్యం పంపిణీ చేయడం జరుగుతోంది. ప్రతినెల 1వ తేది నుంచి 15వ తేది వరకూ రెగ్యులర్‌గా పంపిణీ చేస్తున్నాము. 16వ తేది నుంచి 20వ తేది వరకూ ఎవరైతే వేలిముద్రలు పడనివారు ఉన్నారో వారికి ఆ 5 రోజులు ప్రత్యేకంగా వి.ఆర్.ఓ. అథెంటికేషన్ ద్వారా నిత్యావసర సరకులను ఇవ్వడం జరుగుతోంది. ఎక్కడైనా ఈపోస్ మెషీన్లు పనిచేయకపోతే కొత్తగా ఈపోస్ మెషీన్లు కూడా ఇవ్వడం జరిగింది. ఎప్పటికప్పుడు టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేసి ఈపోస్ ద్వారా

నేడు రేషన్ కార్డుహోల్డర్లందరికీ ఏవైతే నిత్యావసర వస్తువులు ఇస్తున్నామో వాటన్నింటినీ డెలివరీ చేయడం జరుగుతోంది.

10.50 AM

మిస్టర్ స్పీకర్ : శ్రావణ్ కుమార్ గారు..

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ): ధన్యవాదాలు అధ్యక్షా, చాలా సంతోషం, ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత పౌర సరఫరాల వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పంపిణీలోనూ, నాణ్యత లోనూ ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నటువంటి మాట వాస్తవమే. అయితే ఫీల్డ్ లెవల్‌లో కొన్నికొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని సూచనలను కూడా చేయాలనే ఉద్దేశంతో నేను అడగటం జరిగింది. మొట్టమొదటది వేలిముద్రల విషయాన్ని గౌరవ మంత్రి గారు తెలియజేశారు. వేలి ముద్రలు పడని వారు కొద్దిమంది అయినా రెగ్యులర్‌గా ఒకేరకమైన వ్యక్తులకే కాదు, ఈ నెలలో కొంత మందికి వేలి ముద్రలు పడుతున్నాయి, వచ్చే నెలలో పడటం లేదు. ఏమౌతుందంటే ఇది విలేజ్ మొత్తం స్ప్రెడ్ అవుతుంది. ఈ విలేజ్‌లో పది మందికి వేలిముద్రలు పడటం లేదు అన్న అంశాన్ని తీసుకుంటే.. స్టాండర్డ్‌గా వీఆర్ఓ గారు అథంటికేషన్ కూడా ఇస్తున్నారు సంతోషం. వీఆర్ఓ గారు రెండు, మూడు నెలలు కాలం పెట్టుకుని ఆ కాలానికి ఇస్తున్నారు. ఆ తరువాత దానిని రెన్యువల్ చేయడం లేదు. తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను, ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే స్టాండర్డ్‌గా ఫలానా తారీఖు లోగా వేలిముద్రలు పడని వ్యక్తుల వివరాలను సేకరించమని, సేకరించిన వెంటనే అందజేసే విధంగా ఒక ఏర్పాటు.. నాకు ఈ నెల వేలిముద్ర పడుతుంది, వచ్చేనెలలో పడటం లేదు. ఇంకొకటి ఏమిటంటే మనం టెక్నలాజికల్‌గా అడ్వాన్స్‌డులో ఉన్నాం కాబట్టి ఒక్కసారి మనం చూడాలి. పంచాయితీ సెక్రటరీలు, ఇతర వ్యక్తులు అందరూ గ్రామస్థాయిలో పనిచేసే వారు పెన్షన్లు ఇస్తున్నారు. పెన్షన్లలో ఏమో 95 శాతం కన్నా ఎక్కువుగా వేలి ముద్రలు పడుతున్నాయి. ఇక్కడకు వచ్చేసరికి వేలిముద్రల విషయంలో కొన్ని ఇబ్బందులు పడుతున్నాయి. వేలిముద్రల విషయంలో కొంత చర్య తీసుకోవాలి. ఓవరాల్‌గా ఏమయిందంటే అధ్యక్ష ఒకటి కంటే ఎక్కువ గ్రామలకు వీఆర్ఓలు ప్రాతినిధ్యం వహించాల్సి వస్తున్నందున కొన్ని ఇబ్బందులు వస్తునాయి. ఇది కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను.

వేలిముద్ర పడకపోతే ఐరిష్‌ను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఆ ఐరిష్ కూడా అందుబాటులో లేకపోవడం చేత ఈ ప్రాబ్లమ్ ఉంది. ఒక స్టాండర్డ్‌గా ఫలానా తేదీ నాటికి వేలిముద్రలు

పడని వాళ్లు ఎంతమంది ఉన్నారు, ఐరిష్ తీసుకోవాల్సినవాళ్లు ఎంతమంది ఉన్నారు అన్న డేటాను ఎప్పటికప్పుడు తహసీల్దార్లు సేకరించి ఒక స్టాండర్డ్ ఇన్‌స్ట్రక్షన్స్‌తో ఫలానా తేదీ లోగా రేషన్ అందరకూ అందే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

రెండవది ఏమంటే గౌరవ మంత్రి వర్యులు చెప్పారు మెయిన్ విలేజస్ ఉన్నాయి, మెయిన్ విలేజస్‌లో ఈ-పోస్ యంత్ర విధానంలో రేషన్ ఇవ్వడంలో ఎటువంటి ప్రాబ్లమ్ లేదు. కాని కుగ్రామాలున్నాయి, కుగ్రామాల్లో ఒక్కొక్కసారి షాపు లేకపోవడం లేదా పంపిణీ సెంటర్ లేకపోవడం, ఇటువంటివి ఉండటం చేత.. గుంటూరు, కృష్ణా జిల్లాలో కుగ్రామాలు తక్కువుగానే ఉన్నాయి. కానీ రాయలసీమ వంటి ప్రాంతంలో కుగ్రామాలు ఎక్కువుగా ఉన్నందున అక్కడ పెట్టారు, కుగ్రామాల నుండి ఎక్కువ దూరం నడచివెళ్లాల్సిన పరిస్థితి ఉంది కాబట్టి అటువంటి కుగ్రామాలను గుర్తించి అక్కడా కూడా నిత్యావసర సరకుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. వేలి ముద్రలు పడి కూడా బీఫ్ శబ్ధం వచ్చినా రాకపోయినా మీకు వేలి ముద్రలు ట్రేస్ కాలేదనో, లింకు కాలేదనో లేదా ఇంకొకటి అనో కూడా కొద్దిమంది డీలర్స్ చేస్తున్నారు. దీనిపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

(బెల్)

రెండవది అధ్యక్షా, మనం రేషన్ కార్డులు చాలా ఇచ్చాం, రకరకాలుగా ఇచ్చారు. అయితే కొత్తగా వివాహాలు అయిన వారి విషయంలో ఇంకా క్లారిటీగా రాలేదు. ఎందుకంటే వారి పేరుమీద నంబరు వచ్చింది, ఒక పేరు వచ్చింది, వివాహాలు అయిన వారి పిల్లలు కాని, కుటుంబ సభ్యుల వివరాలను ఆ కార్డులలో పొందుపర్చలేదు. అదేమంటే మీరు మీసేవలకు వెళ్లండి, ధరఖాస్తు చేసుకోవాలి, చేసుకుంటే విచారణ జరుగుతుందని అంటున్నారు. జన్మభూమిలో వస్తాయని అందరూ ఎదురు చూశారు అది ఇంత వరకు రాలేదు. అయితే అధికారులకు ఒక రాంగ్ ఇన్‌ఫర్మేషన్ వచ్చింది అధ్యక్షా.

(బెల్)

ఈ కార్డులు డివైడ్ చేసుకున్నది పెన్షన్ల కోసమే అని ఎవరో రాంగ్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. పెన్షన్ల కోసం డివైడ్ చేసుకున్నవి కాకుండా కొత్తగా వివాహాలు చేసుకుని పిల్లలు పుట్టిన తరువాత వారి పిల్లల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేయకపోవడం వలనే కొన్ని సమస్యలు ఉన్నాయి. విలేజ్ మాల్స్ గురించి గౌరవ మంత్రి వర్యులు చెప్పారు, తప్పకుండా ఇది మంచి కాన్సెప్ట్. అందుకు నా సూచన ఏమనగా ఈ మాల్స్‌లో తీసుకునే వారు ఎక్కువగా బలహీన వర్గాలు వారు, కింది వర్గాల వారైన ఎస్సీ, ఎస్టీలే ఉంటారు.

కాబట్టి విలేజ్ మాల్స్ పెట్టే దగ్గర తప్పకుండా ఈ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసే విధంగా చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే షాపులకు వచ్చి తక్కువ మొత్తాల్లో కొనుగోలు చేసే వారు అధికంగా కింది వర్గాల వారే అయి ఉంటారు కాబట్టి మాల్స్ అన్నింటిని ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. ఇటీవల కాలంలో బియ్యం అక్రమ రవాణ ఎక్కువుగా జరుగుతున్నట్లు పేపర్లలో వస్తుంది, దానికి కారణం కూడా అధ్యక్షా, కొంత మంది బియ్యం తీసుకునే వాళ్ల తగ్గిపోయారు. కొంత మంది తీసుకుంటున్నారు, 10-20 మందివి వేలి ముద్రలు వేసుకున్నప్పటికీ సరకులు తీసుకుని వెళ్లనప్పుడు కూడా 200-250 కేజీల వరకు సరకులు మిగిలిపోయే పరిస్థితి ఉంది కాబట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారి అయినా సరే పరిపాలనా సౌలభ్యాన్ని చూసుకుని ఆప్షన్స్ తీసుకుని బియ్యం ఇవ్వని వాళ్లకు ఆల్టర్నేటివ్‌గా రాగులు వంటి చిరుధాన్యాలు ఇచ్చేందుకు కసరత్తు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, డిపార్టుమెంట్‌ను, మంత్రి వర్యులను కోరుతున్నాను.

(బెల్)

మిస్టర్ స్పీకర్ : ఓ. కే.. ప్లీజ్..

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ : చివరగా అధ్యక్షా, గ్రామాల్లో రేషన్ షాపునకు పర్టిక్యులర్ ప్లేస్ లేదు. ఎవరో డీలర్ ఉంటే ఆ డీలర్ గారి ఇంట్లోనే మేజర్‌గా రేషన్ షాపులు నడుస్తున్నాయి. అందుచేత అంగన్వాడీ సెంటర్, కమ్యూనిటీ హాల్స్ వంటివి ఏవైతే ఉన్నాయో అటువంటి వాటిని గుర్తించి వాటికి ప్రత్యేకంగా ఒక రకమైన డిజైన్స్‌తో స్టాక్ పాయింట్, ఇష్యూ పాయింట్, సేల్స్ వంటి వివరాలు పెట్టి ప్రత్యేకంగా గుర్తించి డిపార్టుమెంట్ కంటిన్యూస్‌గా సక్సెస్‌ఫుల్‌గా నడుస్తుంది కాబట్టి అటువంటి సెంటర్స్‌ను ప్లాన్‌చేసి పెడితే బాగుంటుంది. ఎందుకంటే ప్రజలందరి చూపు ఆ కామన్ ప్లేసెస్‌పై నిరం తరం ఉంటుంది. ఇంటి దగ్గర నుండి బియ్యం ఎప్పుడు వె ళ్లిపోతున్నాయో, పోవడం లేదో తెలియని వాతావరణం ఉంది కాబట్టి ఇటువంటి ఆలోచనను కూడా ప్రభుత్వం చేయాలని నేను కోరుకుంటున్నాను. వేకెంట్ షాప్స్ ఏవైతే ఉన్నాయో వాటికి ఎస్సీ, ఎస్టీ, బీసి రిజర్వేషన్స్‌ను డివిజన్ యూనిట్‌గా పెట్టుకుని.. ఇంతకు మునుపు కొన్నింటికేమో టోటల్ షాపులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటి ని హోలిస్టిక్‌గా చూసి రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందిగా నేను కోరుకుంటున్నాను. అందుచేత ఈ-పోస్ యంత్రాలు వచ్చిన తరువాత ఇంప్రూవ్ అయినా కూడా ఇటువంటి చిన్నచిన్న సమస్యలు వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది కాబట్టి తప్పకుండా వీటన్నింటిని సరిచేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారు.. బ్రీఫ్ ప్లీజ్..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా సమస్య ఏమీ లేదని మంత్రి వర్యులు చెప్పారు. ఎటువంటి సమస్య లేదని, సమస్య లేకపోవడం అంత కరెక్ట్ కాదు. కారణం ఏమిటి అంటే 99.07 శాతం satisfactory levels ఉన్నప్పటికీ కూడా ఈ .05% .005 % ను ఓవరాల్‌గా చూసినప్పటికీ కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఎవరైతే వయోవృద్ధులకు వేలి ముద్రలు పడక నిత్యావసర సరకులు తీసుకునే సమయంలో ఇబ్బందులు మాత్రం వస్తున్నాయి. దానిని ఏదో ఒక స్పెసిఫిక్ విధంగా అడ్రస్ చేయకపోతే ఏమౌతుందంటే వాళ్లు ఆఫీసుల చుట్టూ వచ్చి మాకు సరకులు ఇవ్వడం లేదు, వేలి ముద్రలు ప్రాబ్లమ్ వస్తుంది పనిచేయడం లేదని చెప్పింది ఆ నలుగురే అయినప్పటికీ నలభై వేల మందిలో ఒక పది, ఇరవై మంది చెప్పినప్పటికీ ప్రచారం మాత్రం విస్తృతంగా జరుగుతోంది. అధికారులు ఎంత కష్టపడి చేసినప్పటికీ కూడా కొన్ని ప్రత్యేక ఇష్యూస్, ఇంటర్నెట్ సమస్యలు మూలంగా ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. ఎక్కువగా మా విశాఖపట్నం నార్త్ నియోజకవర్గంలో కూడా చాలా ఎక్కువ ఇబ్బందులు వస్తున్నాయి. దయచేసి మంత్రి వర్యుల వారిని దానిపై దృష్టి సారించవలసిందిగా మీ ద్వారా నేను కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః బుచ్చయ్య చౌదరి గారు..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, పౌర సరఫరాల శాఖలో గణనీయమైన మార్పు వచ్చిందన్న మాట యదార్ధం. ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వలన ఈరోజు క్వాంటిటీ, క్వాలిటీ పెరిగింది, నిత్యావసర సరకులు అందుతున్నాయి. విష్ణుకుమార్ రాజు గారు అన్నట్లుగా ఒక శాతం, అర శాతం లోనే ఎక్కువ ఆందోళన వస్తుంది. ఇక్కడ ఏమయిందంటే 4జీ నెట్ వచ్చిన తరువాత కూడా నెట్ అందడం లేదని చెప్పి కొంత ఈ-పోస్ యంత్రాలు పనిచేయని పరిస్థితులు యదార్ధం అధ్యక్షా. దానిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇంత చేసినా కూడా రీ సైక్లింగ్‌కు వెళ్లిపోతుంది. ఈ మధ్య మా గోదావరి జిల్లాలో కొన్ని కేసులు పట్టుకుంటే రీసైక్లింగ్‌కు మిల్లింగ్ దగ్గరకు వెళ్లిన పరిస్థితిని కూడా చూస్తున్నాం. వీఆర్ఓలకు ఆథరైజేషన్ ఇస్తున్నప్పటికీ కూడా వీఆర్ఓల సంఖ్య తక్కువుగా ఉండి కేసులు ఎక్కువుగా వస్తున్నందున సకాలంలో అందించలేకపోతున్నామన్న వాదన వారిలో ఉంది. అందించలేకపోతున్న ఒక శాతపు ఆందోళనే వ్యాపిస్తుంది కానీ 99 శాతం సరకులు అందిస్తున్నప్పటికీ కూడా బయటకు వెళ్లుతున్న ఆ ప్రచారమే ఎక్కువుగా వస్తుంది. దానిని సరిచేయాల్సిన అవసరం ఉందని తమద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారు..

11.00AM.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రావణకుమార్‌గారు కొన్ని అంశాలను సభ దృష్టికి తీసకొచ్చారు. చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం అమలుచేస్తున్న ఇ-పోస్ విధానం దేశానికే ఒక ఆదర్శం. ఎందుకంటే ఇ-పోస్ విధానం ఇప్పుడు అమలుచేసినందువల్ల సుమారు రూ.1500 కోట్లు ప్రభుత్వానికి ఆదా చేయటం జరిగింది. ఎందవలనంటే, ఎక్కడా కూడా అవకతవకలకు అవకాశాలు లేకుండా ఇ-పోస్ విధానంలో జెన్యూన్‌గా కార్డుహోల్డర్స్‌కి ఏదైతే నిత్యావసర వస్తువులను మనం పంపిణీ చేస్తున్నామో అవి చేరవేయటం కూడా జరుగుతోంది. దేశానికి ఇది... సెంట్రల్ గవర్నమెంట్ కూడా మన ప్రభుత్వం అమలుచేస్తోన్న విధానాన్నే వారు కూడా రోల్ మోడల్‌గా తీసుకోవడం జరిగింది.

రెండవది, సభ్యులు శ్రీ శ్రావణకుమార్‌గారు చెబుతూ డీలర్స్ మిస్‌యూజ్ చేస్తున్నారు అనే అంశాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎక్కడైనా వేలిముద్ర వేయించుకుని, వేలి ముద్ర పడలేదనేవి కొన్ని మా దృష్టికి కూడా వచ్చాయి. అందుకనే ఇప్పుడు బీప్ సిస్టాన్ని తీసుకొచ్చాం. వేలిముద్ర వేసిన తర్వాత బీప్ సౌండ్ వస్తే వేలిముద్ర పడినట్టు. డీలర్ కూడా మిస్‌యూజ్ చేయడానికి అవకాశం లేకుండా ఆ సిస్టాన్ని కూడా అడాప్ట్ చేశాం. అదేవిధంగా ఇప్పుడు తంబ్ ఇంప్రెషన్‌తోపాటు ఐరిష్ కూడా ఉంది. ఐరిష్‌తోపాటు, తంబ్ ఇంప్రెషన్‌లో 10 వేళ్లల్లో ఏ వేలి ముద్ర పడినా కూడా మనం acceptance ఇచ్చే అవకాశం ఉంది.

అదేవిధంగా హేమ్‌లెట్ ఉన్న విలేజెస్. రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నా కూడా వారికి కూడా పోర్టబిలిటీ ఇచ్చి కొన్ని రోజులు అక్కడ కూడా ఏర్పాటుచేసుకుని వారికి అసౌకర్యం కలుగకుండా చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

Split Cards. ఎవరైనా సెపరేటుగా ఫ్యామ్లీ డివైడ్ అయి ఉండి, వంటతో సహా వేరుగా ఉండే వాళ్లకి split card provision ఇవ్వటం జరిగింది. నిన్న జన్మభూమిలో 2.40 లక్షల కార్డులను పంపిణీ చేశాము. ఇంకా 4 లక్షల split cards కొరకు అప్లికేషన్స్ ఉన్నాయి. దాంట్లో కొన్ని పెన్షన్స్ కోసం వచ్చినవి ఉన్నాయి, కొన్ని జెన్యూన్‌గా ఉన్న వాటికి మీసేవ ద్వారా వాటిని క్లియర్ చేస్తున్నాము. ఎప్పటికప్పుడు split cards కు ఎక్కడా కూడా ప్రభుత్వం నుంచి అభ్యంతరం లేదు. ఎవరైనా పెళ్లి చేసుకుని సెపరేటు ఫ్యామ్లీ పెట్టుకున్నవాళ్లకి split cards ఇస్తున్నాము.

అదేవిధంగా "చంద్రన్న విలేజ్ మాల్". ఇప్పుడు మన గౌరవ సభ్యులు శ్రావణకుమార్‌గారు కామన్ సెంటర్స్‌లో పెట్టినట్లయితే, ఎవరైనా, ఎక్కడైనా డీలర్లు అక్రమాలకు పాల్పడే వాళ్లకి అవకాశాలు తక్కువ ఉంటాయి అన్నారు. అది కూడా ఇప్పుడు "చంద్రన్న విలేజ్ మాల్" ద్వారా ఆ అవకాశం కూడా తగ్గిపోతుంది. "చంద్రన్న విలేజ్ మాల్" 200 స్క్వేర్ ఫీట్ ఉండేదాంట్లో అర్బన్, సెమీ అర్బన్‌లో 6,500 షాపులు పెడుతున్నాం. దానివల్ల ఏంటంటే, రిలయన్స్ గాని, ఫ్యూచర్ గాని కావచ్చు. ఈ రెండు గ్రూపుల్లో number of items ఉంటాయి కాబట్టి మిస్‌యూజ్ చేసేదానికి కూడా అవకాశం ఉండదు. గౌరవ సభ్యుల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది.

అదేవిధంగా, మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు రైస్‌కి ఆల్టర్‌నేటివ్ మిల్లేట్స్ కూడా ఇవ్వమని నిర్ణయం తీసుకోవడం కూడా జరిగింది. రాగులు, జొన్నలు, కొర్రలు, సజ్జలు ఇటువంటివి కూడా. ఇప్పుడు అనంతపురం, చిత్తూరులో అమలుచేస్తున్నాం. Availability ని బట్టి రైసుకు ఆల్టర్‌నేటివ్, మిల్లేట్స్ కూడా ఇచ్చి ప్రొటీన్లు ఉండే మిల్లేట్స్ అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎందుకంటే ఆ రైసుకు వాల్యూషన్‌కు ఈక్వల్‌గా ఈ మిల్లేట్స్ కార్డుహోల్డర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది.

అదేవిధంగా "రోస్టర్ సిస్టం" కూడా చెప్పారు. ఇప్పటికే మనం అమలుచేస్తున్నాం. ఇప్పుడు కోర్టు కేసుల్లో ఉన్నవి గాని, వేకెంటుగా ఉన్నవాటికి ఎక్కడికక్కడ రెవెన్యూ డివిజన్లను పరిగణలోకి తీసుకుని, ఎస్సీ, ఎస్టీ, బిసీలు ఎవరైతే ఉన్నారో వారికి రోస్టర్ సిస్టాన్ని కూడా అమలుచేస్తున్నాం. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు ఇంకా ఎక్కడో 1శాతం ఉందని అన్నారు. 90 శాతం పెన్షలు అవుతూ ఉన్నాయి. రేషన్‌కు 87 శాతం అవుతోంది. ఈ 87 శాతం పోను బియ్యం అవసరం లేనటివంటి వాళ్లు కొంతమంది వాళ్లల్లో మిగిలి ఉండి ఉంటారు. పెన్షన్ ఏంటంటే క్యాష్ కాబట్టి అందరూ క్యాష్ డ్రా చేసుకుంటారు. ఇక్కడ ఏంటంటే కొంతమంది బియ్యం అవసరం లేనివాళ్లు ఆ 10శాతంలో ఉండి ఉంటారనేది మా అంచనా. ఏవిధంగా చూసుకున్నా కూడా ఈరోజు 5 రోజులు పెంచి కూడా ఇస్తున్నాం. ఎందుకు తీసుకోవడం లేదనేది కూడా స్టడీ చేస్తే కొంతమంది బియ్యం అవసరం లేనివాళ్లు రావడం లేదు. ఆ విధంగా 1శాతం ఎక్కడైనా ఉంటుంది. మన విష్ణుకుమార్‌రాజు గారు చెప్పినట్లు... ఈరోజు 1.44 కోటిమంది పైగా కార్డుహోల్డర్స్ ఉన్నారు. 0.5 శాతం ఉండటమనేది చాలావరకు రెక్టిఫై చేశాం. టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేస్తున్నాం.

గౌరవ ముఖ్యమంత్రిగారు మరొక సూచన కూడా చేశారు. ఫొటో ఐడెంటిఫికేషన్ మీద కూడా ఇవ్వమన్నారు. NIC & UIDAE వారు కూడా ఫొటో ఐడెంటిఫికేషన్ కొత్త పద్ధతి ద్వారా ఇచ్చే విషయాన్ని

కూడా పరిశీలన చేస్తున్నాం. తంబ్ ఇంప్రెషన్, ఐరిష్ రెండూ ఫెయిల్ అయినా కూడా ఈ ఫొటో ఐడెంటిఫికేషన్ అయితే ఇక 100 శాతం విజయవంతం కావడానికి అవకాశం ఉంది. అది కూడా పరిశీలనలో ఉంది. NIC వారు అది కూడా త్వరలో అడాప్ట్ చేయబోతున్నారు. కాబట్టి ఈ నిత్యావసర వస్తువులు ఏవైతే మనం పంపిణీ చేస్తున్నామో దానిని ఎక్కడా కూడా మిస్‌యూజ్ కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్న 1.44 కోట్ల కార్డుదారులకు సరియైన పద్ధతిలో చేరవేసేందుకు అన్నిరకాల టెక్నాలజీని ఉపయోగించి, అక్రమాలకు అవకాశం లేకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్లటం జరుగుతోంది. సభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరిగారు చెప్పినది కూడా పరిగణలోకి తీసుకున్నాం అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రిగారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, చాలా విషయాలు మంత్రి పుల్లారావుగారు కవర్ చేశారు. ఇప్పుడే శ్రావణ్‌కుమార్‌గారు చెప్పినట్టు అక్కడక్కడా వేలిముద్రలు పడలేదూ అని ఒక నెపం పెట్టడం, లేకపోతే జెన్యూన్‌గా కూడా ఒకటి, రెండు వేలిముద్రలు బాగా అరిగిపోయినప్పుడు పడకుండా ఉండే పరిస్థితి వస్తుంది. అయితే దీనికి అధ్యక్షా, డీలర్లు అందరికీ కూడా చాలాసార్లు చెప్పాం. డీలర్లు ఎవరైతే ఉన్నారో, రేషన్ కార్డు ఉండే ప్రతీ ఒక్కరికీ రేషన్ ఇప్పించడం వాళ్ల బాధ్యత. ఇందులో ఏమాత్రం కూడా రాజీ లేదు.

రెండవది, ఈ సిస్టంలో మీరు చూస్తే, ఇప్పుడే మంత్రిగారు చెప్పినట్టు, ఒకటీ బయోమెట్రిక్స్ (వేలిముద్రలు) అవి కానప్పుడు ఐరిష్. ఇది కూడా కానప్పుడు ఇప్పుడు facial recognition వచ్చింది. అది కూడా మొన్న నేను చూశాను. బాగా సక్సెస్ అవుతోంది. Facial recognition కు కూడా మనం పోయే అవకాశం ఉంది. కాబట్టి ఇక ఏమాత్రం కూడా మిస్‌యూజ్ కాకుండా 100 శాతం ట్యాలీ అవుతాయి.

రెండవది అధ్యక్షా, ఒక Fair Price Shop Dealer సరిగా ఇవ్వలేదూ అంటే ఇంకో Fair Price Shop Dealer కు కూడా, అంటే పోర్టబిలిటీ పెట్టేసాం. అంటే ఎక్కడ వెసులుబాటు ఉంటే అక్కడ తీసుకునే విధంగా. డిసై కాకుండా ఇది కూడా పెట్టడం జరిగింది. మనం ఈరోజు కొన్ని వేల కోట్ల రూపాయలు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నాం. అందుకనే ఈ సివిల్ సప్లయిస్‌లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా, ఇప్పుడు షుగర్, కందిపప్పు ఇస్తున్నాం. అదేమారుగా ఈరోజు "దీపం పథకం" కింద గ్యాస్ కనెక్షన్స్ ఇస్తున్నాం, చంద్రన్న మాల్స్ కూడా తీసుకొచ్చాం. దానివల్ల ఇంకొంచెం

వెసులుబాటు వస్తుందని, "ఎన్‌టిఆర్ భరోసా" పెన్షన్ తీసుకొచ్చాం, 50 లక్షల పెన్షన్స్ ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

కరప్షన్ జరిగితే, మిస్‌యూజ్ జరిగితే సమస్య వస్తుంది. ఈ టెక్నాలజీ వల్ల ఎక్కడా ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా, నేను చాలా దగ్గర్లకు పోయేటప్పుడు అడుగుతున్నాను. పెన్షన్లు ఇచ్చేటప్పుడు ఏమైనా డబ్బులు తీసుకున్నారా అని అడిగినప్పుడు, ఎక్కడా కూడా డబ్బులు తీసుకున్నారూ అనే మాట నాకు రావడం లేదు.

ఇంకో పక్క బీమా. దానికి కూడా వేలిముద్రలు పెట్టాం. ఇన్స్యూరెన్స్ ఇవన్నీ ఉన్నాయి. ఇది కూడా మీరు చూస్తే ఎక్కడా ప్రోబ్లం లేదు. అదీ కాకుండా రూ.2 లక్షలు అంటే, నేను గర్వపడుతున్నాను. 50 సంవత్సరాల కంటే ముందు సహజ మరణాలకు 10 రోజుల లోపల రూ.2 లక్షల చొప్పున 100 శాతం ఇవ్వగలుగుతున్నాము. ఆవిధంగా ఇది కూడా చాలా బాగా జరుగుతోంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోపక్కన స్కాలర్‌షిప్స్. ఒకప్పుడు స్కాలర్‌షిప్స్ అయితే వేలిముద్రలు లేకుండా విపరీతంగా 25, 30శాతం ఎక్కువ డ్రా చేసేవాళ్లు. ఇప్పుడు ఎక్కడా బినామీ స్కాలర్‌షిప్స్ ఉండే పరిస్థితి లేదు.

JnanaBhumi పోర్టల్ తీసుకొచ్చాం. All these accounts, నేరుగా అతని అకౌంట్‌లోకి వేసే ఏర్పాటు చేశామూ అంటే ఎక్కడా కూడా మనకు ఇబ్బందులు లేకుండా వచ్చాయి. ఇలాంటివి ఒకటి రెండు కాదు. Various. Even అంగన్‌వాడీల దగ్గర్నుంచి, అన్నీ కూడా ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉంది. ఇంతకుమునుపు దెయ్యాలు కూడా పెన్షన్లు తీసుకున్నాయి. చాలా ప్రాంతాల్లో అయితే రూ.200లు ఇస్తే, ఆ రూ.200 లు, గోష్టులు వచ్చి పెన్షన్లు తీసుకునే సందర్భం. ఈరోజు నేను ఇంకా అవసరం అయితే టెక్నాలజీలో నెక్స్ట్ ఫేజ్‌కు వెళ్తాము. ఈ టెక్నాలజీ పేదవాడికి ఉపయోగపడాలి, ఎక్కడా బినామీ వ్యవస్థ రాకూడదు, ఒక్క పైసా కూడా మిస్‌యూజ్ కాకూడదు, ఇది పర్‌ఫక్ట్‌గా ఉండాలి. Even vehicles అన్నీ కూడా డెలివరీకి వచ్చేవి, ఏవైతే వేర్‌హౌసింగ్ నుంచి షాపులకు వెళ్తాయో వీటన్నిటికీ కూడా జి.పి.ఎస్ పెట్టి ఎక్కడికక్కడ fool proof system లో మానిటర్ చేస్తున్నాము. అదేమారుగా

మంత్రిగారికి, డిపార్ట్‌మెంట్‌కి కూడా ఇప్పటికి నాలుగైదు సార్లు చెప్పాను. ఏ వ్యక్తికి ఏ ఫెయిర్ ప్రైస్ షాపు ఉందో, ఎప్పుడెప్పుడు తీసుకున్నాడో డేటుతో సహా, టైంతో సహా, మినిట్‌తో సహా ఉంటుంది. అది ఒక్కసారి మీరు తీసుకోండి.

11.10 AM

ఎక్కడైనా గానీ fair price shops లో bio-metric machine పనిచేయకపోతే దానిని మార్చండి. ఒకవేళ fair price shop dealer సరిగా ప్రవర్తించకపోతే అతన్ని ఎడ్యుకేట్ చేయండి, యాక్షన్ తీసుకోండి. Fair price shop dealer కు bio-metric machine ఎలా ఉపయోగించాలో తెలియకపోతే తెలియజేయండని చెప్పాం. ప్రతి నెలా వర్క్‌షాపులు పెట్టి వంద శాతం ఫూల్‌ప్రూఫ్‌గా ప్రతిఒక్క పేదవాడికి సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ ధ్యేయం.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

తప్పకుండా చేస్తాం. ఇంకా streamline కావడానికి మీరు (సభ్యులనుద్దేశించి) ఎప్పటికప్పుడు చెప్పండి. ఈ సభలో మనమంతా ఉండేది పేద వాడికి సంక్షేమ కార్యక్రమాలు అందాలా చూడడానికి. పెన్షన్లు గానీ, బరోసా గానీ అవన్నీ కూడా అందాల్సిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు చర్చించి, ఇంకా మెరుగైన పద్ధతి... మరలా వెనక్కిపోవడం కాదు, వెనక్కుపోతే మొత్తానికే మోసం వస్తుంది. అలా కాకుండా, మీరు మీ ప్రాంతాలలో తిరిగినపుడు వాచ్ చేయండి, సమాచారం తీసుకోండి. ఎక్కడైనా fair price shops లో సరిగా ఇవ్వకపోతే..మనషులది తప్పైతే యాక్షన్ తీసుకుందాం, మిషన్స్ తప్పైతే రీప్లేస్ చేస్తాం. Fool Proof System తీసుకోస్తామని మరొక్కసారి తెలియజేసుకుంటున్నాను. థాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ः ఇప్పుడొక సంతాప ప్రతిపాదన.

సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి.సింగన్న దొర గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ సింగన్న దొర గారు 1994-99 సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం మార్చి 1వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి మృతికి సంతాపసూచికంగా ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

దయచేసి కూర్చోండి.

There are some announcements. మన చట్టసభలు యూనిసెఫ్‌తో కలిసి కొన్ని అంశాలతో పనిచేస్తున్నాం. **In connection with the same, I have to make some Announcements,**

ANNOUNCEMENTS

1) I am to announce to the House that the Representatives of United Nations International Children's Emergency Fund (UNICEF), will conduct a sensitization programme in the Members of the Assembly and Council on "Status of Children in the Era of Sustainable Development Goals in Andhra Pradesh" in the Committee Hall of Assembly Buildings at 3.00 P.M on Tuesday the 20th March, 2018.

All the Members are, therefore, requested to participate in the Programme.

2) I am to announce to the House, that the United Nations International Children's Emergency Fund (UNICEF), is organising a Study Tour to the Members of Assembly and Council, to the States of Haryana and Himachal Pradesh from 9th to 12th April, 2018, to study the various schemes on "Child and Maternal Health" in those States.

The Members those who are interested to participate in the study tour, are requested to fill the Option Form available with the Secretary. Field Study కోసం వాళ్లు

సుమారుగా 14, 15 మంది సభ్యులను తీసుకొనివెళ్తామన్నారు. ఆసక్తి ఉన్న వాళ్లు పేర్లు ఇస్తే అందులో 15 మందికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది. **Another announcement...**

3) I am to announce to the House that the Sports and Cultural competitions will be conducted for our Members on 25th and 26th March, 2018 for the Members of Assembly and Council. The Members those who are interested to participate in the Sports and Cultural competitions, are requested to fill the Option Form available with the Secretary to Legislature.

కొన్ని సంవత్సరాల క్రితం చాలా రెగ్యులర్‌గా ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశాల్లో cultural competitions, sports and games competitions జరిపే అలవాటు ఉండేది. ఇవాళ ముఖ్యమంత్రి గారి చొరవతో బడ్జెట్ సమావేశాల్లో చివరగా ఆ పోటీలు నిర్వహించి ఒక వేడుకగా చేద్దామని చెప్పారు.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఏయే cultural activities, sports and games events ల్లో పోటీలు ఉంటాయో తరువాత సంబంధిత మంత్రి గారు తెలియజేస్తారు. శ్రీ యనమల రామకృష్ణుడు గారి ఆధ్వర్యంలో Minister for Sports and Youth Services, Minister for Culture and కాల్వ శ్రీనివాసులు గారు, చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి గారు కమిటీగా ఏర్పడి ఈ యాక్టివిటీకి సారధ్యం వహిస్తారు. I request the Members who are interested to participate, please give their names.

Now, Zero Hour, Ganni Veeranjaneyulu.

జీరో అవర్

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు)ः ధన్యవాదాలు అధ్యక్షా, మా ఉంగుటూరు నియోజకవర్గంలో ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ప్రశ్న. నిడమర్రు మండలంలో సుమారు ఐదు గ్రామాలు 25,000 ఓట్లు ఉన్న, 35,000 జనాభా నడుస్తున ఒక రోడ్డు తీవ్ర ఇబ్బందులో ఉంది. తొమిదిన్నర కోట్ల రూపాయల ఎస్టిమేషన్ వేసి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ దగ్గర ఉందన్న విషయాన్ని ఆర్

అండ్ బి శాఖామాత్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. వెంటనే దానిని మంజూరు చేస్తే ఒక మండలంలో ఒక మంచి సమస్యకు పరిష్కారం అవుతుందని, తప్పనిసరిగా మంత్రి గారు ఆ రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకుంటారని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः మినిష్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ः సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాం అధ్యక్షా. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ ः గొట్టిపాటి రవికుమార్ గారూ

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి)ः స్పీకర్ సార్, ఇది పొగాకు రైతులకు సంబంధించిన సమస్య సార్. మొన్న 8వ తేదీ నుంచి ప్రకాశం జిల్లాలో పొగాకు ఆక్షన్‌ను నిర్వహించడం జరిగింది. దాదాపు పది ప్లాట్‌ఫామ్స్ ఉంటే కేవలం ఆరు ప్లాట్‌ఫామ్స్‌పైనే పొగాకు ఆక్షన్ నిర్వహించడం జరిగింది. రైతులందరూ కూడా దాదాపు రూ.170 రేటు వస్తుందని ఆశించారు. మొదటి ఆక్షన్‌లో పాల్గొన్న యజమానులు కేవలం రూ.160 మాత్రమే పలకడం జరిగింది. పది శాతం పెంచమని రైతులు, రైతు సంఘాల నాయకులు పలుసార్లు అభ్యర్థించడం జరిగింది. పొగాకు బోర్డును కూడా అభ్యర్థించడం జరిగింది. కానీ కేవలం రూ.160 లకే కొనడం వల్ల రాబోయే రోజుల్లో low grade, medium grade పొగాకు రైతులకు రేటు క్షీణించి చాలా నష్టపోయే అవకాశం ఉంది. యావరేజ్‌గా రూ.130 ఉంటే గానీ పొగాకు రైతులకు ఈ సంవత్సరం గిట్టుబాటు కాదు. ఎందుకంటే దాదాపు ఈ సంవత్సరం వాతావరణం సరిగా లేకపోవడం వల్ల గానీ, నీళ్లు సరిగా, సక్రమంగా అందకపోవడం వల్ల గానీ, పొగాకు రైతులకు ఎకరానికి ఎనిమిది నుంచి పది వేల రూపాయల దాకా అదనంగా ఖర్చు అయ్యింది. ప్రభుత్వం ద్వారా బోర్డుకు ఒకసారి సూచనలు ఇచ్చి రైతులు నష్టపోకుండా చూడాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా ఈ సంవత్సరం దాదాపు 25 నుంచి 30 మంది పొగాకు కొనుగోలుదారులు ఉన్నారు. ప్లాట్‌ఫామ్‌పైకి కేవలం ఏడుమంది మాత్రమే వచ్చి కొంటున్నారు. రైతులు తీసుకొచ్చిన పొగాకు అంతా కూడా ప్లాట్‌ఫ్లామ్‌లపై రోజుల తరబడి నిల్వ ఉంటుంది. నిల్వ ఉండడం వల్ల రంగు, వెయిట్ లాస్ అవడం వల్ల పొగాకు రైతులు నష్టపోతున్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకమైన చర్య తీసుకొని పొగాకు రైతులు నష్టపోకుండా చూడాలి.

అదేవిధంగా మనం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వాణిజ్య ప్రకటనలు ఇస్తున్నాం. పొగాకు నిషేదించాలని, పొగాకు త్రాగవద్దని ఇస్తున్నాం. కానీ రైతులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి tobacco barrels ప్రభుత్వానికి సరండర్ చేస్తామని, barrel కు పది లక్ష రూపాయల దాకా నష్టపరిహారం ఇప్పించమని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు ఇబ్బంది లేకుండా సరండర్ చేస్తామని barrels surrender చేస్తామని ముందుకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా వారికి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పింది సంబంధిత మంత్రి గారికి, బోర్డు అధికారులకు తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ : సత్యప్రభ గారూ.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు): అధ్యక్షా, చిత్తూరులో జనాభా దృష్ట్యా Fiber Fabrication Bridge గత శాసనసభా సమావేశాల్లో అడగడం జరిగింది. సుమారు ఆ బ్రిడ్జిపైన రోజూ 50,000 మంది పిల్లలు పోయిరావడం జరుగుతోంది మరియు town connectivity కూడా railway crossing పైన ఫ్లైఓవర్ ఉంటుంది కాబట్టి గత సంవత్సరంలో ఇద్దరు పిల్లలు చనిపోయారని ఇదే సభలో చెప్పాను. మీరు చాలా కనికరించి దానిపై కేంద్రప్రభుత్వానికి లెటర్ పెట్టడం కూడా జరిగింది. ఆ లెటర్‌లో వాళ్లు దానిని మునిసిపల్ వారికి entrust చేస్తూ, మీరు, మునిసిపాలిటీ వాళ్లు దాన్ని గమనించాలని చెప్పారు. అది చాలా పెద్ద ఖర్చుతో కూడుకున్నదని, రైల్వే క్రాసింగ్‌పై చేసే పని కాబట్టి దానిని మేము చేయలేమని, ప్రభుత్వానికే వదలివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నానంటే... ఈ రైల్వే ఫ్లైఓవర్ ఎప్పుడో 45 సంవత్సరాల క్రిందట కట్టింది కాబట్టి క్రింద బ్రిడ్జి పిల్లర్స్ వీక్ అవుతున్నాయని, బీటలు బారుతున్నాయి, పక్క గోడలు కూడా విరిగి పడుతుంటాయి. దీనిపై భారీ వాహనాలు వెళ్లడం వల్ల ఎప్పుడు కూలిపోతుందోనన్న ఆందోళన ప్రజల్లో ఉంది.

(ఈ సమయంలో ప్యానల్ చైర్మన్‌గా శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్ష స్థానం వహించారు)

ప్రస్తుతం రోజూ సంచరించే 50,000 మంది పిల్లలు కాకుండా జనాభాను కూడా దృష్టిలో పెట్టుకొని పక్కన ఒక Fiber Fabrication Bridge కేంద్రం అయినా పరవా లేదు, మునిసిపాలిటీతోనైనా సరే ఒక పరిష్కారాన్ని సూచించాలని సభాపూర్వకంగా కోరుతున్నాను. నమస్తే అధ్యక్షా.

ప్యానల్ చైర్మన్ : మినిష్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం.

ఉ.11.20

ప్యానల్ చైర్మన్ : శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ గారూ.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ (తణుకు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు గ్రామ పంచాయతీల్లో "010" అకౌంట్ కింద పనిచేస్తున్న ఉద్యోగులు పశ్చిమ గోదావరి జిల్లాలో దాదాపు మూడు వందల మంది ఉన్నారు. వారి జీతాలు ఈరోజు గ్రామ పంచాయతీలు పే చేయడం వలన వారికి సకాలంలో జీతాలు అందక చాలా ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. ఒకొక్కరి జీతాలు ఈరోజు దాదాపు ముప్పై వేల రూపాయలు తీసుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గ్రామ పంచాయతీ ఆదాయాలను దృష్టిలో పెట్టుకొని వారికి జీతాలు కూడా చెల్లింపులు చేయడం లేదు. దీనిని "010" అకౌంట్ ద్వారా ప్రభుత్వం ట్రెజరీ ఈరోజు ఏదైతే హెడ్ ఆఫ్ అకౌంట్ ఉందో "310311" ద్వారా జీతాలు చెల్లించాలని గతంలో పిఆర్ కమీషనర్‌గారు ఇటువంటి వారు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ ఏ కారణాల వలన అయినా గానీ గత నాలుగు సంవత్సరాలుగా జీతాలు రాకపోవడం వలన వారి జీతాలన్ని due గా ఉంటున్నాయి. పంచాయతీలు చెల్లించడం లేదు. అటువంటి స్వీపర్స్ కుటుంబాలన్నీ కూడా ఇబ్బంది పడుతున్నాయి. తక్షణం దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకొని "010" ద్వారా వారి జీతాలు చెల్లించాలని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాను.

ప్యానల్ చైర్మన్ : మినిస్టర్ ఫర్ పంచాయతీ రాజ్

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

ప్యానల్ చైర్మన్ : శ్రీ ఎన్ రామకృష్ణారెడ్డి గారు.

శ్రీ ఎన్ రామకృష్ణా రెడ్డి (అనపర్తి)ః ధన్యవాదాలు అధ్యక్షా, ప్రధానంగా ఈ మినుములు పండించిన రైతులకు గిట్టుబాటు ధర రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. 2016వ సంవత్సరంలో అయితే క్వింటాల్‌కి 14వేల రూపాయలు ధర వచ్చిన సందర్భంలో ఎక్కువ మంది రైతులు మినుములు సాగు చేయడానికి ఆసక్తి చూపడం జరిగింది. ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్లకి రూ. 400 ఉన్నా కూడా కొనుగోలు కేంద్రాలు పెద్దగా కొనుగోలు చేయలేని పరిస్థితికి ఈ ధర పడిపోయింది. మినుములు పండించిన రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. నాఫెడ్ ద్వారా 13వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేసి ఆపివేయడం జరిగింది. దానిపైన ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిని పరిశీలించి, కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానంగా తూర్పు గోదావరి జిల్లాలో తక్కువ పంట ఉండటం వలన ఈజిల్లాలో మినుములు కొనుగోలు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. నా నియోజకవర్గమైన తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలంలో అయితే ఖరీఫ్‌కి 4500ఎకరాల్లో మినుములు పండించడం జరిగింది. మరి రబికి వచ్చేసరికి 400ఎకరాలకు తగ్గిపోయింది. ఖరీఫ్‌లో 22500 క్వింటాళ్లు మినుము రావడం జరిగింది. రబీకి సంబంధించి 2,000 క్వింటాళ్లు మాత్రమే రావడం జరిగింది. అదేవిధంగా జగ్గంపేట, గండేపల్లి, రాజహోమం, ఇతర ప్రాంతాల్లో మినుములు పండించిన రైతులకు కొనుగోలు కేంద్రం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి సంబంధిత మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రయత్నం చేయాల్సిన అవసరముంది. లేని పక్షంలో పశ్చిమ గోదావరి జిల్లాకి అయినా దీనిని అనుసంధానం చేసినట్లయితే రైతులు ఈ ఇబ్బందుల నుంచి బయటపడతారని మీ ద్వారా సంబంధిత మంత్రిగారికి నేను తెలియజేస్తున్నాను. దీనిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన అంశాన్ని నోటు చేసుకున్నాను. సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తాను.

ప్యానల్ చైర్మన్ః శ్రీ కలమట వెంకట రమణ మూర్తి గారూ.

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు శ్రీకాకుళం జిల్లాలో గత పది సంవత్సరాలుగా లఖేరి అడవుల నుంచి వచ్చిన ఏనుగులు వలన పంట నష్టం, అలాగే ప్రాణనష్టాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. ఒడిశా నుంచి వచ్చిన ఏనుగులు రెండు బృందాలుగా విడిపోయి ఒక గ్రూప్‌లో నాలుగు, మరొక గ్రూప్‌లో ఏడు ఏనుగులతో ముఖ్యంగా ఒడిశా బోర్డరులో ఉన్న

పాతపట్నం నియోజవర్గం పైన ఎక్కువగా ప్రభావం చూపిస్తున్నాయి. దీని వల్ల పంట నష్టం మరియు ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోంది. ఇప్పటివరకు సుమారు 8మంది నుంచి 10మంది వరకు మా శ్రీకాకుళం జిల్లాలో చనిపోవడం జరిగింది. అదేవిధంగా మొన్న రాత్రి కూడా కొత్తూరు మండలం రాయల పంచాయతీలో కూడా ఒక మనిషిని కుమ్మి చంపేశాయి. ఒడిశాకి ఏనుగులను తరలించడంలో ఏ ప్రాబ్లం వచ్చిందో తెలియదు గానీ, ఆ అడవులకు తోలకపోవడం వలన ప్రాణ నష్టం మరియు పంట నష్టం జరుగుతోంది. వందలాది, వేలాది ఎకరాలు కుమ్మేసి పాడు చేస్తున్నాయి. దీనికి సంబంధించి వారికి పంట నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని, అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పించాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అలాగే ముఖ్యంగా పాతపట్నం నియోజవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. ఆ ఐదు మండలాల్లోని ప్రజల ప్రాణాలకి రక్షణ కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్యానల్ చైర్మన్ : మినిస్టర్ గారూ

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి వర్యులకు తెలియపరుస్తాను.

ప్యానల్ చైర్మన్ : శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ గారూ.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, ధన్యవాదాలు. చైర్‌లో మీరు చాలా అందంగా ఉన్నారు. మీరు కూడా ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్‌లు నడుపుతున్నారు. కాబట్టి ఈ కష్టాలు మీకు తెలుసు. ఈమధ్యకాలంలో మన రాష్ట్రంలో జరిగిన కొంతమంది స్టూడెంట్స్ సూసైడ్‌లను దృష్టిలో పెట్టుకొని ఈ విధానానే పూర్తిగా మార్చేశారు. "నడుస్తు నడుస్తూ భంగరడం" మాదిరిగా మన సిస్టంని తీసుకువెళ్లారు. గ్రేడింగ్ సిస్టం అని చెప్పి ఇంటర్మీడియట్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ 2017-18నుంచి మొదలు పెట్టారు. ర్యాకింగ్ సిస్టంకి బదులు ఇప్పుడు గ్రేడింగ్ సిస్టంకి తీసుకువెళ్లారు. గ్రేడ్స్ అని పాయింట్స్ అని పెట్టారు. ఇది బాగానే ఉంది. ఎందుకంటే pressure అయితే బాగా తగ్గుతుంది. ఫ్యాకల్టీ మీద అయితే బాగా తగ్గుతుంది. కానీ ఏదో ఒక రెండు సంస్థలను కంట్రోల్ చేయలేక ఈ పద్ధతి బాగోలేదని అనిపిస్తుంది. ఎందుకంటే ముఖ్యంగా 10+2 తర్వాత చాలా సర్వీసులకు ఎంప్లాయ్‌మెంట్‌లో ఎంట్రీలు ఉన్నాయి. గతంలో సిబిఎస్ఈ కూడా గ్రేడింగ్‌లో ఉండేది. సిస్టం యూనిఫాంగా ఉండాలని భారతదేశంలో 10+2ను మార్కింగ్ సిస్టం పెట్టారు. మరి ఈరోజు పక్క రాష్ట్రమైన తెలంగాణాలో కూడా మార్కింగ్ సిస్టం ఉంది. కానీ మన రాష్ట్రంలో గ్రేడింగ్ పెట్టడం వలన మన విద్యార్థులు ఏమి కోల్పోతున్నారో

మనం ఆలోచించుకోవాలి. సుమారు ఒక ముప్పై కాంపిటిటివ్ ఎగ్జామ్స్‌లో ఉద్యోగాలకు వెళ్లవలసిన ఎగ్జామ్స్ ఇవన్నీ మార్కులపైన ఆధారపడి ఉంటాయి. ఆన్‌లైన్ విధానంలోనే మనం అప్లికేషన్ పెట్టేటప్పుడు ఉదాహరణకి నేవెల్ ఇంజనీరింగ్ ఉందనుకుంటే 10+2 టెక్నికల్ ఎంట్రీ అని చెప్పి ఉంటే బిటెక్‌కి డైరెక్టు ఎంట్రీ ఇస్తారు. దానికి ఆన్‌లైన్ సిస్టంలో 75శాతం మార్కులు మ్యాథ్స్, ఫిజిక్స్‌లో, కెమిస్ట్రీలో ఉండాలని చెప్పి ఎలిజిబిలిటి క్రైటీరియా. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఏ మార్కులు చూపిస్తాం. 70శాతం అని చూపించకపోతే hall ticket originate చేయదు. అదేరకంగా ఇండియన్ Indian Armed Forces లో ముఖ్యంగా National Defence exams గానీ, యూపిఎ ఎగ్జామ్స్ గానీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ టెక్నికల్ గ్రూప్స్ గానీ, ఇండియన్ ఎయిర్ ఫోర్సు నాన్ టెక్నికల్ గ్రూప్స్ గానీ ఇవన్నీ 10+2లో 50శాతం కన్నా ఎక్కువ ఉండాలి. అలాగే ఇండియన్ నేవీ.... 60శాతం కన్నా ఎక్కువ ఉండాలి. అంటే అక్కడ మార్కులని అంటారు. ఈరోజు మనం గ్రేడ్ అని పెడితే ఆన్‌లైన్‌లో అంగీకరించదు. Deprive అవుతుంది.. ఆ రకంగా ఈరోజు ముఖ్యంగా CRPF exams అవి సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులకు మార్కులు అడుగుతున్నారు. ఈరకంగా ఆన్‌లైన్ ఎగ్జామ్స్ అన్నీ కోల్పోతున్నాం. After 10+2 ఎగ్జామ్స్‌కి బ్యాంకు పోస్టులకు కూడా మార్కులు. అదేవిధంగా special classes railway exams, railway non technical cadre లో కూడా after 10+2 ఉంది. అలాగే మెడికల్‌లో కూడా 10+2 ఉంది. Indian armed forces లో నర్సింగ్. ముఖ్యంగా మహిళలకు 10+2 మీద నర్సింగ్‌కి డైరెక్టు ఎంట్రీ మార్కుల పైన ఉంది. అదేమాదిరిగా టీచింగ్ జాబ్స్‌లో, Indian railway zone లో, అలాగే armed forces లో కూడా, intelligence bureau exams ఇలాగే చదువుకుంటూ వెళితే ఒక ముప్పై రకాల కాంపిటెటివ్ ఎగ్జామ్స్, ముఖ్యంగా జాబులు పొందడానికి ఆంధ్రరాష్ట్రానికి ఎలిజిబిలిటి లేకుండా మనం రాబోయే రోజుల్లో చాలా Deprive అవుతాం. ఎందుకు ఈ విధానాన్ని తీసుకువచ్చారో తెలియదు. దీని పైన special attention పెట్టి, దీనిపైన చర్చించి ఇమ్మిడియట్‌గా దీనిని రోల్ బ్యాక్ చేసుకోవాల్సిన పద్ధతి ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను. మీరు కాలేజీలు నడుపుతున్నారు. NRI.... మీకూ బాగా అర్థమవుతుంది. ఈ రకంగా స్టూడెంట్స్‌కి అదృష్టం కలిగించడం పోయి వాళ్లను నష్టపరచకూడదు. ఎందుకంటే వాళ్లకు పూర్తిగా కాన్ఫిడెన్స్ పోయింది. ఈరోజు 2మార్కులవి attempt చేయడం ఆపివేశారు. (బెల్) 65 నుంచి 75వస్తే A1 అంటున్నారు. So దాని కోసం కాంపిటేటివ్ పిల్లలు చదవలేకపోతే రాబోయే రోజుల్లో after engineering అవచ్చు, anytime his life to face the competitive exams. He has to be competitively proved. దీనిని దృష్టిలో పెట్టుకొని మార్చమని అడుగుతున్నాను.

ప్యానల్ చైర్మన్ ః మినిస్టర్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్

శ్రీ కాలవ శ్రీనివాసులు ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

ఉ.11.30

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు)ః అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ప్రతిష్టాత్మకంగా కృష్ణా పుష్కరాలు నిర్వహించాం. పుష్కర ఘాట్లు కూడా చాలా నిర్మించాం. అయితే అమరావతిలో జ్ఞానబుద్ధ ప్రాజెక్టుకు ఆనుకొని కోట్ల రూపాయల ఖర్చుతో పుష్కరఘాట్‌ను నిర్మించడం జరిగింది. అమరావతికి ప్రతి రోజూ వందల మంది యాత్రికులు, సెలవు రోజులలో వేల మంది యాత్రికులు వస్తున్నారు. కానీ పుష్కరఘాట్లు అపరిశుభ్రంగా, సెక్యూరిటీ లేకుండా ఉండడం వలన అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి అక్కడ పరిశుభ్రతను పాటించేలా, సెక్యూరిటీ కల్పించేలా చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధించి మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకొనేలా చూస్తాం.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం)ః అధ్యక్షా, మిమ్మల్ని అధ్యక్షస్థానంలో తాత్కాలికంగా అయినా చూస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ సమస్యను సభ్యులందరూ వినాలి. చంద్రన్న బీమా పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినది. ఈ పథకం కింద చనిపోయినవారికి రూ.5లక్షల భరోసా ఇవ్వడం జరుగుతున్నది. కానీ నా నియోజకవర్గంలో దురదృష్టవంతులు 19 మంది ఉన్నారు. చంద్రన్న బీమా కింద ఆ 19మంది ప్రాసెసింగ్ ఫీజుగా పదిహేను రూపాయలు కట్టారు. వారి దగ్గర రశీదులు కూడా ఉన్నాయి. వారు చనిపోయిన తరవాత వారి కుటుంబ సభ్యులు చంద్రన్న బీమా క్లెయిం గురించి వెళితే వారి పేర్లు ఆన్‌లైన్‌లో కనపడడంలేదు కాబట్టి క్లెయిం చేయలేమని అధికారులు చెబుతున్నారు. వారు చేసిన తప్పు ఏమిటి? వారి దగ్గర డబ్బులు చెల్లించినట్లు రశీదు ఉంది. అదేమైనా సృష్టించారా అంటే కాదు. అయిదారు నెలల క్రితం వారు డబ్బులు చెల్లించినట్లు రశీదులు కూడా ఉన్నాయి. కావున ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఇటువంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరముంది. ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లగా వారు చూస్తామని చెప్పారు గానీ సానుకూలంగా ఏమీ చర్యలు తీసుకోలేదు. ఆ 19 కుటుంబాల సభ్యులు ప్రతి రోజూ మా కార్యాలయానికి వస్తున్నారు. దీనిమీద సత్వరమే తగిన చర్యలు తీసుకొని 19 మంది కుటుంబాలకు న్యాయం చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మా నెల్లూరు జిల్లా డెల్టా ప్రాంతం కావున వరి ధాన్యానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన జిల్లా. ఇపుడు నెల్లూరు జిల్లాకు సంబంధించి రైతాంగం ఆరుగాలంపాటు కష్టపడి పండించిన వరి ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగానికి అనేకసార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినా ఇంతకు ముందు వరి ధాన్యానికి పుట్టి రూ.16వేలు ధర ఉంటే రైతుల చేతికి పంట వచ్చేనాటికి రూ.12,000 నుంచి రూ.12,500 మాత్రమే ఉంటుంది. రైతులు దళారీ వ్యవస్థవలన ఆర్థికంగా నష్టపోతున్నారు. మా జిల్లాలో జిలకర మసూరీ, బిపిటి, నెల్లూరు జిలకర రకాలను సాగుచేస్తున్నారు. వరి సాగుకు ఎకరాకు సుమారు రూ.35వేలు ఖర్చు అవుతుంది. అంత ఖర్చుపెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంవలన రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మోదీగారి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తరవాత రైతులకు ఒరగపెడతారని రైతులు భావించారు. కానీ వరికి మద్దతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేసింది. ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగారిని మాప్రాంత రైతులు కలిశారు. మీద్వారా గౌరవ ముఖ్య మంత్రిగారికి, వ్యవసాయశాఖమంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వరికి క్వింటాలుకు రూ.300 బోనస్‌గా ఇవ్వమని కోరుతున్నారు. రాష్ట్రప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బందులున్న మాట వాస్తవం. అయినప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు, వ్యవసాయశాఖమంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగారు పెద్ద మనసుతో తెలుగుదేశం ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా రైతుల సంక్షేమం, అభివృద్ధి గురించి కాంక్షించే ప్రభుత్వం కాబట్టి రైతులకు వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.300 బోనస్‌గా ఇస్తే పుట్టికి రూ.2400 అదనంగా ఇచ్చినట్లు అవుతుంది కాబట్టి తప్పని సరిగా దాని గురించి ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా రైతులు తమ వరి ధాన్యాన్ని అమ్ముకొనేలా అవకాశం కల్పించాలి. రైతుల ప్రయోజనాలు కాపాడడంలో ఎక్కడా రాజీపడకుండా రైతుల సంక్షేమం, అబివృద్ధికోసం ప్రభుత్వం కృషి చేస్తున్నది. రైతుల గురించి ఆలోచించి ప్రభుత్వం నిరంతరాయంగా రోజుకు ఏడు గంటల కరెంటు ఇస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.24వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారు. రైతులు పండించిన పంటను దళారుల నుంచి కాపాడి వాటికి గిట్టుబాటు ధర కల్పించడంతోబాటు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అధికారులను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన సంచులు ఇవ్వడంతో బాటు అవసరమైతే గోడౌన్లు ఏర్పాటుచేసి అన్ని విధాలుగా రైతుల పక్షాన నిలబడవలసిన అవసరముంది.

దీనిని తీవ్రమైన విషయంగా పరిగణించి తప్పనిసరిగా రైతులకు బోనస్ ప్రకటించమని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ (పిఠాపురం)ః అధ్యక్షా, మా నియోజకవర్గంలోని ఉప్పాడలో జెట్టి నిర్మాణానికి జనవరిలో టెండరు పిలుస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు టెండరు పిలవలేదు. తుని నుంచి కాకినాడ వరకు మత్స్యకారులకు కేంద్ర స్థానం ఉప్పాడ. వారు వేటాడిన మత్స్య సంపదను నిల్వ చేసుకోవడానికి సరైన సదుపాయాలు లేక చాలాతక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఉప్పాడలో ల్యాండింగ్ కూడా సమస్యగా ఉంది. కాబట్టి ఉప్పాడలో త్వరితగతిన జెట్టీని పూర్తి చేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి)ః అధ్యక్షా, మా కనిగిరి నియోజకవర్గం తీవ్ర వర్షాభావ ప్రాంతం. ఈ సంవత్సరమే కాదు గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక ప్రజలు వలస పోతున్నారు. ఉపాధి హామీ పనులు కూడా అంతంత మాత్రమే జరుగుతున్నందువల్ల మా నియోజకవర్గంనుంచి చాలా మంది వలస పోతున్నారు. మొదటి బడ్జెట్‌లోనే ముఖ్యమంత్రిగారు కనిగిరి నియోజకవర్గానికి నిమ్జ్ ఎస్ ఈజడ్‌ను మంజూరు చేశారు. ఆ నిమ్జ్ పనులు ఎపుడు మొదలుపెడతారు? ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా ఎటువంటి నిధులు కేటాయించలేదు. ఈ సంవత్సరం కొన్ని నిధులైనా కేటాయించి ఈ సంవత్సరం అయినా నిమ్జ్ పనులు ప్రారంభించాలని మీద్వారా కోరుతున్నాను. నిమ్జ్ వస్తే తప్ప కనిగిరి నియోజకవర్గంగానీ, పక్కనున్న ఉదయగిరి నియోజకవర్గంగానీ, పశ్చిమ ప్రకాశం జిల్లానుంచి వలసలు ఆగవు. కాబట్టి నిమ్జ్‌కు కొంతైనా నిధులు కేటాయించాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

11.40 AM

అదేవిధంగా వెలుగొండ ప్రాజెక్టుకు నీళ్లు వస్తే తప్పితే.. ఈ వర్షాభావ ప్రభావం వల్ల ఎటువంటి.. వర్షాలు లేనందున నీళ్లు ఎక్కడా లేవు. చెరువులన్నీ కూడా ఎండిపోయి ఉన్నాయి. వెలుగొండ ప్రాజెక్టు కోసం మా

నియోజకవర్గానికి కాలువలు ఎప్పుడైతే తవ్వుతారో, ఆ కాలువల నుంచి అన్ని చెరువులకు కూడా నీటిని సరఫరా చేస్తే బాగుంటుందని మీ ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

ప్యానల్ చైర్మన్ : మినిష్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : తప్పకుండా అధ్యక్షా, తగిన చర్యలు తీసుకుంటాం.

ప్యానల్ చైర్మన్ : పల్లె రఘునాథ రెడ్డి గారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, అనంతపురం జిల్లాలో పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లో 20 మండలాల్లో 2015వ సంవత్సరం డిసెంబర్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల 15,000 హెక్టార్లల్లో మరీముఖ్యంగా వేరశెనగ, కంది, ఉలవ, సజ్జ పంటలతోపాటు వాణిజ్య పంటలైన కూరగాయలు, ఉద్యానవన పంటలైన మామిడి, బొప్పాయి, చీని పంటలు పూర్తిగా నశించాయి. అప్పట్లో వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్న పుల్లారావు గారు, నేను స్వయంగా పరిశీలించాం. ఆ నష్టాలు, రైతుల కష్టాలు చూశాం. తప్పకుండా పంటనష్టం ఇస్తామని అప్పటి మంత్రి గారు హామీ ఇచ్చారు. అధికారుల అంచనా ప్రకారం రూ.23.082 కోట్లు అయ్యింది. దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుంది. రైతులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఏవిధంగా హామీ ఇచ్చిందో ఆ మొత్తం నిధులు మంజూరు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్యానల్ చైర్మన్ : మినిష్టర్ గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా. తగు చర్యలు తీసుకుంటాం.

ప్యానల్ చైర్మన్ : శ్రీమతి పి. సుజాత గారూ.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): ధన్యవాదాలు అధ్యక్షా, రైతు దేశానికి వెన్నుముక. అలాంటి రైతు సంతోషంగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు దగ్గరుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులన్నింటిని కూడా త్వరితగతిన పూర్తి చేసే పనిలో ఉన్నారు. అందులో భాగంగానే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ఒకటి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం

రైతులందరూ కూడా భూములు ఇచ్చారు. అయితే అక్కడ ఎకరం రూ.20 లక్షల నుండి రూ.30 లక్షల దాకా పలుకుతోంది. చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాలు నా నియోజకవర్గం పరిధి కిందకు వస్తాయి. అయితే చింతలపూడికి సంబంధించి అక్కడి రైతులకు.. కొన్ని గ్రామాలలో రైతులకు రూ.12.50 లక్షలు ఇచ్చారని కొంచెం అసంతృప్తితో ఉన్నారు. సంబంధిత మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి రైతులు ఫుల్ సపోర్ట్ చేస్తున్నారు. అయితే మాకు రూ.12.50 లక్షలు ఇస్తున్నారు కాబట్టి, మేము మరలా కొనుక్కోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని నష్టపరిహారం పెంచమని వారు కొంచెం ఆందోళన చేస్తున్నారు. సంబంధిత మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు సహృదయంతో నష్టపరిహారం పెంచాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

చింతలపూడి నుంచి లిఫ్ట్ కృష్ణా జిల్లాకు వెళుతుంది. అక్కడ పది గ్రామాలకు నీరు వెళ్లే అవకాశం లేదు. కాబట్టి కాంతంపాలెం గ్రామం దగ్గర సబ్ లిఫ్ట్ ఏర్పాటుచేసినట్లైతే దాదాపు 12,000 ఎకరాలకు నీరు అందించినవారమవుతాం, తద్వారా ఆరు వేల మంది రైతులకు మనం లబ్ధిచేకూర్చిన వారమవుతాం. సహృదయంతో మన్నించి, సబ్ లిఫ్ట్ ఏర్పాటుచేయాల్సిందిగా కోరుతున్నాం.

అదేవిధంగా లింగపాలెం మండలంలో కూడా ఒక సమస్య వచ్చింది. అలైన్‌మెంట్ ద్వారా కాలువ పక్కన కాలువలు తీస్తున్నారు. దాని ద్వారా చిన్న, సన్నకారు రైతులు కొద్ధిగా ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా. తగు చర్యలు తీసుకుంటాం.

PANEL CHAIRMAN: Now, Tea Break for 10 minutes.

(Then the House adjourned for Tea-Break at 11.44AM)

12.00 noon

**(విరామనంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.12.02 లకు సమావేశమైంది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

మిస్టర్ స్పీకర్ : బడ్జెట్ పైన చర్చ. శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారూ..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి)ః అధ్యక్షా మీకు ధన్యవాదాలు. ఈ సభలో బడ్జెట్ మీద మాట్లాడటానికి రెండోసారి అవకాశం కల్పించిన ఈ సభకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలుపుకుంటూ, తెలుగుదేశం ప్రభుత్వానికి ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి రాజకీయ పార్టీ కూడా ఒక సిద్ధాంతంతో ప్రారంభమై ఒక మ్యానిఫెస్టోని తయారు చేసుకోవడమనేది ఆనవాయితి. అలాంటి మ్యానిఫెస్టోని రూపొందించడంలో ప్రజల యొక్క ఆలోనలకు అనుగుణంగా, సమాజ అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని, ఒక ఖురాన్ లాగా, ఒక బైబిల్ లాగా, ఒక భగవద్గీతలాగా రూపొందించిన బడ్జెట్ ఈ బడ్జెట్, ప్రజల బడ్జెట్. సంక్షేమానికి పెద్ద పీట వేసిన బడ్జెట్‌గా పరిగణించుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా నాలుగు సంవత్సరాల ప్రభుత్వం కృషి, 40 సంవత్సరాల ముఖ్యమంత్రి గారి యొక్క అనుభవం, 10 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి గారి ప్రావీణ్యత ఈ బడ్జెట్‌లో అడుగడుగునా కనిపిస్తోందనే దాంట్లో సందేహం లేదు. ఈ బడ్జెట్‌ని చూస్తే ఏమనిపిస్తుందంటే, ఇలాంటి ప్రయాణం కఠినమైనది, ఏదో ఒక సమస్య వస్తూనే ఉంటుంది, ప్రభుత్వం వాస్తవాలను గ్రహించి ఎదుర్కొన్నప్పుడే సంతోషం అనే రహస్యం ఇమిడి ఉంటుందని ఒక గొప్ప తాత్విక వేత్త చెప్పిన మాట ఈ సందర్భంగా నాకు గుర్తుకొస్తున్నాయి. ఒక లక్షా 91 వేల 63 కోట్ల రూపాయలతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విధానం. అందులో మిగులు వ్యయంతో కూడిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం చాలా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. ఈరోజు మనం ఒక్కసారి ఈ రాష్ట్ర అవతరణ జరిగిన సందర్భం, విభజన జరిగిన సందర్భం, ఈ రాష్ట్రానికి ఉన్న సమస్యలు, ఆర్థిక పరమైన సమస్యలు, సామాజిక పరమైన సమస్యలు, బౌగోళిక పరమైన సమస్యలు, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ఎన్నో సమస్యలు ఉన్న ఈ రాష్ట్రానికి, కేంద్రం ఎంతో పెద్దఎత్తున సహాయపడుతుందని ఆలోచన చేసి, మనం సంకీర్ణంలో ఉన్నప్పుడు గానీ, ఎన్నికల ముందు గానీ, ఆ రోజున ప్రభుత్వంలో ఉన్న కేంద్రం గానీ, ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న ఈనాటి కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గానీ, వీరిద్దరి యొక్క ఆలోచనలు ఆరోజున ఈ రాష్ట్ర విభజన అని మనం గుర్తుకు తెచ్చుకోవాల్సిన సందర్భం.

అలాంటి సందర్భంలో వీళ్లు ఈరోజున ప్రవర్తించే తీరు చాలా కష్టతరంగా, చాలా బాధాకరంగా ఉంది. ఈరోజు కష్టమనేది, బాధ అనేది తెలుగుదేశం ప్రభుత్వానికి కాదు. ఈ రాష్ట్ర ప్రజలు యావన్మంది కూడా బాధపడే సన్నివేశం ఈరోజున స్పష్టంగా కనబడుతోంది. కేంద్ర సహాయం అడగటం లేదు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు, చట్టంలో పొందుపరచిన హామీలను నెరవేర్చే విధానంలో కేంద్రం యొక్క ఆలోచనలను చూస్తుంటే, "మొదళ్లు నరికి చిగుళ్లకు నీళ్లు పోయడానికి" చేసే ప్రయత్నంలాగా కనబడుతోంది తప్ప, ఏ రకంగా కూడా ఈ రాష్ట్ర ప్రజలను ఆదుకునే పరిస్థితి ఎక్కడా కనబడటం లేదు.

ఏదో.. మేము సహాయం చేశాము, ఇక్కడ ఇన్ని ప్రాజెక్టులను ఇచ్చాం, ఈ ప్రాజెక్టుకి ఇంత ఇచ్చాం, లేకపోతే ఇక్కడ ఇన్ని ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్‌ని ఇచ్చాము. ఇదా అధ్యక్షా.. ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులేమిటి? ఈ రాష్ట్రానికి ఉన్న అవసరాలు ఏమిటి? ఈ రాష్ట్రాన్ని ఆదుకోవాలంటే, ఏ రకమైన సహాయం చేయాలి? ఇదే సందర్భంలో ఇతర రాష్ట్రాలకు మీరు ఏ రకమైన సహాయం చేస్తున్నారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందా లేదా అనేది ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. అయితే మిగతా రాష్ట్రాల విషయంలో కేంద్ర ప్రభుత్వం చేసే ఆలోచన విధానానికి, మన రాష్ట్రానికి సహాయం చేసే విషయంలో కేంద్రం చేసే ఆలోచనా విధానానికి చాలా హాస్యాస్పదంగా ఆందోళనకరంగా అనిపిస్తోంది. ఒక ప్రక్క స్పెషల్ స్టేటస్‌ని ఇవ్వమని మేము అడగలేదు. ఆ రోజున స్వయంగా ఎవరైతే ఆనాటి ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎవరైతే ఆ రోజున ప్రతిపక్షంగా ఉండి ఈ రోజున ప్రభుత్వంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, ఈ రెండు పార్టీలు ఒకే మాటతో ఈ రాష్ట్ర విభజనను చేస్తూ, ఒకరికంటే ఒకరు పోటీ పడి ఒకరు అయిదు సంవత్సరాలు ఈ యొక్క రాష్ట్రానికి ఆర్థిక పరంగా, సామాజిక పరంగా అన్ని అంశాల్లో సహాయం చేయాలని మాట్లాడిన మాటకు, ఆనాడు ప్రతిపక్షంగా ఉండి ఈనాడు ఎవరైతే కేంద్రంలో పరిపాలనలో ఉన్నారో, ఈనాటి పాలకులు 10 సంవత్సరాలు ఇవ్వాలని చెప్పిన సన్నివేశాన్ని ఒక్కసారి గుర్తుకు తెస్తున్నాను.

ఆ మాటలన్నీ ఏమైపోయాయి? ఒక అత్యున్నతమైన సభలో మాట్లాడిన పెద్దలు, ఆ మాటలకు చట్టాలు రూపొందించబడ్డాయా లేవా అని చెప్పే అంశాలు అక్కడక్కడ వినబడుతూ ఉంటే ఎంత బాధాకరం. ఈనాడు ఇది ఒక ఉన్నతమైన సభ. ఈ ఉన్నతమైన సభలో ఏ సభ్యుడు మాట్లాడినా మినిట్స్‌లో రికార్డ్ అవుతాయి. ఆ రికార్డ్ అయిన అంశాలకు ప్రాధాన్యత సంతరించుకోకపోతే, ఇది శాసనాలను చేసే సభ.. ప్రతి మాట శాసనంగా మారే సభలో, అలాంటి అత్యున్నమైన సభలో మాట్లాడిన మాటలకు విలువ లేకుండా నీరుగార్చడానికి ప్రయత్నం జరుగుతుంటే ఇది Constitutional Violation కాదా అని అడుగుతున్నాను. It is a breakdown of the Constitution. It has to be reared by the Central Government. ఇలాంటి తరుణం ఎక్కడ కూడా ఎప్పుడు కూడా వాటిల్లకూడదు. ఈ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగం అనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం మర్చిపోతోందని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

12.10 PM

ఇవాళ అలాంటి పరిస్థితుల్లో కూడా ఈ నాలుగు సంవత్సరాలు కూడా ఏ రకంగా పరిపాలన చేశామనేదానికి, ప్రజలకు బాధ్యతగా, ప్రజల యొక్క అవసరాను గుర్తించి ఈరోజున పరిపాలన చేస్తోన్న ముఖ్యమంత్రి గారు. ఈరోజున ఒక దార్శనీకత్వంతో రాష్ట్రంలో పరిపాలన జరుగుతోంది. ఒకరకంగా ఈరోజున చూస్తే, ఇవాళ రెవెన్యూ మిగులు. రూ.5,235.24 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టడమంటే ఈ ప్రభుత్వం యొక్క సంకల్ప బలం. ఏ రకమైన ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. అభివృద్ధి వైపుగా ముందుకు తీసుకువెళ్తూ, దారిద్ర్యాన్ని ఏ రకంగా తగ్గించాలి అని ఆలోచించి, సమాజంలో అట్టడుగు అనాదిగా అణగదొక్కుతోన్న బడుగు, బలహీన వర్గాలను అన్ని రకాలుగా ఏ విధంగా పైకి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అవినీతిని ఏ రకంగా అంతమొందించాలి. అభివృద్ధిని ఏ రకంగా సాధించాలి. వాటిని ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుని ఇవాళ ఏడు మిషన్స్‌ను, ఐదు గ్రిడ్స్‌ను ఏర్పాటుచేసుకుంది. అదే విధంగా ఐదు ప్రసార సాధనాలను ప్రభుత్వం ఏర్పాటుచేసుకుంది. వాటినన్నంటితో కలిపి సమ్మిళిత అభివృద్ధిని సాధిస్తూ ఈ రాష్ట్రంలో తలసరి ఆదాయం 2014వ సంవత్సరంలో రూ.1,02,000/- లుంటే, ఈ రోజున రూ. 1,42,000/- లు దాదాపుగా తలసరి ఆదాయాన్ని తీసుకువచ్చిన రాష్ట్రం మనది. దాదాపు రూ.35 వేల తలసరి ఆదాయాన్ని మనం పెంచుకున్నాం. ఇంత గర్భ దారిద్ర్యంలో కూడా, ఇంత ఆర్థిక వెసులుబాటు లేకున్నా కూడా, కేంద్ర ప్రభుత్వం సహాయం చేయనప్పటికి కూడా ఎక్కడ కూడా ఒక అడుగు కూడా వెనక్కు వేయకుండా, సమస్యలను సవాళ్లుగా తీసుకుని ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు దూరదృష్టితో ఏ రకమైన విధానంతో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలని చెప్పి అనేక రకాలుగా, అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని దారిద్ర్యాన్ని తొలగించే విధంగా, అవినీతిని అంతమొందించే విధంగా ఈరోజున ఒక సిస్టమ్స్‌ను క్రియేట్ చేసుకుంటున్న ఈ వ్యవస్థలో ఇదొక ప్రతిష్టాత్మకమైన ఒక అంశంగా నేను భావించాల్సినటువంటి ఒక అంశం. అంటే, ఈరోజున Real Time Governance ను ఒకసారి చూడండి. మనం ఏ రకమైన విధానాన్ని అవలంభించుకుంటున్నాం. ఎక్కడ ఏది జరిగినా కూడా, ప్రతి క్షణం ఏమి జరుగుతుందో కూడా తెలుసుకునే విధంగా, వెంటనే వాళ్లకు తెలిపేలాగా, అంతేగాకుండా ప్రజల యొక్క సమస్యలను తెలుసుకునే విధంగా ఏదైనా సమస్య వస్తే, వెంటనే పరిష్కారం కాకుండా ఉంటే, వెంటనే టోల్ ఫ్రి నంబర్ 1100 కు ఫోన్ చేసి వెంటనే ప్రభుత్వానికి తెలిపే విధంగా, అదే విధంగా ప్రభుత్వం సత్వరమే స్పందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఇలాంటి ఎన్నో అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ బడ్జెట్‌ను మనం ప్రవేశపెట్టుకుంటున్నామంటే, ఆ బడ్జెట్ యొక్క ఫలితాలు, ఆ బడ్జెట్ యొక్క ఫలాలు ఈ యొక్క సామాన్య ప్రజానీకానికి, సమాజంలో ఉన్న ఐదు కోట్ల ఆంధ్రులకు అందే విధంగా ఈరోజున

మనం బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకున్నాం. ఇదే సందర్భంలో మరి ఈరోజున sustainable growth గురించి ఆలోచన చేయడం జరిగింది. ఏ రకంగా ఈ sustainable growth అనేది ఉంటుందనేది కూడా చాలా స్పష్టంగా బడ్జెట్‌లో మనం పొందుపర్చుకోవడం జరిగింది. వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరిగింది. అదే విధంగా ఇరిగేషన్‌కు, ఇండస్ట్రీస్‌కు పెద్దపీట వేయడం జరిగింది.

అదే విధంగా ఈరోజున Ease of doing Business. అధ్యక్షా, ఇవాళ ఒక రకంగా చెప్పాలంటే, ఈ రాష్ట్రానికి ఒక పేరు వస్తుందంటే, ఈ రాష్ట్రం అక్షర మాలలోనే కాకుండా అభివృద్ధి వైపున కూడా ఈరోజున రాష్ట్రం మొట్ట మొదటి స్థానాన్ని సంపాదించుకునే దిశవైపున వెళ్తోంది. అదే విధంగా ఈరోజున Ease of doing Business విషయంలో కూడా ప్రపంచ బ్యాంకు డి.ఐ.పి.పి. నిర్వహించిన సర్వేలో కూడా మన రాష్ట్రం అగ్రగామిగా ఉండే విధంగా తయారైంది. అంతేగాకుండా A.P. Public Services Delivery Guarantee Act, 2017 ను కూడా తీసుకురావడం జరిగింది. ఆ రకంగా మన రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే విధంగా ఉన్న పరిశ్రమలకు ఇన్సెంటీవ్స్‌ను ప్రభుత్వం ఇస్తోంది. ఎక్కడ కూడా పరిశ్రమలు sick కాకుండా చూసుకుంటున్నాం. అయితే, ఈ సందర్భంలో ఒకసారి గతాన్ని కూడా మనం ఆలోచించాలి. పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ఎన్ని ఇండస్ట్రీస్‌ను మన రాష్ట్రంలో మూసివేశారు? కరెంటు కొరత వల్ల, ఇన్సెంటీవ్స్ లేకపోవడం, పారిశ్రామిక ప్రోత్సాహం లేకపోవడం వల్ల రాష్ట్రంలో ఆనాడు ఎన్నో పరిశ్రమలు మూతపడిపోయిన సన్నివేశాల్ని కూడా, తద్వారా ఎన్నో లక్షల మంది ఉపాధిని కోల్పోయిన పరిస్థితిని కూడా మనం ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరముంది. "బాబు వస్తే జాబు వస్తుంది అని" ఎన్నికల మేనిఫెస్టోలో మనం చెప్పాం. ఇవాళ జాబు రావడానికి ఈ నూతన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత చేసే ప్రయత్నాలను ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఎన్ని సమ్మిట్స్‌ను మనం నిర్వహించుకున్నాం. ఎంత మందిని ఆహ్వానించాం. ఈ గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్ని చోట్లకు పయనించారు. 365 రోజులు సంవత్సరానికి ఉంటే, అది 700 రోజులుగా మార్చుకున్న ఏకైక నాయకుడు ఈ భారత దేశంలో ఉన్నారూ అంటే, వారు నారా చంద్రబాబు నాయుడు గారనే విషయాన్ని ఈ సందర్భంలో మనం చెప్పుకోవాలి.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

రాత్రనక, పగలనక, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, ఈ రాష్ట్రంలో పేదరికాన్ని పోగొట్టడానికి ఆయన ప్రయాణించిన సన్నివేశాలను మనం గుర్తుకు తెచ్చుకోవాలి. ఒక అమెరికా దేశానికి పోతేనో, లేకపోతే ఒక

సింగపూర్‌కు పోతేనో, లేకపోతే ఒక దావోస్‌కు పోతేనో ఆయన పర్యటనలను మనం చూసినట్లైతే Day and Night వారు కష్టపడ్డారు. ఎవరి కోసం? ఈ రాష్ట్రానికి ఇండస్ట్రీస్ తీసుకురావాలనే ఉద్దేశంతో వారి పర్యటనలు సాగాయి. ఈ రాష్ట్రానికి ఇండస్ట్రీస్ తీసుకురావాలి, ఈ రాష్ట్రానికి ఇండస్ట్రీస్ తీసుకువచ్చి, ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెట్టినట్లైతే ఉత్పాదకతతో పాటు ఉపాధి కూడా కల్పించబడుతోంది. ఆ రకంగా ఈ రోజున రాష్ట్రవ్యాప్తంగా 33 లక్షల ఉద్యోగాలకు ఒక అర్హత తీసుకువచ్చే విధంగా, దాదాపుగా 9,361 మెగా ప్రాజెక్టులను తీసుకువచ్చే విధంగా ఈ రాష్ట్రంలో ఒక అంకురార్పణ జరిగిందనేది మనం మరచిపోకూడదు.

ఈ రోజున Tax incentives. ఒకవేళ కేంద్రం సహాయం చేసినట్లైతే మన రాష్ట్రానికి tax incentives వస్తాయి. మంచి atmosphere ను క్రియేట్ చేయడానికి మన ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఒక visionary thinking తో ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఆలోచన చేసి, ఈరోజున ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టే అంశానికి కూడా తూట్లు పొడవడానికి ఈరోజున కొంత మంది నాయకులు ప్రయత్నిస్తున్నారు.

అధ్యక్షా, అంతేకాకుండా ఆర్థికంగా మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండస్ట్రీస్‌తో పాటు మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయం పైన ఆధారపడినటువంటి రాష్ట్రం. వ్యవసాయరంగాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ఏ రకంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోంది. ఇవాళ జాతీయ స్థూల ఆదాయం 3% ఉంటే, ఈ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధిని మనం పరిగణనలోకి తీసుకున్నట్లైతే more than 17% ఉంది. ఎంత వ్యత్యాసం ఉంది. 70 యేళ్లు ఈ రాష్ట్రంలో పరిపాలన జరిగితే, ఈ నాలుగు సంవత్సరాలు పరిపాలించిన విధానం కష్టాల్లో కూడా సమస్యలను సవాళ్లుగా తీసుకుని ప్రతిష్టాత్మకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపే విధానాన్ని ఒకసారి ఆలోచించాలి. ఇవాళ ఈ రాష్ట్రంలో కూడా వ్యవసాయానికి 35.91% వృద్ధిని తీసుకువస్తూ రూ.12,350.00 కోట్లు allocate చేయడం జరిగింది. యాంత్రీకరణ తీసుకువచ్చాం. గతంలో ఎవరు కూడా ఈ సాహసం చేయలేదు. ఇవాళ యాంత్రీకరణ ద్వారా కొన్ని వందల కోట్ల రూపాయలు రైతులకు వ్యవసాయాన్ని వెసులుబాటుగా తీసుకురావడానికి, వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకురావడానికి, వ్యవసాయంలో వచ్చే మార్పులకు అనుగుణంగా వ్యవసాయాన్ని కొనసాగించడానికి ఇవాళ సుభాష్ పాలేకర్ లాంటి శాస్త్రవేత్తలను ఈ రాష్ట్రానికి పిలిపించుకుని ఏ రకమైన వ్యవసాయం ఈరోజున కాలుష్యం లేకుండా, మానవాళిని కాపాడుకునే విధంగా పంటల యొక్క అభివృద్ధిని సాధిస్తూ దానికి తగ్గ M.S.P. లను మద్ధతు ధరను కూడా మనం పంటకు ఇస్తున్నాం. మద్ధతు ధర లేని సందర్భంలో ప్రభుత్వమే

స్వయంగా ఆ పంటల్ని కొనుగోలు చేసిన సందర్భాలు ఈ నాలుగేళ్లలో అనేకం ఉన్నాయి. మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసింది. అదే విధంగా జొన్నలు, పసుపు, మిర్చి వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈరకంగా చెప్పుకుంటూ పోతే, మినుములు, పెసలు వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎప్పుడు ఏది అవసరమైతే ఎక్కడ కూడా రైతులు ఇబ్బంది పడకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వం స్పందించిన అంశాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాల్సిన అంశం. అంతే కాకుండా ఈరోజున ప్రభుత్వం రైతు బంధు పథకం క్రింద ట్రాక్టర్లను ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు కూడా ప్రభుత్వం ట్రాక్టర్లను ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా కౌలుదారులకు అర్హత కల్పించాం. రుణ అర్హత కల్పించాం. గతంతో పోలిస్తే, ప్రస్తుతం ఎంతో లబ్ధి చేకూరేలాగా, ఎంతో మందిక లబ్ధి చేకూర్చేవిధంగా ప్రభుత్వం ఈరోజున కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది.

ఈ రకంగా చూసుకున్నట్లైతే ఇరిగేషన్ ఒకటి. ఏదైతే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ప్రతి నీటి బొట్టును కూడా ఒడిసి పట్టాలని ప్రయత్నించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి గారే. మనం పొగుడుకోవడం కాదు గానీ, జాతీయ జల విధానమని చెప్పి మా చిన్నప్పటి నుంచి అందరూ చెప్పేవాళ్లు. మేం చదువుకుంటున్నప్పుడు అంటూ ఉండేవాళ్లు. కావేరి టు గంగా అంటూ చెబుతూ ఉండేవాళ్లు. కానీ, ఎక్కడ కూడా కనబడేది కాదు. కానీ, మొట్టమొదటిసారిగా నదుల అనుసంధానం చేయడం అనే ప్రక్రియకు నాంది పలికిన అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని చెప్పి ఈ సందర్భంగా మనం చెప్పుకోవాలి.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఒక ప్రక్కన కృష్ణా జలాశయాలైనటువంటి పైనున్న శ్రీశైలం ప్రాజెక్టు గానీ, నాగార్జున సాగర్ గానీ, పులిచింతల ప్రాజెక్టు గానీ, ఆయా ప్రాజెక్టుల్లో నీళ్లు లేని పరిస్థితుల్లో మొత్తం కృష్ణా నదీ తీర పరివాహక ప్రాంతంలో ఉన్న రైతాంగం అంతా కూడా ఏమిటనే విధంగా వ్యవసాయ రంగం ప్రశ్నార్థకంగా మారే సందర్భంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి ఆలోచించి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడైతే జరుగుతుందో అప్పుడే ఈ రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందనే ఆలోచన చేసినటువంటి ముఖ్యమంత్రి గారు దాంట్లో భాగంగానే పట్టిసీమ నిర్మాణం చేపట్టడం జరిగింది.

12.20 PM

పట్టిసీమ ప్రాజెక్టులో ఈ 3 సంవత్సరాలు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, రైతు గానీ, రైతు కూలీ గానీ, ఎంత లాభం పొందారనేది గణాంకాల రూపంలో మనందరికీ తెలుసు. పట్టిసీమ ప్రాజెక్టును కూడా వద్దని చెప్పిన ప్రతిపక్షం మన రాష్ట్రంలో నేడు ఉంది. ఈరోజు చాలా భయంకరమైన స్థితి మన రాష్ట్రంలో ఉంది. అనేక భ్రమలు, మోసపూరితమైన మాటలతో వారు ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఆనాడు తండ్రి చనిపోయిన నాటినుంచి ఈనాటి వరకూ కూడా కేవలం ముఖ్యమంత్రి కావాలనే దురుద్దేశంతో తప్ప ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో గానీ, ఈ రాష్ట్రప్రజల యొక్క అభివృద్ధి గురించి ఆలోచించడం గానీ ఎక్కడైనా, ఎప్పుడైనా చేసిన సందర్భం ఉందేమో ఒక్కసారి మనం ఆలోచించవలసిన అవసరముంది. ఈ రాష్ట్ర విభజన జరిగిన సమయంలో ఆయన పాత్ర గురించి ఒక్కసారి మనం గుర్తుతెచ్చుకోవాలి. పార్లమెంటు హాలులో మన పార్టీకి చెందిన శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి గారి వంటి సభ్యులు పార్లమెంటు సభ్యులుగా ఉంటే, ఆనాడు తలుపులు మూసి రాష్ట్రవిభజన జరుగుతూ ఉంటే, మన సభ్యులు తన్నులు తింటూవుంటే, పార్లమెంటులో ఈయన పాత్ర ఆనాడు ఎక్కడ ఉంది? ఈయన పాత్ర ఏరకంగా ఉందో ఈ రాష్ట్రప్రజలు గమనించడం లేదా?

అధ్యక్షా, రాష్ట్రవిభజన జరిగిన తర్వాత మన రాష్ట్రానికి రాజధాని లేదు. రాజధాని కోసం ల్యాండ్ పూలింగ్ జరుగుతూ ఉంటే, ఆ ల్యాండ్ పూలింగ్‌లో ఈయన పాత్ర ఏమిటి? ఆయన అడుగడుగునా అడ్డుపడ్డారు. రాజధాని నగరం ఇక్కడ వద్దని ల్యాండ్ పూలింగ్‌కు అడ్డుపడ్డారు. ఈ రాష్ట్రంలో వీళ్లు భాగస్వాములు కారా? వీళ్లు కూడా ప్రజాప్రతినిధులు కాబట్టి నేడు ఈ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి అవసరం ఉండి, ఆవశ్యకత ఉండి ఈ రాష్ట్ర రాజధాని కోసం శంకుస్థాపన జరిగితే స్వయంగా మంత్రులు వెళ్లి పిలిచినా కూడా తలుపులు వేసుకుని బయటకు రాని ప్రతిపక్షనేత ఈరోజు ఈ రాష్ట్రం కోసం మాట్లాడుతున్నాడంటే సభ్యసమాజం సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అటువంటి పరిస్థితిలో ఆయన ఉన్నారు. ఆనాడు రాజధాని నిర్మాణం కోసం శంకుస్థాపన కూడా జరిగింది.

అధ్యక్షా, రుణమాఫీ వద్దని ప్రతిపక్షనేత చెప్పారు. రుణమాఫీ వద్దని మాత్రమే కాక అది వీలుకాదని కూడా ఆయన చెప్పారు. నేడు రుణమాఫీ అమలులో ఎక్కడా ఒక్కపైసా కూడా అవినీతికి ఆస్కారం లేకుండా ఎవరైతే నిజమైన లబ్ధిదారులున్నారో వారికి రూ. 24 వేలకోట్లకు పైగా రుణమాఫీ చేసిన ఘనత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కుతుందని చెప్పుకోక తప్పదు. ఈ రుణమాఫీ పథకం విషయంలో కేంద్రప్రభుత్వం యొక్క వైఖరి గురించి కూడా చెప్పాలి. రుణమాఫీ పథకానికి కూడా సహకరించాలని ఆనాడు మేము వారిని అడిగాము. రాష్ట్ర పునర్విభజన చట్టంలో లేదు, మేము చేయలేమని వారు చెప్పడం జరిగింది. అదే కేంద్రప్రభుత్వం ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో గెలవడానికి రుణమాఫీ పథకాన్ని ప్రకటించిన సందర్భాన్ని ఒకసారి తమరిద్వారా నేను గుర్తుకు తెస్తున్నాను. నేడు మన మార్గాన్నే మిగతా రాష్ట్రాలు కూడా అవలంబిస్తున్నాయి. నేడు మహారాష్ట్రలో 50 వేలమంది రైతులు

అసెంబ్లీని ముట్టడిస్తున్నారు. ఈ భారతదేశం నేడు ఎంత అయోమయ పరిస్థితిలో ఉందో ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరముంది. నేడు రాష్ట్రంలో రైతు యొక్క ప్రయోజనాలను కాపాడడానికి రైతు యొక్క కన్నీరు పుడమితల్లిపై రాలకూడదని, ఆత్మహత్యలు జరగకూడదని ఒక మహోన్నతమైన ఆలోచన చేసిన ముఖ్యమంత్రి గారి ఆలోచనకు తూట్లు పొడవడానికి ప్రయత్నిస్తే, మడమ తిప్పని వీరుడిగా, అన్న మాటను నిలబెట్టుకోవడానికి, ఆనాడు రైతులకు ఏవైతే హామీలను ఇచ్చారో, రైతులను ఆదుకంటామని చెప్పారో, ఒక్కొక్క రైతుకు రూ.1.50 లక్షలు ఇచ్చిన ఘనత రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది. ఆ విధంగా రైతులను ఆదుకోవడం వల్లనే ఈ రెండు సంవత్సరాలలో రైతు ఆత్మహత్యలు చాలావరకూ తగ్గాయి. ఆనాడు ఈ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా తీసుకెళతాను, ఈ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మారుస్తానని చెప్పిన శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి గారి హయాంలోని 10 సంవత్సరాల్లో ఎన్ని ఆత్మహత్యలు జరిగాయో ఒకసారి గుర్తుతెచ్చుకోవలసిన అవసరముందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కానీ, ఈరోజు గత 3 లేదా 4 సంవత్సరాల నుంచి ఆత్మహత్యల మాట ఎక్కడా వినపడడం లేదు. ఎక్కడైనా దురదృష్టవశాత్తూ ఏదైనా జరిగినా కూడా ఆ రైతును ఆదుకోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ప్రజల యొక్క ఆలోచనలను, వారి కోసం ఏవిధమైన విధానాలను అవలంబించాలో ఒక నినాదంగా తీసుకోవడమే కాకుండా వాటిని అమలుచేసిన విధానం వారి సంక్షేమం కోసం బడ్జెటులో నిధులను కేటాయించడం ద్వారా కనపడుతోందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. యాంత్రీకరణతో పాటు ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడానికి, కాలుష్యం లేని వ్యవసాయాన్ని రూపొందించడానికి ఎన్నో రకాలైన ప్రయత్నాలు రాష్ట్రప్రభుత్వం చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, గృహావసరాల కోసం 24X7 విద్యుత్, నిరంతరం ఎక్కడా విద్యుత్ కొరత లేకుండా, రైతాంగానికి 7 గంటల విద్యుత్ సరఫరా, పారిశ్రామిక రంగానికి విద్యుత్‌సరఫరా, ఎక్కడా కూడా పరిశ్రమలు మూతపడుతున్నాయనే భావన లేకుండా వారికి అవసరమైన విద్యుచ్ఛక్తిని అందించడమే కాకుండా పారిశ్రామికంగా రాయితీలు ఇవ్వడమే కాకుండా, ప్రోత్సాహకాలు ఇవ్వడమే కాకుండా ఈరోజు విద్యుత్ రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోంది. ప్రతి నిత్యం వెలుగు లేనిదే ఈ సమాజమంతా చీకటిగా మారుతుంది. అందువల్ల ఆ వెలుగును నింపడం కోసం, చీకటిని తొలగించడం కోసం నేడు ప్రత్యామ్నాయంగా సౌరవిద్యుత్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఏవిధంగా మంచిగా చేయగలుగుతామని దూరదృష్టితో ఆలోచించి ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల నుంచి ఈనాటి వరకూ విద్యుత్ కొరత లేకుండా ఏర్పాటు చేసుకోవడం మనకే సాధ్యమైందని ఈ సందర్భంగా తమరిద్వారా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, ఓడరేవులనేవి ప్రపంచ వాణిజ్యంలో ప్రవేశించడానికి మార్గాలు. మనకు నేడున్న చిన్నచిన్న పోర్టుల ద్వారానే దాదాపు 130 లక్షల టన్నుల వాణిజ్యం జరుగుతోంది. అందుచేతనే, మనం

పోర్టులను పెంచుకోవాలని ప్రయత్నం చేస్తున్నాము. భావనపాడు పోర్టు, మచిలీపట్నం పోర్టు లాంటివన్నీ కూడా పెరగడం వల్ల వాణిజ్యం పెరుగుతుంది. దానివల్ల మన రాష్ట్రానికి పెద్దపెద్ద పరిశ్రమలు, మల్టీనేషనల్ ప్రాజెక్టులు వస్తాయి. సింగపూర్, హాంకాంగ్ లాంటి దేశాలు అంతర్జాతీయ స్థాయిలో సముద్ర జలాల మధ్యలో ఉన్నాయి కాబట్టి వ్యాపారం మొత్తం వాటిద్వారా జరుగుతుంది కాబట్టి అక్కడ పోర్టులు బాగా అభివృద్ధి చేయబడ్డాయి. అదే విధానంలో మనం కూడా ఒక అడుగు ముందుకు ఎందుకు వేయలేమనే ఆలోచనతో మన ముఖ్యమంత్రి గారు పోర్టులను కూడా అభివృద్ధి చేయాలని ఈరోజు ప్రయత్నించడం జరుగుతోందని తమరిద్వారా నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు మన రాష్ట్రంలో అవినీతిని తగ్గించాలనే ప్రయత్నం కూడా చేయడం జరుగుతోంది. అంతా ఒక సిస్టమ్ ప్రకారం జరిగితేనే తప్ప అవినీతిని తగ్గించలేము. కేవలం మాటలతో అవినీతిని తగ్గించలేము. గతంలో జలయజ్ఞం ధనయజ్ఞంగా, ఎస్.ఇ.జడ్.ల పేరుతో కొన్ని లక్షల కోట్లు అవినీతిని, కొన్ని లక్షల ఎకరాలను కబ్జా చేయడం మనం చూడడం జరిగింది. వీటన్నింటినీ పూర్తిగా తగ్గించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మంచి ఆలోచనలతో ముందుకు వెళ్లడం జరుగుతోంది. విభజన జరిగిన రాష్ట్రం, లోటుబడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం, ఎన్నో రకాల సమస్యలతో ఉన్న ఈ రాష్ట్రం అజాగ్రత్తగా ఉండకూడదని, అభద్రతా భావం కలగకూడదని, ప్రతి నిమిషం ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలని ఎన్నో రకాల విధానాలను క్రియేట్ చేసుకోవడం వల్లనే ఈరోజు సంక్షేమ రంగంలో మరియు పారిశ్రామిక రంగంలో నూతన విధానాలను ప్రవేశపెట్టడం జరుగుతోంది.

12.30 PM

ఈనాడు ఎన్నోరకాలైన విధానాలను సృష్టించుకున్నాం. ఈరోజు సంక్షేమంలో విధానాన్ని సృష్టించుకన్నాం, అభివృద్ధిలో విధానాన్ని సృష్టించుకున్నాం, పారిప్రామిక విధానాన్ని సృష్టించుకున్నాం. గతంలో పెన్షన్లు ఇస్తే, ఒక్కొక్క జిల్లాలో రెండు, మూడు కోట్ల రూపాయలు నష్టం జరుగుతుంటే పట్టించుకున్న నాథుడు లేడు, ఒక సంక్షేమం గురించి ఆలోచిస్తే పేదవాడికి అందే సంక్షేమం పేదవాడికి అందకుండా పోతుంది అధ్యక్షా. ఈ రోజున యాభై అయిదు లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామంటే ఒకటవ తేదీ నాటికి ఎన్ని పెన్షన్లు ఇచ్చాం, రెండవ తేదీ నాటికి ఎన్ని పెన్షన్లు ఇచ్చాం, మూడవ తేదీ నాటికి ఎన్ని ఇచ్చాం, గంటగంటకు తెలుసుకునే సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేసుకున్నాం. విధానాన్ని రూపొందించుకున్నాం అధ్యక్షా. పౌర సరఫరాల శాఖలో ఈ-పోస్‌లు అనిచెప్పి మిషన్స్ పెట్టారు. ఈరోజు బయోమెట్రిక్ విధానం ద్వారా బియ్యం తీసుకునే విధానం తీసుకువచ్చాం. ఎవరు ఆ బియ్యాన్ని అమ్ముకోకుండా చూసే విధానం, ఎవరైతే లబ్ధిదారుడు ఉన్నారో ఆ లబ్ధి దారునుకి చేరే విధానం ఈ రకమైన విధానాలను రూపొందించాం, అవినీతిని తగ్గించేందుకే రూపొందించాము అధ్యక్షా. ఎప్పుడైతే

అవినీతిని తగ్గించగలుగుతామో, ఎప్పుడైతే సంక్షేమాన్ని సరైన లబ్ధిదారునికి చేర్చగలుగుతామో కచ్చితంగా అభివృద్ధి సాధ్యమవుతుందనిచెప్పి పేదరికాన్ని పోగొట్టగలిగినప్పుడు పెట్టుబడులను పెట్టుకున్నప్పుడు ఉన్నవాటిని అన్నింటినీ సస్టైనబిలిటీకి తీసుకొచ్చుకున్నప్పుడు కచ్చితంగా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పి భావించిన వక్తి చంద్రబాబు నాయుడు గారు.

పేదరికంలో పుట్టడం పొరపాటు ఏమో, పేదరికంలో జీవించ కూడదనే లక్ష్యంగా పెట్టుకున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఆ లక్ష్యంతోనే ప్రతీ అంశాన్ని కూడా పేదవారి విషయంలో మధ్య దళారీలు లేకుండా లబ్ధి చెందే విధంగా ఈనాడు విధానాలను రూపొందించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం.

ఈనాడు సంక్షేమం గురించి చెప్పాల్సిన అవసరం ఉంది. సంక్షేమం గురించి చెప్పాల్సి వస్తే, బీసీ సంక్షేమం, ఈ బడ్జెట్‌లో గత ఏడాదికంటే 23శాతం అధికంగా కేటాయించాం. కేటాయించడంతోపాటు 11 బీసీ కార్పోరేషన్స్ ఏవైతే ఉన్నాయో ఆ బీసీ కార్పోరేషన్స్‌కు రూ.550 కోట్లు కేటాయించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే అనిచెప్పి మనవి చేస్తున్నాను. అంతే కాదు చేతివృత్తులు ఎవరైతే అనాధిగా చేతి వృత్తి పనులు చేసుకుంటున్న కుమ్మరి, కమ్మరి, వడ్రంగి పనివారందరకూ రూ.750కోట్లుతో రికార్డు స్థాయిలో గతంలో ఎన్నడూ లేని విధంగా, గతంలోని ప్రభుత్వాలన్నింటిలోనూ, గడచిన 70 సంవత్సరాల్లో 21 సంవత్సరాలు తప్ప మిగిలిన కాలం అంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఏరోజూ కూడా బీసీల యెక్క సంక్షేమం గురించి ఆలోచించలేదు. తెలుగుదేశం పార్టీకి వెన్నెముక ఎవరు అనేది స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఆరోజు చెప్పారు.. బీసీలే ఈ తెలుగుదేశం పార్టీకి వెన్నెముకలు అని చెప్పారు. చెప్పడమే కాకుండా వారికి న్యాయం జరిగేలా ఈరోజు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ విషయంలోనూ, విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను చదువుకునేందుకు ఒక్కో విద్యార్థికి రూ.10లక్షలు చొప్పున కల్పించి, అవకాశం ఇచ్చి బీసీలకు సహాయపడే ప్రభుత్వం ఇదే అధ్యక్షా. అంతే కాకుండా గత నాలుగు సంవత్సరాల్లో కూడా బీసీల సంక్షేమం కోసం రూ.13,052 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. అంతే కాకుండా విద్య, విద్యకు ఒక ప్రాధాన్యత ఉంది అధ్యక్షా.

కేవలం విద్య అని చెప్పుకుంటేనే అది సాధ్యపడదని కేవలం విద్య ఒక వర్గానికో, వర్ణానికో సంబంధించిన అంశం కాదు, విద్య అంటే అందరికీ అందాలి, విద్య అందినప్పుడే ఈ సమాజం అభివృద్ధి చెందుతుంది. అప్పుడే పేదరికం తొలగింపుకు ఆస్కారం ఏర్పడుతుందని నమ్మిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అధ్యక్ష. అందుకనే విద్యకు పెద్దపీట వేయడమే కాకుండా సమాజంలో వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలు ఉన్నారో వారందరకూ కేటాయించడమే కాకుండా వాళ్లకు విద్యావకాశాలను మెరుగుపరచిన ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు గారు. అదేవిధంగా

గిరిజనుల సంక్షేమం కోసం కూడా కేటాయింపులే కాకుండా ఇక్కడ ఖర్చు అధ్యక్షా.. వారికి వైద్యం, విద్యను అందించే విషయంలో ప్రత్యేకంగా గిరిజన పుత్రికలకు ఆర్థిక సహాయం అందించేందుకు కాని, వారి ఇళ్లలో పెళ్లిళ్లను మన ఇళ్లలో పెళ్లిళ్లతో సమానంగా వారికి పెళ్లి చేసే విధానంలో కాని ఈరోజున ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది ఈ ప్రభుత్వం.

అధ్యక్షా ఈరోజున ఎస్సీల గురించి మనం కొద్దిగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు గారిని.. ఒక్కొక్కసారి బాధ కూడా కలుగుతుంటుంది. ఎందుకు బాధ కలుగుతుంటుందంటే నా వ్యక్తిగత అభిప్రాయం అధ్యక్షా., రాజకీయాల్లో ఎవరము కూడా సాహసం చేయము. ఎందుకు సాహసం చేయము అంటే సామాజిక అంశాలు అన్నా కూడా ఎవరము కూడా ఈ 70 సంవత్సరాల భారతదేశ రాజకీయాల్లో ఎక్కడైనా సరే, ఏ నాయకుడుని అయినా సరే, ఎంత గొప్పగొప్ప నాయకుడుని అయినా సరే, ఆ నాయకుల పేర్లు మనం చెప్పుకున్నా కూడా సామాజిక అంశాల జోలికి పోయినా ఏ రాజకీయ నాయకుడుని కూడా ఈ భారతదేశంలో మనం చూడము. కానీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గతంలో ఈ ఎస్సీల విషయంలో కూడా మాదిగలు, మాలలు సంఖ్యా పరంగా ఉన్న ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని అందులో మాదిగలను కూడా మాలలతోపాటుగా పైకి తీసుకురావాలని చెప్పి, ఎక్కడా ఎవరికీ అన్యాయం జరగకూడదనిచెప్పి ఆనాడు మాదిగలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కేటాయిస్తే, దానిని సుప్రీంకోర్టులో కొట్టివేస్తే, గత పది సంవత్సరాలలో రాజశేఖర రెడ్డి ప్రభుత్వంలో కాని, కిరణ్ కుమార్‌రెడ్డి గారి ప్రభుత్వంలో కాని, రోశయ్యగారి ప్రభుత్వంలో కాని ఏనాడు కూడా మాదిగల గురించి ఆలోచించలేదు. కానీ మరళా అధికారంలోకి వచ్చిన తరువాత ఇది నా బాధ్యత అని చెప్పి జీ.ఓ ఎం.ఎస్ నం.25ను తీసుకువచ్చి మాదిగలకు న్యాయం జరిగేలాగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునేంతవరకు మాదిగలకు అన్యాయం జరుగకుండా చూసుకున్న వ్యక్తి సామాజిక అంశాల జోలికి వెళ్లి సమస్యలు ఒక్కొక్కసారి తెచ్చుకుంటున్నారేమో అన్న భావన ఒక్కొక్కసారి నాకు కలుగుతుంది. కానీ ఆయన వెనుకకు తిరిగి చూడటం లేదు.

నేను ఒక మనిషిగా జీవించడానికి, జన్మించడానికి ఒక అవకాశం ఇచ్చిన భగవంతునికి మిగతా సమస్యలు అని చెప్పి చిత్తశుద్ధితో ఆలోచించి పనిచేస్తున్న, పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆ రకంగా ఈరోజున కాపులకు కూడా రిజర్వేషన్లు 70 సంవత్సరాల పాలనలో ఈ రాష్ట్రంలో ఎంతమంది కాపులు లేరు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో ఎందుకు చేయలేకపోయారు, ఎందుకు మాట్లాడలేకపోయారు? గతంలో ఒకసారి కాపు రిజర్వేషన్లు ఇచ్చి వెనుకకు తీసుకున్న అంశం కూడా ఈరోజు మనం పరిగణలోకి తీసుకోవాలి. ఎన్నికల ప్రణాళికలో చెప్పాను కాబట్టి ఏకసభ్య కమిషన్ వేయడంతోపాటు, ఈరోజున వాళ్లకు విద్య, ఉపాధిలో రిజర్వేషన్లు కేటాయించడంతోపాటు కాపు, బలిజ, వంటరి తెగలకు కేటాయించాలని, న్యాయం చేయాలని సమాజంలో సంఖ్యాబలం ఉన్న కాపు కులస్తులకు న్యాయం జరగాలన్న ఆలోచన చేసిన విధానం ఈయనది. అయితే ఆ ఆలోచనకు తూట్లు పొడవడానికి ఈరోజున మన ప్రతిపక్ష నేత సిగ్గుపడాలి, అక్కడకు పోయి ఆ మాటలు చెబుతున్నారు.

కాపులను రెచ్చగొట్టడానికి ప్రయత్నించారు. అక్కడ జరిగిన సంఘటనలను ఒక్కసారి గుర్తు తెచ్చుకుంటే.. మనం ఒక ప్రక్కన ఏకసభ్య కమిషన్ వేసి కాపులను ఏ రకంగా బీసీల యొక్క హక్కులకు విఘాతం కలుగకుండా, బీసీలకు ఎక్కడా అన్యాయం జరుగకుండా ఒక ప్రయత్నం మనం చేస్తుంటే, అక్కడ కాపులను రెచ్చగొట్టిన విధానం మనం ఒక్కసారి గుర్తుతెచ్చుకోవాలి. అంతే కాకుండా బీసీల దగ్గరకు పోయి మీకు అన్యాయం జరుగుతుందని చెప్పి అక్కడ రెచ్చగొట్టడం ప్రాంతీయ తత్వాన్ని ఎక్కడకు పోతే అక్కడ.. ఈ రోజున ప్రతిపక్ష నేతగా చెప్పుకోడానికి సిగ్గుపడాలి. ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన ప్రతిపక్ష నేత కాపాడకపోగా తెలంగాణా ప్రాంతానికి పోయి, రాయలసీమ ప్రాంతానికి పోయి, రాయలసీమకు ముఖ్యమంత్రి నీళ్లు తీసుకుపోతున్నారు మీ నీటిని ఎక్కువుగా వినియోగించుకుంటున్నారని చెప్పిన ప్రతిపక్ష నేత ఈనాటి ప్రతిపక్ష నేత అనిచెప్పి మనం చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. వీళ్లు ఈరోజున మన నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని విమర్శిస్తుంటే బాధ అనిపిస్తోంది.

ఏ అంశాల్లో మీరు విమర్శిస్తారు, అభివృద్ధి చేయలేదనా, సంక్షేమం అమలు చేయలేదనా, సామాజిక అంశాలు పరిగణలోకి తీసుకోలేదనా దేనిమీద మీరు విమర్శిస్తున్నారు. మీకు హక్కు ఏముందని ఈ సందర్భంలో మీరు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. దేనికోసం చెప్పాల్సి వస్తుందంటే కష్టాలను కాని, సమస్యలను కాని సవాలుగా తీసుకుని ఈరోజున రాష్ట్ర ప్రజల అభివృద్ధికోసం ఆలోచన చేస్తుంటే బ్రమలు కల్పించడానికి ఓదార్పు యాత్రలు అధ్యక్షా, ఏంటో నాకు అర్థం కాదు అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు చనిపోయి తొమ్మిది సంవత్సరాలు అయితే తొమ్మిది సంవత్సరాలలో 656మంది చనిపోతే వారిని ఓదార్చడానికి ఈ తొమ్మిది సంవత్సరాలు ఓదార్పు యాత్ర అంటూ తిరుగుతూనే ఉన్నారు. దీనికి అర్థం లేకుండా పోతుంది.

12.40PM.

ఈరోజున ఆ ఓదార్పు యాత్రలో నువ్వు (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) మాట్లాడే మాటలు. ఏ రోడ్డుకాడ పాట ఆ రోడ్డుకాడ పాడినట్టు ఉంది అధ్యక్షా. మనం చిన్నప్పుడు అనుకుంటూ ఉంటాము. ఆ ఇంటికి పోతే ఆ మాటలు, ఈ ఇంటికి పోతే ఈ మాటలు చెప్పుకునే వాళ్లు ఉంటారు. ఆ రకంగా బాధ్యత వహించాల్సిన నేత ఒక ప్రతిపక్ష నేత. అసలు చట్ట సభల మీద గౌరవం లేని నేత. ఇవాళ అసెంబ్లీ జరుగుతోంది. గతంలో అసెంబ్లీ జరిగింది. అసెంబ్లీకి రాను అను చెప్పే ప్రజా ప్రతినిధులను నేను ఎక్కడా చూడలేదు. It is the place to express the people's voice against the Government deeds. అలాంటి అవకాశాలను వదులుకొని ఎక్కడికో తిరుగుతూ, ఎవర్నో విమర్శించుకుంటూ, ఎట్లాగో బతకాలని నిర్ణయించుకున్న నీ విధానం..

అధ్యక్షా, ఈ సందర్భంలో నేను అడుగుతున్నాను. ఇవాళ ఈ వ్యక్తి "స్పెషల్ స్టేటస్" గురించి మాట్లాడుతున్నాడు. గతంలో రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఒక సందర్భంలో ప్రధానమంత్రి మోదీగారిని కలిశారు. ఆరోజున అందరూ కూడా ప్రశ్నించారు. మనమే ప్రశ్నించ లేదు. ఆరోజున పత్రికా విలేఖర్లు అందరూ కూడా ఎందుకు వెళ్లారు అని అడిగితే ఈ రాష్ట్రానికి "స్పెషల్ స్టేటస్" ఇస్తే మీకు మద్దతు పలుకుతామని చెప్పి చెప్పామన్నారు. కానీ ఆయన ఏ ప్రకటన చేయకుండానే, ఈ రాష్ట్రానికి ఈనాటి ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడుగారు, ఆనాటి రాష్ట్రపతి అభ్యర్థి ఈనాడు రాష్ట్రపతి అయిన రామ్‌నాథ్ కోవింద్‌గారు ఇద్దరూ కూడా పర్యటన చేయడం జరిగింది. పర్యటన చేస్తే ముందుగా హైదరాబాదులో కలిసిన వ్యక్తులు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వీళ్లే. ఆ తర్వాత ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో కూడా ముందుగా కలిసింది వీళ్లే. అంటే ఎందుకు చెబుతున్నానంటే, వీళ్లు "స్పెషల్ స్టేటస్" అడిగిన సందర్భం ఆనాటిది అయితే, స్పెషల్ స్టేటస్‌ని..

MR SPEAKER: Only 10 minutes, you have already taken 40 minutes time.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన అంశం. మీరు నాకు అవకాశం ఇవ్వాలి. 45 నిమిషాలు అని కాదు, ఇది చాలా చాలా తీవ్రమైన అంశం. ఇంకా బడ్జెట్ మీద చాలా విషయాలు మీ ముందు ఉంచాల్సిన అవసరం ఉంది.

మిష్టర్ స్పీకర్: ఇంకా చాలా మంది మాట్లాడాలి.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, అలాంటి సందర్భాన్ని (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) వీళ్లు వక్రీకరించి, "స్పెషల్ స్టేటస్" గురించి మేము కలిశామని చెప్పి, "స్పెషల్ స్టేటస్" గురించి ఏమీ మాట్లాడకపోయినా ఆనాటి కేంద్రప్రభుత్వానికి మీరు మద్దతు పలికారే, మేము ఆరోజు నుంచి ఈరోజు వరకూ కూడా స్పెషల్ స్టేటస్ గురించే మాట్లాడుతున్నాం, ముఖ్యమంత్రిగారే మాట్లాడటం లేదని చెప్పి వక్రీకరించటానికి ప్రయత్నిస్తున్నారు. ఆరోజు అయినా, ఈరోజు అయినా, 2014లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయకముందు అయినా, చేసిన తర్వాత అయినా ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతానని అనటంలో ఎలాంటి అవాస్తవం లేదని చెప్పి చెప్పటానికి, ఆనాడు ఏడు మండలాలకు సంబంధించి ఆర్డినెన్స్ తీసుకొచ్చిన అంశం దగ్గర్నుంచి, ఈనాటి వరకూ జరిగిన సన్నివేశాల్లో, సంకీర్ణంలో ఉన్నా కూడా, సహనంతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వ్యవహరించిన తీరును ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఆయన యొక్క ఆందోళన, ఆయన యొక్క బాధ, ఆయన యొక్క

ఆవేదన, ఈరోజున ఈ రాష్ట్ర ప్రజలు, ఏ ఒక్కరి కంటే కూడా ఎక్కువ బాధ కూడజేసుకున్నది, బాధ పడింది ఒక్క ముఖ్యమంత్రిగారే అని చెప్పుకోటానికి సందేహం లేదని చెప్పి ఈ సందర్భంగా మీద్వారా తెలియజేస్తున్నాను.

ఆ రకమైన ఒత్తిళ్లకు తలొగ్గుతూ ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా, ఏ రోజు అయినా పరిస్థితి మారుతుందేమని చూస్తే, ఈ రోజున నాల్గవసారి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా, ఏ పరిస్థితిలో కూడా ఈ రాష్ట్రం గురించి చర్చించకపోతే ఇది అప్రాప్రియేట్ టైం అని భావించి, ఈ రాష్ట్రం ఎవరి మీద ఆధారపడినా, పడకపోయినా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లే విధానంలో ఎలాంటి తేడాలు రావు అని చెప్పటానికి, సంకీర్ణంలో ఉన్నప్పుడు నువ్వు నడిచే విధానం కాదు అని చెప్పి చూపించటానికి చేసిన ప్రయత్నం ఈ రాజీనామాలు అని చెప్పి గుర్తుకు తెచ్చుకోవాలి. ఈరోజున భారతదేశ రాజకీయాల్లో ఒక మలుపు తిప్పిన వ్యక్తిగా, ఒక గౌరవం పొందిన వ్యక్తిగా, ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిగా, ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తే, చిన్న రాష్ట్రం అయినా కూడా ఎంతో సమన్వయంతో, సమయస్ఫూర్తితో లౌకికవాదాన్ని కాపాడుకుంటూ ఈ రాష్ట్రాన్ని ముందకు తీసుకెళ్తూ ఉంటే, ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధికి విఘాతం కల్పించేలాగ స్వపక్షం, విపక్షం అనేది లేకుండా అందరూ కూడా కేవలం ఒక్క ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తూ దించటానికి ప్రయత్నమే తప్పితే, ఈ రాష్ట్రం యొక్క అభివృద్ధి గురించి ఎవరి భాగం ఎంత అనేది తెలియజెప్పాల్సిన రోజు ఈరోజు వస్తోందని చెప్పి మీద్వారా మనవి చేసుకొంటున్నాను.

అంతేకాదు, ఈరోజున ఎస్సీలకు కేటాయించిన బడ్జెట్ రూ.11,228 కోట్లు. కేటాయించడమే కాకుండా భూమి లేని రైతులకు, ఇండ్ల స్థలాలు లేని ఎస్సీలకు కేటాయించే విధానం. గతంలో మనం అధికారంలో ఉన్నప్పుడు, ఆనాడు మీరు కూడా మంత్రిగా ఉన్నారు అధ్యక్షా. 1994 నుంచి 2004 వరకు ఉన్న ప్రభుత్వంలో ఆరోజున పట్టాలు ఇచ్చాము. ఆ తర్వాత ఎక్కడా కూడా పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవు. ఆ రోజున ఎవరికైతే ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు ఇచ్చామో, ఆ రోజుల్లోనే మెరకలు కూడా ఇచ్చాము. ఇవాల్టి వరకూ ఆరోజు ఎక్కడైనా మిగిలిపోయిన పట్టాలు ఏవైనా ఉంటే, వాటికి మెరకలు కూడా తోలించకుండా 10 సంవత్సరాలు పరిపాలించిన ఈ ప్రభుత్వం ప్రతీ సంవత్సరం కూడా బడ్జెట్ కేటాయింపులు ఎక్కువ చేసుకుంటూ ఎస్సీలకు, ఎస్టీలకు, ఆ రకంగా ప్రాధాన్యత ఇచ్చుకుంటూ, ఎవరైతే అన్నార్తులుగా ఉన్నారో, అలమటించిపోతున్నారో, అనగదొక్కబడుతున్నారో వాళ్లని పైకి తీసుకురావాలి, ఆ రకంగా పైకి తీసుకొచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి అని చెప్పి ఆలోచన చేశాము. అంతేకాకుండా,

అభివృద్ధి అంటే పేదరికాన్ని పోగొట్టడం. పేదరికం అంటే ఏదో సంక్షేమం చేయడం అని కాదు, ముఖ్యమంత్రిగారి యొక్క నూతన ఒరవడి, ఒక నూతన సృష్టి ఇది.

ఈరోజున వైద్యం. వైద్యం కంటే ముందు ఆరోగ్యం. ఆరోగ్యంగా ఉండాలి. చక్కటి జీవితాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. ఈరోజున లైఫ్ స్పాన్ పెరిగింది. యావరేజున 70 సంవత్సరాలు మానవుడు బతుకుతున్నాడు. ఈ 70 సంవత్సరాలు కూడా సుఖంగా, ఆరోగ్యంగా బతికే విధంగా, దీనితోపాటు ఉపాధి కల్పించబడాలనే ఒక ఆలోచన. ఉపాధి కల్పించబడాలంటే ఆరోగ్యం బాగుండాలి, విద్య ఇవ్వాలి. విద్యతో కూడిన ఆరోగ్యం, ఆరోగ్యంతో కూడిన ఏదైనా అవసరం అయినప్పుడు వైద్యం, ఇవన్నీ కూడా ప్రామాణికాలుగా తీసుకుని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలి, పేదరికాన్ని పోగొట్టాలని చెప్పి ఆలోచన చేసిన (బెల్స్) ముఖ్యమంత్రి. అందుకే వైద్యానికి కూడా పెద్ద పేట వేయటం జరిగింది. వైద్యానికి కూడా పెద్ద పేట వేయటమే కాకుండా, ఎక్కడెక్కడో మెడికల్ కాలేజీలు, హాస్పిటల్స్ వీటన్నిటినీ ఇంటర్‌లింక్ చేయటం, ఎక్కడైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయో అక్కడ పనిచేసే విధానం గాని, అక్కడ మందులు ఇచ్చే విధానం గాని, డాక్టర్లను పెట్టే విధానం గాని ఇవన్నీ కూడా ఒక స్పెషల్ డ్రైవ్ చేసుకుంటూ అను నిత్యం కూడా, ప్రతినిత్యం ఎక్కడ ఏం జరుగుతోంది అనేది నష్టం జరగకుండా, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు ఒక్కొక్కసారి నాకు బాధ కలుగుతూ ఉంటుంది. ప్రభుత్వంలో ఉండే మనం సమర్థించుకోకుండా అక్కడ ఎందుకు నష్టం జరిగిందీ అని చెప్పి గ్లేరింగ్‌గా పేపర్లో వస్తుంది. గతంలో వచ్చేది కాదు. కాంగ్రెస్ పరిపాలనలో ఎప్పుడూ కూడా ఆ రకమైన విమర్శలు వచ్చేవి కాదు. ఎక్కడైనా నష్టం జరిగితే వాళ్లూ వాళ్లూ మాట్లాడుకునేవాళ్లు తప్పితే బహిరంగపరిచేవాళ్లు కాదు. ఇవాళ ట్రాన్సపరెన్సీ. అదీ ముఖ్యమంత్రిగారిలో ఉన్న గొప్పతనం. నేను ఉండటమే కాకుండా అందరూ కూడా అదేరకంగా ఉండాలనే భావన. ఆ రకమైన ప్రభుత్వాన్ని నడపాలనే విధానం. ఆ రకమైన విధానం ఉండబట్టే ఈరోజు ఎక్కడ తప్పు చేసినా నీ, నా అనేది లేకుండా, బందు ప్రీతి లేకుండా, మిత్రత్వం అనేది లేకుండా, "ఎక్కడైనా సరే బావ గానీ వంగ తోట దగ్గర బావ కాదు" అని ఒక సామెత ఉంది. ఈరోజున ఆ రకంగా ముఖ్యమంత్రిగారు పరిపాలన దగ్గర మాత్రం నేను ఎవరితో రాజీ పడను. ఆ రకమైన పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి ఈనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు. (బెల్స్) అయిపోయింది అధ్యక్షా, జస్ట్ 5 నిమిషాల్లో ముగిస్తాను.

ఈరోజు అమరావతి. అమరావతి గురించి మనం ఒకసారి చెప్పుకోవాలి. It's a people's Capital. ఎందుకంటే భారతదేశంలో ఆచార్య వినోబా బావే దేశ యాటన చేశాడాంట. వాళ్లకి ఉన్నది

స్వచ్ఛంధంగా దానం చేశారని ఆరోజున ప్రజలు చెప్పుకోవటమన్నది చరిత్రలో, నా కళ్లతో అయితే చూడలేదు గానీ, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తెలుసుకున్న సత్యం. ఆ తర్వాత నేను చూసిన వ్యక్తుల్లో చంద్రబాబునాయుడుగారు ఒక పిలుపు ఇస్తే 35,000 ఎకరాల్ని రైతులు స్వచ్ఛంధంగా భూములు ఇవ్వడమంటే ఇది సామాన్యమైన విషయమా?

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

ఒక లాఠీ లేవలేదు, ఒక అశాంతి అంశం జరగలేదు. అలాంటి శాంతియుతమైన విధానంలో స్వచ్ఛంధంగా భూసమీకరణ జరిగితే, ల్యాండు పూలింగ్ జరిగితే, దానికి వక్రీకరించే విధానం చాలా సిగ్గుచేటు అధ్యక్షా. భ్రమలు కల్పిస్తూ ఉన్నారు. ఎందుకు ఇంత ల్యాండు అని చెబుతూ ఉన్నారు. అత్యంత సమర్థవంతంగా, శక్తివంతంగా ఈనాడు ఈ యొక్క గొప్ప పట్టణాన్ని, గ్రీన్ సిటీని ఇక్కడ నిర్మించాలని చెప్పి ఒక ప్రయత్నం జరుగుతుంటుంటే, మొత్తం ప్రపంచంలోనే అతి సుందరీకరణ పట్టణంగా, పర్యాటక కేంద్రంగా, ప్రధాన కేంద్రంగా ఈ రాష్ట్రాన్ని చూసి ఇతరులు ఓర్వలేని తనంగా ఆలోచించే పరిస్థితికి తీసుకొచ్చుకున్న రాజధాని అమరావతి అధ్యక్షా.

12.50 PM

మేము అనుకుంటున్నాం, భగవంతుడు ఇంకా ఐదేళ్లు సమయం ఇస్తే ఈ ప్రపంచ చిత్రపటంలో అమరావతి అనేది ఒక స్పెషాలిటి అనే రోజు రాబోతున్నదని ఈ సందర్భంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(బెల్)

ఉద్యోగుల సంక్షేమం, భారతదేశ సరిహద్దు ఏరకంగా ఉంటుందో, ఉద్యోగులకు, ప్రభుత్వానికి అలాంటి సరిహద్దు ఉండేది. ఎందుకు భారతదేశ సరిహద్దు అంటున్నానంటే సరిహద్దును ఎవరు కూడా మార్చలేరు. It is not possible, it can't be changed. అలాంటి strong differences between the employees and the Government ఉండే పరిస్థితి నుంచి, ఈ రాష్ట్రాన్ని కాపాడడానికి, సమైఖ్య ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగుల పాత్ర ప్రశంసించదగ్గ అంశం. అందుకనే ఈరోజు ఉద్యోగులకు ఒక ప్రత్యేకమైన రాయితీలాగా, ప్రభుత్వం రాగానే, ముఖ్యమంత్రి కాగానే మొదటి ఐదు సంతకాలలో ఒక సంతకం

రిటైర్‌మెంట్ వయస్సు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలు చేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది అధ్యక్షా.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ రకంగా ఉద్యోగుల సంక్షేమంతోపాటు.. 29 శాతం ఉన్న ఫిట్‌మెంట్‌ను 43 శాతానికి తీసుకొచ్చిన ఘనత ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదే.

(బెల్)

వారి సంక్షేమం కోసం ఎన్నో అంశాలు తీసుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి గురించి ఒకసారి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. 'India lives in villages' అని చెప్పుకుంటుంటాం. అంతేకాకుండా ఈరోజు మనం గమనించినట్లైతే, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, పూజ్యబాపూజి కలలు కన్న విధంగా గ్రామ స్వరాజ్యాలు తీసుకురావడానికి ఈరోజు నిరంతర ప్రయత్నం జరుగుతోంది. రోడ్లు వేసే విధానం గానీ, డ్రైయినేజ్ సిస్టం గానీ, మంచినీటి వ్యవస్థ గానీ, విద్యుదీకరణ గానీ, ఇటువంటి అంశాలనన్నింటిని కూడా మనం పరిగణనలోకి తీసుకుంటే.. కేటాయింపులు కూడా మనం చూసుకున్నట్లైతే చాలా గొప్ప కేటాయింపులు జరిగాయని మనవి చేస్తున్నాను.

ఈరోజు ఆర్థిక లోటు రూ.24,000 కోట్లు ఉంది. రెవెన్యూ మిగులు రూ.5,235 కోట్లు చూపించిన ఘనత, ఈనాటికి పది ఆర్థిక బడ్జెట్లు ప్రవేశపెట్టిన ఘనత శ్రీ యనమల రామకృష్ణుడు గారికి దక్కిందని మీకు మనవి చేస్తున్నాను. కొందరు తక్కువ చేసి మాట్లాడుతుంటారు, ఈయన ఏమి పెడతారని అనుకుంటుంటారు, కానీ అన్నీ సమర్థవంతంగా నిర్వహించుకుంటూ వచ్చే వ్యక్తి శ్రీ యనమల రామకృష్ణుడు గారు అని ఈ సందర్భంగా చెప్పుకోక తప్పదు అధ్యక్షా.

గత బడ్జెట్‌తో పోలిస్తే ఓవరాల్‌గా 21 శాతం ఎక్కువగా ఇచ్చి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలనే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా పట్టణాభివృద్ధికి కూడా 48.65 శాతం.. ఎందుకంటే పట్టణాల గురించి చెప్పుకోకపోతే ఈ బడ్జెట్‌కు నిజమైన సంపూర్ణత రాదు అనే ఉద్దేశంతో.. పట్టణాలలో అమృత్ ద్వారా మంచినీటి సదుపాయాలు గానీ, డ్రైయినేజ్ సిస్టం గానీ, గ్రీన్ సిటీస్‌ను గానీ,

విద్యుదీకరణ, వీటన్నింటిలో కూడా ఒక ప్రత్యేకత ఉంది. మనం ఈ నాలుగు సంవత్సరాలలో పరిపాలించిన విధానం, ఈ నాలుగో సంవత్సరం బడ్జెట్‌కు చాలా ప్రత్యేకత ఉంది.

(బెల్)

సంక్షేమానికి పెద్దపీట వేయడమే కాకుండా, అభివృద్ధితోపాటు ఈరోజు గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి, అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లాలి, అందరి అభివృద్ధే ఈ రాష్ట్ర అభివృద్ధి అని చెప్పి, కేంద్రం సహాయం చేయకపోయినా, కేంద్రం మన వెంట రాకపోయినా సరే, కేంద్రం మనలను కుదించాలని ప్రయత్నం చేసినా కూడా కుదించే పరిస్థితి లేకుండా, ఈ రాష్ట్రాన్ని ప్రతి అడుగు కూడా మనవైపు తిప్పుకొనేలాగ, అభివృద్ధి జరిగే లాగ ఈనాడు ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఈ అవకాశం కల్పించిన తమరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Ananda Rao garu, 15 minutes please.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు మరొక్కసారి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను. ఈ పదమూడు జిల్లాల కొత్త ఆంధ్ర రాష్ట్రం, ఈ బడ్జెట్‌ను చూసుకున్నప్పుడు, రైతులు గానీ, పేదలు గానీ, మహిళలు గానీ, పారిశ్రామిక పద్ధతి గానీ, యువత గానీ, ఈ అన్ని రంగాల్లోనూ ఈ నాలుగు సంవత్సరాల్లో ఒక నిర్ధిష్టమైన అభివృద్ధిని ముందుకు తీసుకొస్తూ, సంక్షేమాన్ని, అభివృద్ధిని, ఒక గొప్ప సిస్టంలో ఈ రాష్ట్రాన్ని నడిపించే విధానంలో ప్రభుత్వం బడ్జెట్‌ను రూపకల్పన చేయడం, ఈ బడ్జెట్‌ను ఈవిధంగా ముందుకు తీసుకురావడం వల్ల, ఈవాళ ఈ రాష్ట్ర ప్రజలు ఏదైతే ఆకాంక్షిస్తున్నారో, ఆ ప్రజల ఆకాంక్షలకు ఈ బడ్జెట్ అనుకూలంగా ఉందని ఈ సందర్భగా మీకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

ఈ బడ్జెట్ ఒక స్ఫూర్తివంతంగా, భవిష్యత్ అభివృద్ధి మార్గానికి ఒక నిర్దేశంగా ఉందని తెలియజేస్తున్నాను. రాష్ట్రం విడిపోయిన తరువాత ఏదైతే రూ.16,000 కోట్లు లోటు బడ్జెట్‌తో ఈ రాష్ట్రం ఉందో, అలాంటి ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు సక్రమంగా ఇవ్వకపోయినా, అనేక ఒడిదుడుకులు ఈ రాష్ట్రంలో ఉన్నా, కొత్త రాష్ట్రంలో పరిపాలన చేసుకోడానికి అవసరమైన విధానాలు, అవసరాలు ఇక్కడ లేకపోయినా, ఎందుకు ఈవాళ ఈ రాష్ట్రం double digit growth ను సాధిస్తూ ముందుకు పయనిస్తుందంటే దానికి ఒకే ఒక కారణం, సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం,

సమర్థవంతమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి ఉన్నారు కాబట్టే ఈరోజు ఈ రాష్ట్రం double digit growth గా పయనిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలుపుకుంటున్నాను.

కొత్త రాష్ట్రంలో ఈ రాష్ట్ర పరిపాలన ప్రారంభమైనపుడు ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం, రాష్ట్ర ప్రజల అవసరాలు తీరాలి, అలాగే సంక్షేమ రంగంలో ఈ రాష్ట్ర ప్రజలందరు కూడా సుఖసంతోషాలతో ఉండడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు గొప్ప నాయకత్వంతో, ఆయన అనుభవంతో, ఆయనకున్న సుదీర్ఘ పరిపాలనా విషయాలు, మేథస్సు, వీటన్నింటితో ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్లు, ఐదు క్యాంపెయిన్లు, ఈవిధంగా ఒక సిస్టమేటిక్‌గా, ఒక పద్ధతిగా, రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, ప్రజల అవసరాలను ముందుకు తీసుకుపోవడానికి, ఈ భారతదేశంలో ఎలాంటి పద్ధతి అవలంభిస్తున్నది ఏ రాష్ట్రమైన ఉందంటే అది ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే అది నారా చంద్రబాబు నాయుడు గారేనని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

ఈరోజు రూ.1,91,063 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో సంక్షేమ రంగం చూసుకున్నప్పుడు, అందులో అనేక విధాలుగా కనీ వినీ ఎరుగని రీతిలో, పరుసగా పదిసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం గౌరవ ఆర్థిక శాఖామాత్యులు యనమల రామకృష్ణుడు గారికి వచ్చిందంటే వారికి ధన్యవాదాలు అధ్యక్షా. ఆయనది మా సొంత జిల్లా అధ్యక్షా. గత బడ్జెట్‌తో పోల్చుకున్నప్పుడు ఈ బడ్జెట్ చూసుకుంటే అన్ని రంగాలకు, అన్ని విధాలుగా అవసరమైన నిధులను అత్యధికంగా కేటాయిస్తూ ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తరువాత, ప్రజలందరూ ఈ బడ్జెట్‌ను చూసిన తరువాత చాలా సంతోషంగా ఉన్నారు. అన్ని వర్గాల వారు ఈ రాష్ట్రంలో ఉన్నారంటే కారణం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఎన్నికల మేనిఫెస్టో అనేది రాజకీయ పార్టీకి ప్రజా వాగ్దానం అధ్యక్షా. అలాంటి ప్రజా వాగ్దానానికి సంబంధించి మేనిఫెస్టోలో పెట్టని విషయాలు.. ఉదాహరణకు చెప్పాలంటే గత పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ఒకే ఒక విషయం అధ్యక్షా, కాపులను బీసీల్లో పెడతామని ఆరోజు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు మేనిఫెస్టోలో పెట్టి పది సంవత్సరాలు అయినా ఆ మేనిఫెస్టోలో పెట్టిన ప్రధాన అంశాన్ని మరుగున పడేస్తే, అలాంటి సందర్భంలో ఈ రాష్ట్రంలో ఎవరూ కూడా ఉద్యమాలు చేయలేదు, అలాంటిది ఈరోజు ఏదైతే కాపుల కోసం మేనిఫెస్టోలో చెప్పారో తూ.చ. తప్పకుండా మేనిఫెస్టోలో కాపులకు రిజర్వేషన్

విషయం పెట్టడం గానీ, శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టడం గానీ, కేంద్రానికి పంపించడం గానీ, ఇవన్నీ చేయడంతోపాటు రైతాంగానికి రుణమాఫీ చేశారో, ఆ రుణమాఫీ మేనిఫెస్టోలో ప్రకటించింది కాకుండా అదనంగా వాణిజ్య పంటలకు కూడా చెల్లించడం జరిగింది.

కొత్తగా అనేక విధాలుగా, అనేక రకాలుగా మేనిఫెస్టోలో పెట్టిన, పెట్టని విషయాలు వందకు వంద శాతం.. ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చారో అన్నీ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అని ఈ సందర్భంగా తెలుపుతున్నాను.

1.00PM

ఈరోజు ఏదైతే రెండకెల అభివృద్ధి ఉందో, ఈ అభివృద్ధి 12శాతంతో పయనించాలని ముఖ్యమంత్రిగారు నిర్ధారణ చేసిన తరువాత ఆయన కృషి, పట్టుదల వల్ల వరుసగా చూస్తే 2014-15 వ సంవత్సరంలో 9.2శాతంగానీ, 2015-16 వ సంవత్సరంలో 9.6శాతంగానీ, 2016-17 వ సంవత్సరంలో 11.7 శాతం, 2017-18వ సంవత్సరంలో 1.31 శాతం వరుసగా ఈ డబుల్ డిజిట్ గ్రోత్‌ని ఈ రాష్ట్రం సాధిస్తున్నదంటే, మరి ఇవాళ ఒక్కటే కారణం. ఏ ప్రజలైతే ఈ రాష్ట్రంలో 2014వ సంవత్సరంలో ఎన్నికలు జరిగినప్పుడు ఒకపక్క వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 14కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి. ఎన్నికల్లో ఒకపక్కన ఉన్నప్పుడు మరొకపక్క శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఉన్నప్పుడు ఈ జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేస్తే ఈరాష్ట్రం అధోగతిపాలైపోతుంది, ఇతను వల్ల ఏమీ అవ్వదు, ఇతనికి దోచుకోవడం, దాచుకోవడమే తెలుసు. అదే అనుభవశాలి, పరిపాలనాదక్షుడు శ్రీ నారా చంద్ర బాబునాయుడు గారికి ఓటు వేస్తేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని, మన జీవితాలు బాగుపడతాయని చెప్పి ప్రజలు ఏవిధంగా అయితే ఈరోజు ఓటు వేశారో దానికి అనుగుణంగానే ఈ రోజు ఈ నాలుగు సంవత్సరాల్లో డబుల్ డిజిట్ గ్రోత్‌ని ఇవాళ ఈ రాష్ట్రం సాధిస్తుందంటే తెలుగుదేశం ప్రభుత్వం వల్ల, ముఖ్యమంత్రి గారి వల్ల ఈరాష్ట్ర ప్రజలకు ఉన్న విశ్వాసం మరొక్కసారి అంకెల ద్వారా రుజువైందని, అభివృద్ధి ద్వారా తెలిసిందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

ఈరోజు తలసరి ఆదాయం చూసుకుంటే, రాష్ట్రం ఏర్పడిన నాటికి లక్షా ఏడు వేల రూపాయలు. లక్షా ఏడువేల రూపాయలు ఉన్న తలసరి ఆదాయాన్ని 4సంవత్సరాల్లో ఈరోజు సుమారు 1లక్షా 42వేల రూపాయలకు పెరిగింది. ఈపెంపుకు కారణం ఒక రియల్‌టైం గవర్నెన్స్‌తో, ఒక నిష్టతో, ఒక నిబద్ధతతో ఈ ప్రభుత్వం బడ్జెటుని ప్రవేశపెట్టడం గానీ, నిర్ణయాలు తీసుకోవడం గానీ, నిధులు కేటాయించడం

గానీ, అభివృద్ధి పనులు చేయించడం గానీ, తద్వారా సాధ్యపడిందని తెలియజేస్తున్నాను. ఇప్పటికీ పక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే 30వేల రూపాయలు తలసరి ఆదాయం ఉంది కాబట్టి ఈ ముప్పై వేల రూపాయలు పెరగాలన్నా ఏదైతే ఆశించిన విధంగా రాబోయే రోజుల్లో ఈ భారతదేశంలో ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలంటే అది కేవలం భవిష్యత్తులో శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో మాత్రమే సాధ్యమని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

సంక్షేమానికి సంబంధించి, ఈరోజు బిసీ సోదరులకు, ఎవరైతే తెలుగుదేశం పార్టీకి ఈరాష్ట్రంలో అండగా ఉన్నారో అలాంటి బిసీల సోదరులకు సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టడం అనేది తెలుగుదేశం ప్రభుత్వం చేసింది. ఆ సబ్‌ప్లాన్‌లో ఈరోజు 12,200 కోట్ల రూపాయలు కేటాయిస్తూ గతంలో కంటే ఈరోజు అత్యధికంగా కేటాయింపులు చేసి అన్నింటికంటే ముఖ్యంగా కొన్ని వర్గాలు చూసుకుంటే ... రజకులకు ఈ సంవత్సర బడ్జెటులో సుమారుగా 70కోట్ల రూపాయలు. అంటే గత బడ్జెటుతో పొల్చుకున్నప్పుడు 10రెట్లు పైన ఇవాళ కేటాయింపులు చేశారు. అంటే ఎవరైతే ఈరాష్ట్రంలో రజక సోదరులు ఉన్నారో (బెల్) వారందరికీ కూడా భవిష్యత్తులో ఫలాలన్నీ అంది వారికి దోహదపడేలాగా ఇవాళ ఈ బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. అలాగే నాయి బ్రాహ్మణులకి 30కోట్ల రూపాయలు. అలాగే ఎంబిసిలకు ముప్పై కోట్ల రూపాయలు, బీసీ సంక్షేమానికి 6,231కోట్ల రూపాయలు, ఏదైతే ఈరోజు కాపు కార్పొరేషన్ పెట్టి, కాపు కమ్యూనిటీకి ఈ మూడు సంవత్సరాల్లో మూడు వేల కోట్ల రూపాయలు పైగా కేటాయిస్తే ఇది కూడా ఒక స్పష్టమైన విధానం. 2014వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఏర్పడక ముందు ఈ రాజ్యాంగం అమలు అయిన తరువాత ఇంతవరకు ఒక పేద కాపు సోదరుడు ఒక లోను తీసుకునే అవకాశం రాలేదు, లేకపోతే విదేశీ విద్య కోసం గానీ, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పోయే అవకాశం ఉండదు. ఇలాంటి ఈ మూడు గొప్ప నిర్ణయాల్ని ఈరోజు ఈరాష్ట్రంలో ఉన్న కాపు సోదరులందరూ పొందుతున్నారంటే కారణం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి వలనే సాధ్యపడిందని మీకు తెలియజేస్తున్నాను.

ఎస్సీ సంక్షేమం. ఎస్సీ సంక్షేమ విషయంలో ఏదైతే సబ్‌ప్లాన్ ఉందో, ఈనాడు సబ్ ప్లాన్‌కి గానీ, సంక్షేమానికి గానీ, విద్యకు గానీ, అన్నింటికి కలిపి ఈరోజు సుమారుగా 11వేల 228 కోట్ల రూపాయలను ఈరోజు కేటాయించారు. ఈ కేటాయింపులు గత బడ్జెటులో చూసుకుంటే 20శాతం పైనే కేటాయించారు. కానీ ఈవాళ ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్ల, ఈ బడ్జెట్ వల్ల ఎస్సీ వర్గాలకు ఏవిధంగా మేలు జరుగుతున్న విషయాన్ని కూడా మనం ఇక్కడ చర్చించుకోవాలి. ఎందుకంటే బడ్జెటు అయినా, పరిపాలన అయినా, ప్రజలకు మనం చేసే మేలును కూడా క్షుణ్ణంగా

చెప్పాల్సిన అవసరముంది. ఈరోజు ఎస్సీ సోదరులు చూసుకుంటే భూమి కొనుగోలు పథకానికి వంద కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ భూమి కొనుగోలు పథకానికి ఎకరానికి ఈరోజు 15లక్షల రూపాయలు కేటాయించారు. అంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చూసుకున్నప్పుడు నామ మాత్రంగా ఉండి ఎక్కడా ఎప్పుడూ, ఎవరికీ ఒక్క ఎకరం కూడా కొని ఇచ్చిన దాఖలాలు లేవు. అలాగే ఈరోజు చూసుకుంటే, డా.బి.ఆర్ అంబేడ్కర్ గారే లేకపోతే, ఆయన ఈ దేశంలో పుట్టకపోతే, దళిత వర్గాలకు గానీ, ఎస్టీలకు గానీ ఈరోజు ఈ దేశంలో ఈ ప్రభుత్వంలో ఇంత భాగస్వామ్యం లేదు. ఉద్యోగాలే లేవు. అంబేడ్కర్ గారి పేరున అమరావతిలో 20ఎకరాల్లో 97 కోట్ల రూపాయలతో 125అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ స్మృతి వనాన్ని గానీ , థియేటర్‌ని గానీ, ఒక లైబ్రరీని గానీ, ఉద్యానవనాన్ని గానీ ఇన్నిరకాలుగా ఏర్పాట్లు చేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబునాయుడు గారికి చెందుతుందని చెబుతున్నాను. ఈదేశంలో చాలా కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఎన్ని కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డా ఎక్కడా ఈవిధంగా అంబేడ్కర్‌ని గౌరవించని దాఖలాలు లేవు. అది తెలుగు వారికి మాత్రమే దక్కినటువంటి తెలుగురాష్ట్రంలో తె లుగు ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

జగజ్జీవన్ జ్యోతి పథకం ద్వారా ఎవరైతే పేద దళితులు ఉన్నారో ఈరోజు వారికి ఈ బడ్జెటులో 75యూనిట్ల కరెంటుని ఉచితంగా వాడుకోవడానికి పదిన్నర లక్షల కుటుంబాలకు ఈ రాష్ట్రంలో సదుపాయాలు కల్పిస్తున్న ప్రభుత్వం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అలాగే రెసిడెన్షియల్ స్కూల్స్. రెసిడెన్షియల్ విద్యావిధానానే ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిది. అంతకుముందు ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈవిధానం ప్రవేశపెట్టలేదు. విద్య ప్రకారంగా ఉద్యోగ ప్రకారంగా ఏదైనా అత్యధిక మేలు జరిగిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభు త్వానిదని స్పష్టంగా చెప్పవచ్చు.

ఎస్సీ కార్పొరేషన్‌లో గత కాంగ్రెస్ పదేళ్ల కాలంలో సంవత్సరానికి, రాష్ట్రం మొత్తం మీద వాళ్లు కేటాయించింది 60కోట్ల రూపాయలు. 60కోట్ల రూపాయలతో ఆ ఎస్సీ కార్పొరేషన్‌లో ఉద్యోగస్తుల జీతాలకు సరిపోయేది గానీ ఎస్సీ లబ్ధిదారులకు ఏమి మేలు లేదు. అలాగే ఒకవేళ మేలు చేసినా రూపాయి, అర్ధరూపాయి కేటాయించినా అది కూడా సబ్సీడీ ఎంతంటే కేవలం 30వేల రూపాయలు. అంటే ఒక ఎస్సీ సోదరుడు వ్యాపారం చేసుకోవడానికి లోను తీసుకుంటే కేవలం 30వేల రూపాయలు

సబ్సీడీ. అలాగే ఈ బడ్జెటు ద్వారా ఒక ఎస్సీ సోదరుడు లోను తీసుకొని ఒక వ్యాపారం పెట్టుకోవాలంటే అత్యధికంగా లక్షా ఇరవై వేల రూపాయలు సబ్సీడీ ఇస్తున్నటువంటి ప్రభుత్వం ఏదైనా ఉందంటే తెలుగు దేశం ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అలాగే పరిశ్రమల్లో కూడా ఏదైతే జిల్లా పరిశోధనా కేంద్రం ఉంది. జిల్లా పరిశోధనా కేంద్రం ద్వారా ఏదైనా పెద్ద వ్యాపారం చేస్తే, కంపెనీ పెడితే సబ్సీడీ ఏదైతే ఉందో మాగ్జిమమ్ సబ్సిడీ కాంగ్రెస్ గవర్నమెంట్ లో కేవలం 50లక్షల రూపాయలు. అలాంటిది ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వంలో ఆ సబ్సిడీని 75లక్షల రూపాయలకు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదని, గౌరవ ముఖ్యమంత్రిగారిదని కూడా ఈ సందర్భంగా తెలుపుకుంటున్నాను. (సభ్యులు బల్లలు చరిచారు) అంటే ఎందుకు చెబుతున్నానంటే గత పదేళ్లలో ఏవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు గానీ, ఆ తరువాత ఇద్దరు ముఖ్య మంత్రులు గానీ, ఎస్సీ సోదరులతో ఓటు వేయించుకొని ఏవిధంగా ఎస్సీలకు అన్యాయం చేశారో స్పష్టంగా ఈరోజు చర్చించుకోవాలి. ఎందుకంటే, ఎస్సీలు గ్రహించాలి. ఎందుకు గ్రహించాలంటే అన్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ లేదు. అలాంటి కాంగ్రెస్ పార్టీల్లో పుట్టుకొచ్చినటువంటి ఇవాళ జగన్మోహన్ రెడ్డిగారు గానీ, ఎప్పటికీ వారందరూ ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారనే విషయాన్ని గత బడ్జెటు, వారి బడ్జెటు చూసుకుంటే ఇవాళ స్పష్టంగా తెలుస్తుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అన్ని విషయాల్లో చూసుకుంటే ఇవాళ రెసిడెన్షియల్ స్కూల్స్ చూస్తే, భూమి ఏదైతే హౌస్ సైటులు ఉన్నాయో హౌస్ సైటులు చూస్తే, ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హౌస్ సైటులు తప్ప కొత్తగా కాంగ్రెస్ ఇవ్వలేదు. అవి కూడా ఈరోజుకి పల్లపు ప్రాంతాలని మీకు తెలియజేస్తున్నాను.

యువతకి సంబంధించి ఈ రాష్ట్రంలో ఏవైతే 13జిల్లాల్లో కొత్త ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత "బాబు వస్తే – జాబు వస్తుందని " ఈ ప్రభుత్వం ప్రకటించిందో అవి తు.చా. తప్పకుండా నూటికి నూట యాభై శాతం అమలు చేసినటువంటి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని మీకు తెలియజేస్తున్నాను.

మ.1.10

టీచరు పోస్టులు, అంగన్‌వాడీ టీచరు పోస్టులు, వ్యవసాయరంగంలో మల్టీపర్పస్ వ్యవసాయ విస్తరణాధికారుల పోస్టులు, అంగన్‌వాడీ అదనపు ఉద్యోగులతోబాటు బ్యాక్‌లాగ్ పోస్టులన్నీ చూసుకుంటే సుమారు నాలుగు సంవత్సరాలలో 50వేల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో జరిగిన ఒప్పందాల ప్రకారం లక్షా ఇరవై తొమ్మిదివేల కోట్ల పెట్టుబడులతో రెండు లక్షల అరవై నాలుగువేల మందికి ఉపాధి కల్పించేందుకు 531 పరిశ్రమలు

ప్రారంభదశలో ఉన్నాయి. అంటే ప్రభుత్వోద్యోగాలు 50వేలు భర్తీచేయడంతోబాటు ప్రైవేట్ రంగంలో 2,64,000 ఉద్యోగాలు అంటే మొత్తం కలిపి నాలుగు సంవత్సరాలలో మూడు లక్షలకు పైగా ఉద్యోగాలు గౌరవ ముఖ్యమంత్రిగారు కల్పిస్తున్నారంటే "బాబు వస్తే – జాబు వస్తుందనే" హామీని అక్షరాలా నెరవేర్చిన ఘనత తెలుగుదేశం పార్టీది, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారిది. గ్రామీణాభివృద్ధిలో చూస్తే భారతదేశ వ్యాప్తంగా 80 గ్రామ పంచాయతీలలో బాగా అభివృద్ధి జరిగిందని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందో వాటిలో 30 గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయంటే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ లోకేశ్ పనితీరు, ముఖ్యమంత్రి పనితీరు అంత నిబద్ధతతో ఉన్నాయి కాబట్టే కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఏవిధంగా ఉందో తెలుస్తుంది. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు కచ్చితమైన అభివృద్ధిని సాధిస్తూ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు సంవత్సరాలలో సుమారు 36 అవార్డులు వచ్చాయి.

అలాగే ప్రభుత్వోద్యోగులు కార్యనిర్వాహక వ్యవస్థలో భాగస్వాములు. శాసనవ్యవస్థ, న్యాయవ్యవస్థ తోబాటు ప్రభుత్వోద్యోగులు కూడా ఉన్నారు. శాసనవ్యవస్థ గానీ, ఉద్యోగులు గానీ తాము చేసే పనిలో ప్రతి గంటా రాష్ట్ర అభివృద్ధికోసం చేస్తున్నామని భావించి పని చేస్తే ఆ రాష్ట్రంగానీ, దేశం గానీ అభివృద్ధి చెందుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రభుత్వోద్యోగులపై ఉండే అభిమానం చూస్తే గత పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఉద్యోగులకు ఏమీ చేయకపోయినా, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరవాత రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోయినా, కేంద్రం ఇచ్చిన మాట తప్పినా ఉద్యోగులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిసున్నది.

మహిళా సంక్షేమం చాలా ముఖ్యమైనది. దేశంలో మహిళా సోదరీమణులకు ఏదైనా గుర్తింపు వచ్చిందనంటే కేవలం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పాలనలో మాత్రమే వచ్చింది. చంద్రబాబు నాయుడు గారి గత తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో అసంఘటిత రంగంలోని పేదవారికి, ఇంటివద్దే ఉంటున్న మహిళలందరినీ డ్వాక్రా సంఘాలుగా ఏర్పరచి వారికి బ్యాంకునుంచి రుణాలు ఇప్పించింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం పావలా వడ్డీకే డ్వాక్రా గ్రూపులకు రుణాలిస్తామని చెప్పింది. కానీ అది పావలా వడ్డీ కాదు. ముప్పావలా వడ్డీ, పావలా వడ్డీ రాయితీ మాత్రమే. ముప్పావలా వడ్డీ వసూలు చేస్తూ కేవలం పావలా వడ్డీ రాయితీ ఎపుడు ఇస్తుందంటే ఏ గ్రూపు అయితే ఒకటో తేదీన క్రమం తప్పకుండా వడ్డీ కడతారో వారికి మాత్రమే పావలా వడ్డీ రాయితీ ఇస్తూ మహిళా సోదరీమణులను గత కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.

ఈ బడ్జెట్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో సుమారు 1400కోట్ల రూపాయలు డ్వాక్రా సంఘాలు అప్పుగా తీసుకొన్నాయో ఆ అప్పుల మీద వడ్డీని కూడా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం

చెల్లిస్తున్న విషయాన్ని మనం గుర్తించాలి. స్వయంసహాయక సంఘాల వారు అప్పుగా తీసుకొన్న మొత్తం మాత్రమే తిరిగి చెల్లించాలి. దానిమీద వడ్డీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తూ డ్వాక్రా మహిళలకు ఈ ప్రభుత్వం ఏవిధంగా సహాయపడుతుందో గమనించాలి.

గృహ నిర్మాణం విషయానికొస్తే, మన రాష్ట్రంలో 50లక్షల ఇళ్లు నిర్మించాలని నిర్ణయించారు. ఇది దేశంలోనే చాలా గొప్ప విషయం. గత కాంగ్రెస్ పార్టీ పాలనలో మామూలు ఇంటికి రూ.50వేలు, కేంద్రంతో అనుసంధానమైన వాటికి రూ.75వేలు ఇస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత రూ.50వేలు ఇస్తున్న ఇంటికి ఆ మొత్తాన్ని రూ.1.50లక్షలకు పెంచారు.

మిస్టర్ స్పీకర్: తొందరగా ముగించండి.

డా.ఎ.ఆనందరావు: అధ్యక్షా, అలాగే గతంలో రూ.75వేలు ఇస్తుంటే దానిని రెండు లక్షలకు పెంచారు. ఈరోజు ఏ గ్రామానికి వెళ్లినా పదులు, వందల సంఖ్యలో పేదలు ఇళ్లు నిర్మించుకుంటున్నారంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వం కాలంలోనే. పేదల పట్ల తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుగారికి ఉన్న ప్రేమను తెలియజేస్తుంది. పింఛన్ల పంపిణీ కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్నది. ముఖ్యమంత్రి గారు చెప్పే మరొక విషయం పేదరిక నిర్మూలన. రాబోయే రోజులలో ఈ రాష్ట్రంలోని ప్రతి పేద మహిళలకు ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ఆదాయం వచ్చేలా పేదరిక నిర్మూలనా పథకానికి గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు.

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని రాజ్యసభలో చెప్పింది. తరవాత ప్రత్యేక హోదా వీలుకాదు కాబట్టి ప్రత్యేక ప్యాకేజీ అన్నారు. ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని స్వయంగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగారే ప్రకటించారు. ఇప్పుడు ప్రత్యేక హోదా కూడా రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ రాకపోవడానికి కారణం ప్రతిపక్ష నాయకుడేనని కేంద్ర మంతి శ్రీ అనంతకుమార్‌గారు చెప్పిన విషయం పత్రికలలో కూడా వచ్చింది. మన ప్రధాన ప్రతిపక్షనాయకుడి ఉద్దేశం ఒకటే. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందగూడదని, కేంద్రంనుంచి నిధులు రాకూడదని ప్రత్యేకంగా లాబీయింగ్ చేసి రాష్ట్రానికి నిధులు రాకుండా, ప్రత్యేక హోదా రాకుండా, ప్రత్యేక ప్యాకేజీ కూడా రాకుండా అడ్డుకోవడంతోబాటు ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాలలో 15వేల కిలోమీటర్ల నిడివితో సిసిరోడ్లు నిర్మించి అభివృద్ధి చూపిస్తుంటే ఆ విషయంలో కూడా కేంద్రానికి, వారి పార్లమెంట్ సభ్యులచేత ఉత్తరాలు రాయించి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఇబ్బందిపెడుతున్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని కుటిలమైన విధానంలో ఆయన ముందుకెళుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.

రాష్ట్రంలోని ఏ ఊరు వెళ్లినా అభివృద్ధి జరుగుతున్నది. సంక్షేమ పథకాలు గానీ, రోడ్లు, వంతెనలు గానీ, ఇళ్లు గానీ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చూసిన తరవాత ఇన్ని రకాలుగా ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందంటే అందుకు కారణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారే. వారే మరలా మరలా మాకు ముఖ్యమంత్రిగా కావాలని, రాష్ట్ర బడ్జెట్‌ను చూసి ప్రజలు సంతోషంగా ఉన్నారంటే అది ఈ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు అని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: చాంద్ బాషా గారు. పదిహేను నిమిషాలలో ముగించండి.

శ్రీ ఎ.చాంద్ బాషా (కదిరి): అధ్యక్షా, ధన్యవాదాలు. మైనారిటీల విషయాలు కాబట్టి మరో అయిదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ఈరోజు 2018-19 బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు, అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి, రెవెన్యూ శాఖ మంత్రిగారికి ధన్యవాదాలు. 2017-18లో మనది పేద రాష్ట్రం. కానీ ధనిక రాష్ట్రాలతో పోటీపడి రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా కూడా రూ.1,56,990 కోట్లు ప్రతిపాదన చేస్తే 2018-19లో ఎవరూ కనీవినీ ఎరుగని విధంగా రాష్ట్ర బడ్జెట్‌ను రూ.1,91,063కోట్లు కేటాయించారంటే అది రాష్ట్ర ప్రభుత్వ పనితీరును మనం ఒకసారి గుర్తు పెట్టుకోవాలి. రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా జరుగుతున్నదని, రాష్ట్రం విడిపోతే చాలా అప్పులలో ఉండే రాష్ట్రం మనకు మిగులుతుందని, ఆస్తులన్నీ తెలంగాణకు పోతాయని, మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని మనమందరం చాలా ఆత్రుతగా ఎదురుచూశాం.

1.20 pm and 1.30 pm

అలాంటి సందర్భంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగారి ఆలోచనలతో, వారికి ఉన్న అనుభవంతో, ఈ రాష్ట్రంలో ఏ విధంగా అభివృద్ధి జరగాలో, అందుకోసం కేంద్రం ఆ రోజు విభజన చట్టంలో పొందుపరచిన హామీలు అయితేనేమి, ప్రత్యేక హోదా అయితేనేమి ఇలాంటి విషయాల మీద దాదాపు మూడు సంవత్సరాలుగా పోరాడుతూనే, కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి ఈ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పెద్దఎత్తున అడుగుతూ, ప్రభుత్వం పైన ఒత్తిడిని తీసుకొస్తే కూడా కేంద్రం నుండి అందాల్సిన సహాయం అందకపోతే, చెప్పిన మాటకు కట్టుబడి ఎన్ని ఇబ్బందులు ఉన్నా, ఎన్ని కష్టాలు ఉన్నా, దాదాపు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ రాష్ట్రమైనా కూడా ఈరోజు ఇంత పెద్దఎత్తున బడ్జెట్‌ని ప్రవేశపెట్టారంటే అది గౌరవ ముఖ్యమంత్రి గారి అనుభవం, ఆయన చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. అంతేకాదు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత, మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఆనాడు లక్షా ముప్పై వేల కోట్లు ఈ రాష్ట్రానికి అప్పు ఉన్నది. కానీ ఈరోజు పీఏసీ ఛైర్మన్‌గా ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గారు

మాట్లాడుతూ కేవలం రూ.96 వేల కోట్లు మాత్రమే అప్పు ఉందని చెబుతున్నారు. అంటే దాదాపు రూ.35 వేల కోట్ల అప్పును తగ్గించి, ప్రజలను మభ్యపెడితే ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకుంటారో ఒక్కసారి మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది ప్రతిపక్ష పార్టీల దురుద్దేశం కాదా అని అడుగుతున్నాను.

అంతేకాదు, గతంలో 2004వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు రాష్ట్రంలో కేవలం రూ.50 వేల కోట్ల అప్పు ఉంటే ఆ అయిదు సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగా పని చేసిన తర్వాత రాజశేఖరరెడ్డిగారు ఈ రాష్ట్రానికి ఇచ్చేదేమంటే, అప్పును వంద శాతం పెంచి, రూ.50 వేల కోట్లు ఉన్న అప్పును లక్ష కోట్లకు పెంచి ఆ రోజు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన సందర్భం. అప్పుడు పెద్ద రాష్ట్రం, 23 జిల్లాల రాష్ట్రం, మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రంలో కూడా, ఆ రోజు అప్పును రెండింతలు చేసి ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన సంగతిని గుర్తు పెట్టుకోవాలి. అప్పుడు రాష్ట్రంలో ఎక్కడా ఆస్తులనేవి పెరగలేదు. ఏదైతే రూ.50 వేల కోట్లను అప్పు చేశారో ఆ అప్పులన్నీ కూడా వారు ఎన్ని రకాలుగా దోచుకోవాలో అన్ని రకాలుగా దోచుకుంటూ, జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞంగా మార్చుకొని డబ్బులను దోచుకున్నారు తప్ప రాష్ట్రానికి ఆస్తులనేవి ఎక్కడ కట్టిపెట్టిన సందర్భాలు లేవు. చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక్క రూపాయి అప్పు చేస్తే రూ.10 ఆస్తులను సృష్టించారు. దీనికి ఒక ఉదాహరణ చెబుతాను. పట్టిసీమకు దాదాపు రూ.1600 కోట్లను ఖర్చు పెడితే, ఆ పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు నీళ్లు తీసుకొచ్చి దాదాపు రూ.30 వేల కోట్ల పంట దిగుబడి రావడానికి అవకాశం కల్పించారు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఈ ప్రభుత్వం అప్పులు చేసినా కూడా ఆ అప్పుల నుండి ఆస్తులను సృష్టించారు, ప్రజలు అభివృద్ధి పరంగా ఏ విధంగా ముందుకెళ్లాలని ఆలోచించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. అలాగే ఈరోజు 29 ప్రాజెక్టుల్లో పెద్దఎత్తున పనులు జరుగుతున్నాయి. రూ.44 కోట్లను ఖర్చు పెట్టినా కూడా ఈ సంవత్సరం మే లేదా జూన్ కల్లా అవి పూర్తయితే, రైతులు వేల కోట్ల రూపాయల పంటలను పండించుకొని వారు సుఖసంతోషాలతో ఉండే సందర్భాలను త్వరలో చూస్తాము.

అంతేకాదు మా రాయలసీమ గురించి ఒక్కసారి ఆలోచిస్తే, గండికోటకు రూ.439 కోట్లను పరిహారంగా చెల్లించి పులివెందులలో ఉండే చీనీ చెట్ల రైతులకు నీళ్లు ఇచ్చిన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. అంతేకాదు ఈరోజు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని శరవేగంగా పూర్తి చేశారు. దీని వల్ల శ్రీశైలం నుండి 795 అడుగుల నీటి మట్టం నుండి మనం నీళ్లు తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఇది రాయలసీమకు ఒక వరప్రసాదం లాంటిదని చెప్పకతప్పదు. కాబట్టి ఈరోజు రాయలసీమ

జిల్లాల విషయానికొస్తే మరీముఖ్యంగా అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా, ఎడారి జిల్లా, ఇది దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదైన రెండో జిల్లా. ఇలాంటి అనంతపురం జిల్లాకు శ్రీశైలం నుండి హంద్రీ-నీవా కాలువల ద్వారా ఈరోజు గొల్లపల్లికి నీళ్లు తీసుకొచ్చారు. అంతేకాకుండా ధర్మవరంలో పెద్దచెరువు, బుక్కపట్నంలో పెద్ద చెరువు, ఇలాంటి చెరువులు మాత్రమే కాకుండా వందల చెరువులను ఈ జిల్లాలో నింపి నీటితో కళకళలాడే విధంగా చేశారనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అంతేకాదు ఈరోజు బిటి ప్రాజెక్టుకు హంద్రీ-నీవా కాలువ ద్వారా నీళ్లు రావడం కూడా మనం ఒక్కసారి చూసుకోవాలి. ఇంతవరకు అన్ని నీళ్లు ఈ జిల్లాకు వచ్చాయి కాబట్టి, ఈ రాష్ట్రంలో ఇంత ఎడారి జిల్లా అయిన అనంతపురం జిల్లాలో రాళ్లసీమ వంటి ఇలాంటి జిల్లాకు, ఈ రోజు సౌత్ ఇండియాలో ఉండే అతి పెద్ద కార్ల ఫ్యాక్టరీ అయిన కియా కార్ల ఫ్యాక్టరీ ఈరోజు పెనుకొండకు వచ్చిందంటే దేనివల్ల వచ్చింది? ఈ ప్రభుత్వం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను, 24 గంటలపాటు నీటి సమస్య లేకుండా సరఫరా చేస్తున్నారు కాబట్టి. గొల్లపల్లి వరకు నీళ్లు వచ్చాయి కాబట్టి ఈరోజు పెనుకొండకు అతిపెద్ద కియా కార్ల ఫ్యాక్టరీ రూ.13 వేల కోట్లు పెట్టుబడితో ప్రత్యేక్షంగా, పరోక్షంగా 30 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించే విధంగా ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో వచ్చిన విషయాన్ని మనం గుర్తించాలి.

అంతేకాదు ఈరోజు "నీరు- చెట్టు" కార్యక్రమం క్రింద ఏదైతే పంట కుంటలను త్రవ్వి, చెక్‌డ్యామ్‌లను మరమ్మతులు చేయించి, నీళ్లను ఎక్కడికక్కడ ఒక్క చుక్క కూడా వృధా కాకుండా ప్రతి నీటి చుక్కను వడగట్టి ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రిగారి ఆలోచనతో ఎక్కడికక్కడ నీటిని నిలబెట్టి, నీటి విషయంలో త్రాగునీరు, సాగునీరుకు ఇబ్బంది లేకుండా చేసి ఈరోజు చెరువులు, డ్యామ్‌లు కళకళలాడుతున్నాయి.

ఈ ప్రభుత్వం ఒక ప్రధాన ధ్యేయంతో, ఒక మంచి ఆశయంతో, "జలసిరికి హారతి" కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్క చెరువులో, కుంటల్లో, డ్యాములో ఆరోజు గంగమ్మలకు పూజ చేస్తే, ఆ రోజు వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు పడి ఈరోజు ప్రతి ఒక్క రైతు మంచి పంటలను పండించి సంతోషంగా ఉన్న సందర్భాన్ని ఒక్కసారి రాష్ట్ర ప్రజానీకానికి తెలియజెప్పాల్సిన అవసరం ఉంది. ఆరోజు "జలసిరికి హారతి" కార్యక్రమం ద్వారా పూజలు చేస్తే ఎండిపోయిన చెరువుల్లో మీరు పూజలు చేస్తున్నారు ఏమి లాభమని ఎద్దేవ చేశారు. ఆరోజు వరుణ దేవుడికి పూజలు చేశాము కాబట్టే, వరుణ దేవుడు కరుణించాడు కాబట్టే, ఆరోజు మూడు నెలల ముందు మంచి వర్షాలు పడి మా రాయలసీమ జిల్లాల్లో త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా, చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు ప్రతి ఒక్క ప్రాజెక్టు కూడా నీటితో కళకళలాడుతూ, ఈరోజు సంతోషంగా ఉన్న సందర్భాన్ని, రైతులు పెద్దఎత్తున

పంటలు పండించుకున్న సందర్భాన్ని మనం ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ఈరోజు రైతుల విషయంలో ఎక్కడా రాజీపడకుండా, రైతులకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా, రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, త్రాగునీటికి - సాగునీటికి ఇబ్బంది లేకుండా, అంతేకాదు పంటలను పండించడానికి ఈరోజు రైతుల కోసం 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను ఇస్తూ హార్టీకల్చర్ పంటలను ప్రోత్సహిస్తూ, ప్రత్యామ్నాయంగా వ్యవసాయం మీద ఆధారపడే రైతుల కోసం హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేయాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను, sprinklers, rain guns ఇవన్నీ ఇచ్చి రైతులను ప్రోత్సహించి, రైతుల కళ్లలో ఆనందాన్ని చూడాలనే ప్రధాన ధ్యేయంతో పని చేస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వమని చెప్పకతప్పదు.

ఈరోజు సంక్షేమం గురించి మాట్లాడితే, గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయలను సంక్షేమం మీద ఖర్చు పెట్టిన సందర్భాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అందులో ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి లబ్ధి చేకూరే విధంగా, ఒక్క రూపాయి ఎవ్వరికీ అవినీతికి ఆస్కారం లేకుండా, దళారుల బెడద లేకుండా ప్రతి ఒక్కరికీ అందించే కార్యక్రమం ద్వారా ఈ ప్రభుత్వం పని చేస్తున్న సందర్భాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి.

రేషన్ విషయంలో చూస్తే, గతంలో రేషన్ కార్డుల్లోనే వెయ్యి కోట్ల రూపాయల అవినీతి జరిగితే, ప్రస్తుతం రేషన్‌ని బయోమెట్రిక్ ద్వారా ఇవ్వడం వలన ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తూ నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని చెబుతూ, అదే విధంగా గతంలో లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిన డబ్బును మనం పొదుపు చేసి, గతంలో నాలుగు కేజీల బియ్యం ఇస్తే ఈ రోజు ప్రతి ఒక్కరికీ అయిదు కేజీల బియ్యమిస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. సంక్షేమం గురించి మాట్లాడినప్పుడు పెన్షన్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. గతంలోని ప్రభుత్వాలు 44 లక్షల మందికి రూ.200 చొప్పున పెన్షన్‌ని ఇస్తే అది పూర్తిగా రూ.280 కోట్లు కేంద్ర నుండి అందేది. ఈరోజు పెన్షన్ల కోసం బడ్జెట్లో రూ.5,600 కోట్లను కేటాయించడం జరిగింది. అంటే పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు కేంద్రం నుండి కేవలం రూ.280 కోట్లు మాత్రమే వస్తే, ఈ ప్రభుత్వం రూ.5600 కోట్లను ఖర్చుపెట్టి దాదాపు 50 లక్షల మందికి పెన్షన్లను ఇస్తున్న సంగతిని మనం గుర్తు పెట్టుకోవాలి.

ఈరోజు వికలాంగులు, వితంతువులు వాళ్లందరూ ఎంత సంతోషపడుతున్నారంటే, ఏ రాష్ట్రంలో, ఎక్కడా లేని విధంగా రూ.200 వచ్చే పెన్షన్‌ని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1000లు, వికలాంగులకు రూ.1500 ఇస్తున్నారంటే ఇది ఎంత పెద్ద మనస్సుతో ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. అంతేకాదు, గత ప్రభుత్వం 39 వేల మందికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ ఇస్తే అందులో అవినీతి అంటే ఎవరికీ తెలియకుండా వారి పేర్లను చెప్పి ఆ పెన్షన్ డబ్బులను కాజేసిన సందర్భాలు. గతంలో 39 వేల మందికి పెన్షన్లను ఇస్తుండగా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11 లక్షల మందికి అదనంగా పెన్షన్లను ఇస్తున్న సంగతిని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాదు ఈరోజు వ్యవసాయ రంగం గురించి చూస్తే, ఈ సంవత్సరం వ్యవసాయ రంగానికి రూ.10 వేల 97 కోట్లను కేటాయించారంటే వ్యవసాయం మీద ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో, వ్యవసాయం మీద ఎంత డబ్బైనా ఖర్చు పెట్టి రైతుల కళ్లల్లో ఆనందం, సంతోషం చూడాలనే ప్రధాన ధ్యేయంతో పని చేస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వమని చెప్పకతప్పదు.

ఎందుకంటే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 35 శాతం నిధులను అదనంగా కేటాయించిన సంగతిని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు వ్యవసాయ రంగంలో మన గ్రోత్‌రేటు 17 శాతం. అదే, దేశంలో ఎక్కడ చూసినా వ్యవసాయ వృద్ధి రేటు కేవలం 3 శాతం. అంటే దేశం కంటే 14 శాతం ఈ రాష్ట్రంలో మన గ్రోత్ రేటును పెంచుకొని, వ్యవసాయాన్ని ఎంత లాభసాటిగా చేస్తున్నామో దీన్ని బట్టే అర్థమవుతుంది. అంతేకాదు గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి గారి హయాంలో 14 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ ప్రభుత్వం ఆ యొక్క ఆత్మహత్యలను గణనీయంగా తగ్గిస్తూ వచ్చింది. ఇతర రాష్ట్రాల్లో, మహారాష్ట్ర గానీ, తెలంగాణా గానీ, కర్ణాటకలో గానీ ఇప్పటికీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో మాత్రం గణనీయంగా తగ్గించాము. ఇందుకు కారణం ఏ రాష్ట్రంలో లేని విధంగా, మన రాష్ట్రంలో రైతుల కోసం ఋణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్కొక్క రైతుకు లక్షా 50 వేల రూపాయల చొప్పున ఇస్తున్నాము. అదే మిగులు బడ్జెట్ ఉన్న ధనిక రాష్ట్రమైన తెలంగాణాలో కేవలం లక్ష రూపాయలను మాత్రమే ఇచ్చారు. మహారాష్ట్రలో రూ.50 వేలు, ఈసారి గుజరాత్‌లో రూ.50 వేలు ఇస్తున్నారు. అవన్నీ ధనిక రాష్ట్రాలు పెద్ద రాష్ట్రాలు. అయినా, ఈ రాష్ట్రం లోటు బడ్జెట్ రాష్ట్రమైనా, పేద రాష్ట్రం, చిన్న రాష్ట్రమైనా కూడా, రైతులకు ఈరోజు లక్షా 50 వేల రూపాయల వరకు ఋణమాఫీ చేశాము కాబట్టి, మన రాష్ట్రంలో గణనీయంగా రైతుల ఆత్మహత్యలను తగ్గించిన సంగతిని మనం గుర్తు పెట్టుకోవాలి. అంతేకాదు గతంలో ఎరువులను తీసుకోవాలంటే ఒక బస్తా ఎరువు తీసుకోవాలంటే ఒక లారీ దెబ్బ పడేది. విత్తనాలను సబ్సిడీ మీద లైన్లో వెళ్లి తీసుకోవాలంటే కూడా

అన్నపానాలను మానేసి రాత్రింబవళ్లు మార్కెట్ యార్డుల దగ్గర కాపలా ఉండి మూటలను ఇంటికి తీసుకొని వచ్చేవారు.

ఈరోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది కాబట్టే సరైన సమయానికి ఎవరికీ ఇబ్బంది కలుగకుండా అడిగిన ప్రతీ ఒక్క రైతుకూ సబ్సిడీ మీద మనం ఎరువులను పంపిణీ చేస్తున్నాం. అధ్యక్షా, వేరుశెనగ విత్తనాలు ఒక నెల ముందుగానే ప్రిపేర్ చేసి ముందుగా రైతులకు ఇచ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా వేరుశెనగ విత్తనాలు గానీ, ఎరువులు గానీ ఈ ప్రభుత్వం ఇస్తున్నదంటే అది ఈ ప్రభుత్వానికి ఉన్న ముందుచూపు, ఆలోచన. ఈ ముఖ్యమంత్రి గారి ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది కాబట్టే ప్రతీ ఒక్క సందర్భంలోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రభుత్వం పనిచేసే విధంగా రైతులకు ఎరువులు గానీ, సబ్సిడీ మీద ఇచ్చే విత్తనాలు గానీ అన్నీ ఇస్తున్న విషయాన్ని మనమందరం గుర్తుపెట్టుకోవాలి. గత ప్రభుత్వాలు పంటలు పండించినా కూడా కనీస మద్దతు ధర లేకుండా పోవడం వలన చాలా మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు చూశాం. గిట్టుబాటు ధరలు లేక రోడ్ల మీదకు వచ్చి నిరసనలు చేసిన సందర్భాలు చూశాం. ధర్నాలు, బంద్‌లు చేసిన సందర్భాలు చూశాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఎక్కడా రైతులకు ఇబ్బంది కలుగకుండా ఈరోజున కనీస మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటున్నది. ముఖ్యంగా మా రాయలసీమ జిల్లాలో వేరుశెనగ పంట ప్రధానమైన పంట. రాయలసీమలో అనంతపురం జిల్లా ఎక్కువగా వేరుశెనగ మీద ఆధారపడిన జిల్లా. ఇలాంటి సందర్భంలో ముఖ్యమంత్రి గారికి, సార్ మా జిల్లాలో వేరుశెనగ పంటలు బాగా పండాయి, బజారులో మార్కెట్ రేటు తక్కువగా ఉంది కాబట్టి ప్రభుత్వమే కొనుగోలు చేస్తే బాగుంటుందని అంటే ముఖ్యమంత్రి గారు ఒక్క నిమిషం కూడా ఆలోచన చేయకుండా వెంటనే మరుసటి రోజే క్వింటాలు రూ.4400/- చొప్పున వేరుశెనగ కొనడానికి ఆరోజు జీ.ఓ. ఇచ్చారు కాబట్టే ఈరోజున లక్షలాది మంది రైతులు స్వచ్ఛంధంగా మార్కెట్‌యార్డుకు తీసుకుని వస్తున్నారు. బజారులో క్వింటాలు రూ.3000, రూ.3200 ఉంటే, కనీస మద్దతు ధర కనీసం రూ.1200/- ఎక్కువ ఉందని, రైతులందరూ మార్కెట్‌యార్డుకు తీసుకు వచ్చిన లక్షల క్వింటాళ్ల వేరుశెనగను ప్రభుత్వం ఆయిల్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన సందర్భం ఒకసారి గుర్తు చేసుకోవాలి.

అధ్యక్షా, మా జిల్లాలో వేరుశెనగకు ప్రత్యామ్నాయ పంట కందులు వేస్తాం. బజారులో క్వింటాలు కందుల ధర రూ.3800, రూ.4000 ఉంటే ఈ ప్రభుత్వం కందులను కూడా క్వింటాలుకు రూ.5450/- చొప్పున కొన్నది. అంటే బజారులో ఉన్న రేటు కంటే రూ.1500 ఎక్కువ పెట్టి

ఆయిల్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిందంటే అది ఈ ప్రభుత్వానికి రైతుల మీద ఉన్న చిత్తశుద్ధి అని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతనిస్తూ, రూ.2 లక్షలు సబ్సిడీ ఇస్తూ, రైతు రథాలు ఇస్తూ, డ్రిప్ పరికరాలు ఇస్తూ, సమయానికి వర్షం రాకపోతే, రాష్ట్రంలో అత్యధికంగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తూ, ఇన్స్యూరెన్స్ ఇస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు, కష్టాలు లేకుండా ఈరోజు పనిచేస్తున్న ప్రభుత్వం, ఈ ప్రభుత్వమని ఈ సందర్భంగా చెప్పకతప్పదు. అధ్యక్షా, ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఇవ్వని విధంగా రూ.24,000 కోట్లు రుణమాఫీ చేసినా కూడా మూడవ విడతగా రూ.3600 కోట్లు రుణ మాఫీ చేసినా కూడా మా అనంతపురం జిల్లా ప్రత్యేకంగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇన్స్యూరెన్స్ రాక గత రెండు సంవత్సరాలు నష్టపోయాం. పంటలు నష్టపోయాం, రాలేదని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళితే, ఈ రాష్ట్రంలోనే, అత్యధికంగా ఎక్కడా లేని విధంగా మన అనంతపురం జిల్లాకే రూ.1030 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్ రూ.450 కోట్లు ఇస్తూ, మొత్తం రూ.1450 కోట్లు ఈరోజున అనంతపురం జిల్లాకు ఇన్‌పుట్ సబ్సిడీ రూపాన రైతులకు అందచేసినప్పుడు వారి కళ్లలో, ముఖంలో ఆనందం చూసి, పంటలు కూడా మంచిగా పండినప్పుడు ఈ ప్రభుత్వం మీద ఎంతో సంతోషంగా ఉన్నారు. (బెల్) కాబట్టి రైతుల కోసం ఇంత పెద్ద యెత్తున పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, పేదవారికి ఇళ్లు కట్టుకోవడమనేది ఒక కల. అలాంటి గృహ నిర్మాణంలో కూడా ఈ ప్రభుత్వం 19 లక్షల మందికి ఇళ్లు కట్టించాలని ఒక మహా సంకల్పం పెట్టుకుని మూడు నెలలకొకసారి ఇళ్లను కట్టి ప్రారంభోత్సవం చేసిన సందర్భాన్ని మనం ఒకసారి గుర్తు పెట్టుకోవాలి. అధ్యక్షా, ఈరోజు ఈ బడ్జెట్‌లో గృహ నిర్మాణానికి దాదాపుగా రూ.3672 కోట్లు కేటాయించి 152 శాతం అత్యధికంగా గతం కంటే అధికంగా కేటాయింపులు చేసిన సంగతి ఒకసారి గుర్తు పెట్టుకోవాలి. అధ్యక్షా, గతంలో 14,50,000 మందికి ఇళ్లు కట్టుకోకుండానే రికార్డులు సృష్టించి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.4000 కోట్లు డబ్బును దోచుకున్న సందర్భాన్ని కూడా ఒకసారి రాష్ట్ర ప్రజలకు తెలియచేయవలసిన అవసరముంది.

1.40 PM

ఈరోజు చాలా మందికి ఈ ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇస్తోందంటే గతంలో ఏ ప్రభుత్వం ఎక్కడ కూడా లేని విధంగా లక్షన్నర, రెండు లక్షల రూపాయలు రూరల్ ఏరియాలో, అర్బన్ ఏరియాలోనైతే రూ. 3.00 లక్షల చొప్పున ఒక్కొక్కరికి గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తోంది. మనం గ్రామాల్లోకి వెళ్లినప్పుడు ప్రజానీకం గృహం కావాలని అడుగుతున్నారు. కానీ, గత ప్రభుత్వాలు చేసిన తప్పుకు, లబ్ధిదారులకు తెలియకుండానే లబ్ధిదారుల రేషన్ కార్డులను పెట్టేసి ఇందిరమ్మ గృహాల పేరుతో డబ్బు దోచుకున్న

సందర్భంలో చాలా నిస్సహాయతను వాళ్లు వ్యక్తం చేస్తున్నారు. మాకు తెలియకుండానే మా రేషన్ కార్డులు పెట్టి ఎట్లా డబ్బు తీసుకున్నారని చెప్పి లబ్ధిదారులే చాలా ఆందోళన చెందుతున్నారు.

MR SPEAKER: Please conclude....

శ్రీ అత్తర్ చాంద్ బాషా: గతంలో ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహించి, అవినీతిపరంగా గృహ నిర్మాణాన్ని మార్చారు. ఆనాడు ఆ పేరుతో ప్రజా ధనాన్ని దోచుకున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారదర్శకంగా ఎక్కడ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా, దళారుల ప్రమేయం లేకుండా ప్రతి ఒక్క రూపాయి కూడా బ్యాంకు ఖాతాలోనే నేరుగా లబ్ధిదారులకు చేకూరే విధంగా చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. కాబట్టి ఈరోజున గృహ నిర్మాణానికి పెద్దయెత్తున ప్రతి ఒక్కరు కూడా మాకు ఇండ్లు కావాలని చెప్పి ముందుకు వచ్చిన కారణంగా ఈరోజున ప్రభుత్వం పేద ప్రజానీకానికి ఇచ్చిన ప్రోత్సాహంతో వాళ్లు ఇండ్లు నిర్మించుకున్నారు. ఎందుకంటే, జి.పి.ఎస్. సిస్టమ్ ద్వారా ఎక్కడ ఏ స్టేజిలో ఏ పని జరుగుతుందని గానీ, ఫౌండేషన్ స్టేజిలో ఏమి జరుగుతోందని గానీ, గోడల వరకు ఏమి జరుగుతోందని గానీ, రూఫ్ లెవెల్‌లో ఏమి జరుగుతోందని గానీ, ఇవన్నీ జి.పి.ఎస్. ద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమాచారాన్ని పెడుతోంది కాబట్టి డబ్బులు కూడా ఆ స్టేజి వారీగా డబ్బులు వస్తున్నాయని ప్రజానీకం సంతోషంగా ఉంటోంది.

అధ్యక్షా, ఈరోజు మనం విద్యుత్ గురించి కూడా మాట్లాడుకోవాలి. ఏదైతే గత ప్రభుత్వాలు దాదాపు రూ. 30 వేల కోట్లకు పైగా విద్యుత్ చార్జీలను పెంచారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క పైసా కూడా కరెంటు చార్జీల పేరున పెంపు లేకుండా, ప్రజానీకం పైన ఆర్థిక భారం పడకుండా నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటల పాటు వినియోగదారులకు అందించడం జరుగుతోంది. గతంలో ఏదైతే రైతులకు ఏడు గంటలు ఉచిత విద్యుత్ సరఫరా అని అన్నారో, అది చెప్పినట్టుగా సమయానికి ఇవ్వకపోవడం వల్ల చాలా మంది రైతులు తమ భార్యా పిల్లలను ఇంటి దగ్గర వదిలిపెట్టి రాత్రి పూట పొలం వద్ద కరెంటు నిమిత్తం కాపలాకాయడం వల్ల దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది రైతులు పాము కాటుకు గురైనారు. పాముకాటు వల్ల రైతులు చనిపోయారు. ఈరోజు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చెప్పిన సమయానికి రోజుకు 12 గంటల పాటు కరెంటు సరఫరా అవుతుందంటే, ఒక్క నిమిషం కూడా ఆలస్యం కాకుండా 12 గంటల పాటు ఒకేసారి కరెంటును రైతులకు అందించి, నాణ్యమైన కరెంటును రాత్రి పూట కాకుండా పగలు పూటే అందించి ఈరోజున రైతులను సంతోషపరుస్తోన్న సందర్భాన్ని మనం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది.

MR SPEAKER: Please conclude.....

శ్రీ అత్తర్ చాంద్ బాషా: అధ్యక్షా, ఈరోజున ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఏడు గంటల పాటు ఉచిత కరెంటును అందిస్తూ, అదే సమయంలో ఎక్కడ కూడా 24X7 ప్రకారం విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన కరెంటును ప్రభుత్వం అదించడం జరుగుతోంది. గత ప్రభుత్వాల హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 1,05,000 పరిశ్రమలు కరెంటు కోతల వల్ల మూతపడిన సంగతిని మనం రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పవల్సిన అవసరముంది. ఆ పరిశ్రమలన్నీ కేవలం కరెంటు కొరత వల్లే మూతపడ్డాయి. బయటకు వెళ్లిపోయాయి. ప్రభుత్వం, పరిశ్రమలకు సబ్సిడి ఇవ్వని కారణంగా అవి మూతపడ్డాయి. ఆ పరిశ్రమలు మూతపడ్డాయంటే, గతంలో 11 లక్షల మంది తద్వారా ఉపాధి కోల్పోయిన సంగతిని ఒకసారి మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను, పరిశ్రమలకు నీటిని ఇస్తోంది కాబట్టి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఈరోజున రాష్ట్రానికి దేశ, విదేశాల నుండి క్యూలు కట్టి ముందుకు వస్తోన్న సంగతిని ప్రజలకు మనం తెలియజెప్పాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం మీద, గౌరవ ముఖ్యమంత్రి గారి మీద నమ్మకం, విశ్వాసంతో, ఆయనకున్న అనుభవంతో ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల యాభై కోట్ల రూపాయల పెట్టుబడులను ఈ ప్రభుత్వం గ్రౌండ్ చేయగల్గింది. ఐదు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. కాబట్టి ఇన్ని చేస్తోన్న ఈ ప్రభుత్వం మళ్లీ ప్రతి ఒక్కరి కళ్లల్లో ఆనందం, సంతోషం చూడాలని చెప్పి ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీలకు, కాపులకు, బ్రాహ్మణులకు అందరికి కూడా ఫెడరేషన్లు, కార్పొరేషన్లను ఏర్పాటుచేసి, వాటికి కూడా బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులను ప్రభుత్వం కేటాయించి ఈరోజున వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ఇంత పెద్ద యెత్తున పనిచేస్తోన్న ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉందంటే అది ఈ ప్రభుత్వమే అని చెప్పి ఈ సందర్భంగా నేను గుర్తుకు తెస్తున్నాను.

MR SPEAKER: Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: అధ్యక్షా, మైనారిటీల సంక్షేమ గురించి పది నిమిషాలు మాట్లాడేందుకు అవకాశం కల్పించాలి. అధ్యక్షా, ఈరోజున ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోంది. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా మైనారిటీ సంక్షేమానికి గానీ, అభివృద్ధి గురించి గానీ ఆలోచించిన పాపాన పోలేదు. అందుకే మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికి దాదాపుగా 70 సంవత్సరాల కాలం అయినప్పటికి కూడా ఈరోజున మైనారిటీలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారంటే, ఆ పాపం ఎవరిది? ఆ పాపం గతంలో పరిపాలించిన ప్రభుత్వాలది. మైనారిటీలను అణగదొక్కే ప్రయత్నం ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగింది. మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుని,

చివరకు అధికారంలోకి వచ్చాక వాళ్లను మోసం చేసిన సందర్భంలోనే ఈరోజున మైనారిటీలు Below Poverty Line లో ఉన్నారని చెప్పి జస్టిస్ సచార్ కమిటీ గానీ, జస్టిస్ రంగనాథమిశ్ర కమిషన్ గానీ చెప్పడం జరిగింది. మైనారిటీలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు, ఎస్సీ, ఎస్టీలకంటే అధ్వాన్నమైన పరిస్థితుల్లో మైనారిటీలున్నారని చెప్పి కమిటీ, కమిషన్ నివేదికలు చెబుతున్నాయి. అంటే, గతంలో పరిపాలించిన ప్రభుత్వాలన్నీ కూడా మైనారిటీలకు మరి ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 40-45 యేళ్ల పాటు ఒకే ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించిన కారణంగానే ఈరోజున మైనారిటీలు అభివృద్ధికి నోచుకోలేకపోవడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పి ఈ సందర్భంగా మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత సామరస్యాన్ని కాపాడుకుంటూ, ప్రతి ఒక్క హిందూ ముస్లీమ్‌లు ప్రభుత్వానికి రెండు కళ్లలాగా అని చెప్పి మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి గారు చూస్తున్నారు. ఇతరులతో సమానంగా మైనారిటీల అభివృద్ధి కూడా జరగాలని చెప్పి ప్రభుత్వం వాళ్ల అభ్యున్నతికి మొదటి ప్రాధాన్యతను ఇస్తోంది. గత ప్రభుత్వాలన్నీ కూడా కేవలం మైనారిటీలకు మాటలు చెప్పి మోసం చేశాయే తప్ప ఇచ్చిన హామీలనెక్కడా నెరవేర్చిన సందర్భాలు లేవు. మైనారిటీల సంక్షేమం విషయంలో ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ముఖ్యంగా మైనారిటీ విద్యార్థుల చదువు పట్ల ప్రభుత్వం, మరీ ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. పిల్లలు చదువుకుంటేనే ఆయా కుటుంబాల భవిష్యత్తు బాగుంటుందని చెప్పి, స్థిరపడుతుందని, సంతోషంగా ఉంటారని చెప్పి, పిల్లల చదువుకోసం ఎక్కడ కూడా ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్పు దగ్గర్నుంటి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పు వరకు పిల్లకు ఉచితంగా ఇచ్చి, ఉన్నత చదువులు చదివిస్తోన్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని చెప్పక తప్పదు. మైనారిటీలు కూడా ఉన్నత చదువులు చదవాలంటే, ముఖ్యంగా బయటి దేశాలకు వెళ్లి విద్యార్థులు చదువుకోవాలంటే, మైనారిటీ విద్యార్థులు కూడా ఇతరులతో సమానంగా ఉన్నత చదువులు చదవాలనే భావనతో ప్రభుత్వం "ఎన్.టి.ఆర్. విద్యోన్నతి" పేరుతో మైనారిటీ విద్యార్థికి స్కాలర్‌షిప్పుతో పాటు రూ. 10.00 లక్షలు ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్నారంటే అదీ మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని చెప్పి ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అంతే కాదు, మైనారిటీలకు ఏదైనా ఆడపిల్లల పెళ్లి సమయంలో వారి కుటుంబాలకు నేను ఒక అన్నగా, ఒక కొడుకుగా అండగా ఉంటానని చెప్పి ఆరోజున ఒక మాట మన గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ మాట ప్రకారం నిరుపేద మైనారిటీ పిల్లల పెళ్లిళ్ల సమయంలో ఇబ్బందులు, కష్టాలు ఉండే

కుటుంబానికి ఈరోజున ప్రభుత్వం అమలుచేస్తోన్న "దుల్హన్" పథకం ప్రకారం రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. అంటే, మైనారిటీల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని మనం ఒకసారి గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. అంతేకాకుండా గౌరవప్రదంగా ఐదు పూట్ల మసీదుల్లో పవిత్రంగా నమాజ్ చదివించే ఇమామ్, మౌజమ్‌లకు ఎక్కడ కూడా లేని విధంగా ఐదు వేలు, మూడు వేల రూపాయల చొప్పున గౌరవ వేతనం క్రింద ప్రభుత్వం అందిస్తోంది. ఇదొక చరిత్ర. అడిగిన వారందరికీ ప్రభుత్వం సహాయం చేస్తోంది. గతంలో మైనారిటీ ఇండ్లలో పెళ్లిళ్లు చేసుకోవాలంటే కాలువల మీద, సందుల్లో, గొందుల్లో షామియానాలు వేసుకుని ఎంతో ఇబ్బందులు పడుతూ పెళ్లిళ్లు చేసుకునే వాళ్లు. ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గతంలో నుండి కూడా మైనారిటీల ప్రభుత్వంగా, మైనారిటీల సంక్షేమం కోసం షాదీమహల్లు గానీ, ఉర్దూఘర్ లాంటివన్నీ కట్టించడం వల్ల మైనారిటీలు కూడా గౌరవప్రధంగా పెళ్లిళ్లు చేసుకునే విధంగా ప్రభుత్వం సహకారాన్ని అందిస్తోంది. అంతేగాకుండా మైనారిటీల యొక్క గౌరవాన్ని కాపాడడానికి, పవిత్ర యాత్ర అయిన హజ్ యాత్రకు పోవడానికి అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించింది. గతంలో రాష్ట్రం కలిసి ఉన్నప్పుడు హజ్ యాత్రకు వెళ్లాలంటే చాలా కష్టంగా ఉండేది. హైదరాబాద్ నందు హజ్ హౌస్ నిర్మాణాన్ని ఆనాటి తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టడం జరిగింది. గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని 70 యేళ్ల పాటు పాలించిన ప్రభుత్వాలు కూడా ఆ ఆలోచన చేసిన పాపాన పోలేదు. అదే గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్ నగర నడిబొడ్డున హజ్ హౌస్ నిర్మాణం చేసి, నేరుగా హైదరాబాద్ నగరం నుంచి ముస్లీమ్ సోదరులు హజ్ యాత్ర నిమిత్తం వెళ్లే విధంగా సౌలభ్యం కల్గింది. కాబట్టే ఈరోజున చంద్రబాబు నాయుడు గారిని ముస్లీమ్ మైనారిటీలు అంతగా గౌరవిస్తారు. మైనారిటీల పక్షపాతి, మైనారిటీ సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కాబట్టి వారి సంక్షేమానికి పాటుపడటం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 13 జిల్లాల్లో ఉర్దూ భాషను రెండవ భాషగా చేసిన చరిత్ర కూడా తెలుగుదేశం ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిదే. రాష్ట్ర విభజనానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ఉర్దూ యూనివర్శిటీని కొత్తగా ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కలిసి ఉన్నప్పుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూనివర్శిటీ ఉండేది. ఆ యూనివర్శిటీ రాష్ట్ర విభజనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి పోతే, మన రాష్ట్రంలో కూడా ఒక ఉర్దూ యూనివర్శిటీ ఉండాలని ప్రభుత్వం భావించడం జరిగింది.

MR SPEAKER: Please conclude. Please cooperate. You have spoken for more than half an hour.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: మైనారిటీ సంక్షేమం గురించి మాట్లాడుతున్నాను. రెండు నిమిషాలు టైమ్ ఇవ్వండి అధ్యక్షా. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీల కోసం ఒక ఉర్దూ యూనివర్శిటీని కర్నూలు నగరం నందు పెద్దయెత్తున ఏర్పాటుచేయడం జరుగుతోంది. తద్వారా మైనారిటీ పిల్లల భవిష్యత్తుకు, మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువుల కోసమే ప్రభుత్వం ఈనాడు ఉర్దూ యూనివర్శిటీని ఏర్పాటుచేయడానికి కృషి చేయడం జరిగింది. అదే విధంగా కడప నందు కూడా ఆజాద్ యూనివర్శిటీని ఏర్పాటుచేసి ఎన్ని విధాలుగానో అభివృద్ధిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలో ముఖ్యంగా క్రిస్టియన్ సోదరులు కూడా ఉన్నారు.

1.50 PM

వారి అభివృద్ధి కోసం, చర్చిల నిర్మాణం కోసం క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటుచేయడం, దూదేకుల కులానికి చెందిన వారికి కూడా ప్రోత్సాహాన్నిస్తూ, వారికోసం కూడా పెద్దఎత్తున బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. మసీదుల మరమ్మతుల కోసం, రంజాన్ నెలలో మసీదులకు పెయింటింగ్ వేయడం కోసం, మసీదు కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు మంజూరుచేసి మైనారిటీల పట్ల ప్రేమను, చిత్తశుద్ధిని ఈ రాష్ట్రప్రభుత్వం నిరూపించడం జరుగుతోంది. కాబట్టి ఈరోజు ప్రతి ఒక్కరూ చాలా సంతోషంగా ఉన్నారు. ఈ రాష్ట్రప్రభుత్వం నేడు అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలకతీతంగా అభివృద్ధి చేస్తోంది కాబట్టి ఈ ప్రభుత్వం అంటే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారంటే, ప్రజల్లో ఎంతో అభిమానం ఉంది. ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ, ఈనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ, ఆనాడు పార్లమెంటులో తలుపులు మూసివేసి, విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రజలకు ఏమీ తెలియకుండా రాష్ట్రవిభజనను చేసినపుడు మన రాష్ట్రంలో ఎంతోమంది ప్రజలు ఎంతో నిరుత్సాహానికి, నిస్సహాయతకు గురవడం జరిగింది. ఆనాడు కేంద్రప్రభుత్వం విభజన చట్టంలో ఎన్నో హామీలను పొందుపర్చడం జరిగింది. ఈ రాష్ట్రానికి అన్నివిధాలా అండగా ఉంటామని, ఈ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూస్తామని ఏదైతే ఆనాడు వారు మాట ఇవ్వడం జరిగిందో, ఆ మాటకు కట్టుబడి మమ్మల్ని ఆదుకోమని అడుగుతుంటే, నేడు కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి మొండిచేయి చూపెడుతుంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు నిరసన తెలియజేస్తూ, మన రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న ఇద్దరు కేంద్రమంత్రులను రాజీనామా చేయించడం జరిగింది. రాష్ట్రప్రజల అభివృద్ధి ముఖ్యమని, రాష్ట్రప్రజల సంక్షేమం ముఖ్యమని, రాష్ట్రప్రజలంతా ఒక్కటే కోరుకుంటున్నారని, ఈ రాష్ట్రానికి ప్రత్యేకహోదా కావాలని, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలన్నింటినీ కేంద్రప్రభుత్వం నెరవేర్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో కృషిచేయడం జరుగుతోంది. గత మూడున్నర సంవత్సరాల కాలంలో కేంద్రం ఇప్పటికే ఈ రాష్ట్రానికి ఇవ్వవలసిన నిధులన్నింటినీ ఇచ్చివుంటే ఈ రాష్ట్రం ఈనాటికే ఎంతో అభివృద్ధి చెంది ఉండేది.

అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క రెక్కల కష్టంతోనే మన రాష్ట్రం రెండంకెల వృద్ధిరేటును సాధించగలిగింది. కేంద్రసహాయం లేకుండా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా అని వారు అంటున్నారు. వారు ఈ రాష్ట్రానికి ఎంత సహాయం చేశారో, ఈ రాష్ట్రం ఎంత అభివృద్ధి చేసిందో మనం ఒక్కసారి గుర్తుచేసుకోవలసిన అవసరముంది. కేవలం వారు ఇచ్చిన ఆర్థికసహాయంతో మాత్రమే ఈ రాష్ట్రం అభివృద్ధి కాలేదు. మన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనతో, ముఖ్యమంత్రి గారి రెక్కల కష్టంతో, రాష్ట్ర ప్రజలకోసం రోజుకు దాదాపు 20 గంటలపాటు ఆయన చేస్తోన్న శ్రమతో ఈ అభివృద్ధిని మనం సాధించగలిగాము. ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం రాష్ట్రవిభజన చట్టంలో ఉన్న అన్ని హామీలను నెరవేర్చాలి. ఈరోజు ప్రతిపక్షాలు, కాంగ్రెస్‌పార్టీ కూడా నాటకమాడుతున్నాయి. వారు మన రాష్ట్రానికి ప్రత్యేకహోదా గురించి అడగరు. రాజీనామాలు చేస్తామని వారు చెబుతారు కానీ ఎవరూ రాజీనామా చేయరు. పార్లమెంటులో విభజన చట్టంలో ఉన్న హామీల గురించి కూడా వారు ఏనాడూ మాట్లాడరు. మన ముఖ్యమంత్రిగారు స్పందించి కేంద్ర మంత్రిమండలిలో ఉన్న ఇద్దరు తెలుగుదేశం పార్టీ కేంద్రమంత్రులను రాజీనామా చేయించిన తర్వాత, తాను అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేకహోదా దస్త్రంపై చేస్తానని నిన్న రాహుల్‌గాంధీ గారు చెబుతున్నారు. ఇవన్నీ డ్రామాలు కాదా అని నేను తమరిద్వారా వారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మీరంతా సహాయ సహకారాలు అందించాలని ప్రతి ఒక్కరినీ కోరుకుంటూ, ఈ అవకాశమిచ్చిన మీ అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Philip C Toucher garu.

SRI. PHILLIP C TOCHER: Hon'ble Speaker Sir, first of all, let me thank you for providing me this opportunity to participate in the general discussion on the Budget presented for the year 2018-2019.

As promised by the Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu Garu, the allocation for the minority welfare has been increased enormously to the tune of Rs. 1102 crores. Sir, in this budget, the allocation to Christian Minority Financial Corporation has been increased to Rs.102 crores, which stands the highest from the very inception of this Corporation. This shows the love and affection of our Hon'ble Chief Minister towards Christian Minorities of Andhra Pradesh.

MR. SPEAKER: You should not read the speech from a prepared text in the House. But you can occasionally quote from a text. In the House, you have to give an extempore. But you are reading the speech.

MR. PHILLIP C TOCHER: Sir, for instance, the Hon'ble Chief Minister has allotted Rs. 75.00 crores towards financial assistance to AP State Christian Finance Corporation. During the financial year 2017-2018, the budget under this head was just Rs.35.00 crores. Visit to the Holy Land Jerusalem is continuing as a hand-holding for the Christian Community in Andhra Pradesh.

Our Hon'ble Chief Minister Sri Nara Chandrababu Naidu Garu has allotted Rs.5.00 crores for this noble cause, as we are the only State in the country that is sending Christian Community on a pilgrimage visit to the Holy Land of Jerusalem with a subsidy of Rs.40,000/- per pilgrim.

Sir, under the Head pertaining to studies on socio economic conditions and programmes on minorities, Rs.21.00 crores has been allotted for the minority community. This amount will be used for placement link training programmes for the upliftment of minority youth including Christians.

Subsidy for bank link income generated schemes, a fund of Rs.150 crores has been allotted for the minorities. Sir, this amounts to an absolute increase of 50% in the compliance with the previous year's budget allocation. This fund is used for encouraging minority youth including Christians for setting up small and medium scale businesses.

Overseas Educations Schemes for Minorities are being implemented in a big way and giving high priority to minority students. Our Government has allotted Rs.30.00 crores in this budget against the last year's budget of Rs.5.00 crores. A fund of Rs.10.00 crores has been allotted to promote education among minorities and assistance for Central Education Development. This fund will be used under NTR Vidyunathi Scheme and providing coaching for complainace in competitive examinations.

Multi-sector Development Programme for Minorities is being implemented for creation of common assets like additional classrooms, Shadi Bhavans, Anganwadi Centres etc. This scheme is implemented in minority densely populated areas of

Kadappa, Kurnool, Ananthapur and Guntur districts in the Sate. Sir, our Government has allotted Rs.123.00 crores for this cause.

Sir, last but not the least point. Sir, the most important event in a girl's life after her birth is her marriage. Our kind hearted Chief Minister Sri Nara Chandrababu Naidu Garu has recognized this event of wedding and allotted an amout of Rs.80.00 crores towads minority community girl's marriage and this well known scheme is known as "Dulhan" among minorities.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, తెలుగులో ట్రాన్స్‌లేషన్ సౌకర్యం లేకపోవడం వల్ల మాకు అర్థం కావడం లేదు. ఇంగ్లీషు స్పీచ్‌లను తెలుగులో ట్రాన్స్‌లేట్ చేసే అవకాశాన్ని మీరు కల్పించాలి. ఎందుకంటే, మేము తెలుగులో మాట్లాడినపుడు ఆయనకు అర్థం కాదు. ఆయన ఇంగ్లీషులో మాట్లాడినపుడు ఇంగ్లీషు రానివారికి అర్థం కాదు. ఇక్కడ ఛానెల్స్‌లో అయితే ప్రొవిజన్ ఉంది. ఆ బటన్ నొక్కినా కూడా రావడం లేదు. ఆయన ఇంగ్లీషును మాకు తెలుగులో చెప్పేవారు లేకపోవడం వల్ల కొంచెం ఇబ్బందిగా ఉంది.

MR. SPEAKER: We will provide.

MR. PHILLIP C TOCHER (Anglo Indian): In conclusion, Hon'ble Speaker Sir, the Hon'ble Chief Minister has increased the budget under this Head by 33.50% compared to the last year's budget. By thinking as a father of a bride as Hon'ble Chief Minister stands out today... as a father of every bride in our State.

Mr. Speker Sir, I must also thank our Finance Minister Sri Yanamala Ramakrishnudu garu for dedicating time and thought towards the wants of the Christian Community and helping out such a wonderful budget for our State.

Finally, Hon'ble Speaker Sir, I would also thank you for permitting me to share my views in this august House on this budget discussion, on behalf of minority community of the State.

Sir, I one again thank you for giving me this opportunity.

మిస్టర్ స్పీకర్: ఆంజనేయులు గారూ, ఇంకా ఒక నిమిషం సమయం ఉంది. మీరు ఈరోజు మీ ప్రసంగాన్ని ప్రారంభించండి. రేపు కూడా కొనసాగించవచ్చు. మీ ప్రసంగాన్ని మొదలుపెట్టండి.

2.00.PM

శ్రీ జి.వి. ఆంజనేయులు (వినుకొండ)ః అధ్యక్షా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అలాగే ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు రూ.1.91కోట్లు బడ్జెట్ కేటాయించినటువంటి వీరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రైతులు, మహిళలు, పేదలు, యువతరం కోసం పెద్దపీట వేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Okay. Tomorrow you can continue. The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 2.01 p.m. to meet again at 9.00 AM on Tuesday, the 13th March, 2018.)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”